ఆంధ్ర సచిత్ర వారపత్రికలో
కొత్తమార్పులు గమనించారా?
మీ కుటుంబంలో ప్రతి ఒక్కరు
చదువదగిన కథలు,
విశేషాలు ఎన్నో ఉన్నాయి !!
విడువకుండా ప్రతివారము చదవండి.

ఆంధ్రపత్రిక

301500

Reed No. M 1118 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 50 : సంచిక 103

మంగళవారం 16-7-1963 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

ఆంధ్ర పత్రిక చందా వివరం
దినపత్రిక ఆదివారపు సంచికతో సహా

		రూపాయలు	పైసలు
సంవత్సరం చందా	...	28	00
అర్ధ సంవత్సరం చందా	...	14	00
మూడు మాసముల చందా	...	7	00
నెల చందా (పోస్టుద్వారా)	...	2	50
విడివరతి సాధారణ దినములలో	...		7
ఆదివారపు దినపత్రిక	...		13

(చందాలు ముందుగా చెల్లించగలరు)

శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్టు

ప్రధాని నెహ్రూచే 24న శంకుస్థాపనకు
ప్రత్యేక ఏర్పాట్లు: పోచంపాడుకు 26న

ఉత్సవప్రదేశంలో సుందరమైన భవన నిర్మాణానికి నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జులై 15 :

భారత ప్రధానమంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ఇప్పుడు అనుకుంటున్న కార్యక్రమం ప్రకారం జులై 24 న శ్రీశైలం ప్రాజెక్టుకు, జూలై 26 న పోచంపాడు ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తారని తెలియవస్తున్నది. అంతా అనుకున్నట్లు జరిగితే 24 న సాయంత్రం 3 గంటలకు శ్రీశైలం ప్రాజెక్టుకు, 26 ఉదయం 10 గంటల ప్రాంతంలో పోచంపాడు ప్రాజెక్టుకు శంకుస్థాపన మహోత్సవాలు జరుగుతాయి.

శ్రీశైలం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసేందుకుగాను శ్రీ నెహ్రూ హైదరాబాద్ నుంచి 24 ఉదయము 7 గంటలకు కర్నూలుకు స్పెషల్ ట్రైనులో బయలుదేరుతారు. అక్కడినుంచి కారులో మధ్యాహ్నం 12 గంటలకు శ్రీశైలం చేరుకుంటారు. సాయంత్రం 3 గంటలకు శంకుస్థాపన జరుగుతుంది. 5 గంటలకు శ్రీశైలం దేవాలయం మొదలైన వాటిని చూస్తారు. తిరిగి 25 తేదీ ఉదయం 7 గంటలకు బయలుదేరి 11—30 గంటలకు కర్నూలు చేరి, అక్కడి బహిరంగసభలో పాల్గొంటారు. 12—30 కి కర్నూలు నుంచి స్పెషల్ ట్రైనులో హైదరాబాద్ చేరుకుంటారు. ఆ తర్వాత శాసనసభ్యుల సమావేశంలో శ్రీ నెహ్రూ ప్రసంగిస్తారు.

ప్రధానమంత్రి శ్రీశైలములో ప్రాజెక్టు నిర్మాణ స్థలము వద్ద నముద్రమట్టానికి వెయ్యి అడుగుల ఎత్తు స్థలములో శంకుస్థాపన ఉత్సవ సందర్భమున ప్రసంగించడానికి, 30 వేల మంది కూర్చోడానికి సభా స్థలాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ప్రధానమంత్రి ఒక్క మీట నొక్కడముతోనే పునాదులోకి కాంక్రీటు నది దక్షిణపార్శ్వమునను, వామపార్శ్వమున పంపించడము, వామపార్శ్వమున సొందు ద్వారా కొండరాయి పడగొట్టడము జరుగుతుంది. వారికి ప్రాజెక్టు అధికారులు రజతపేటికలో ప్రాజెక్టు నమూనా వెండితో నిర్మాణము చేసినది సమర్పిస్తారు.

ప్రధానమంత్రి శంకుస్థాపన జరిపిన ఉత్సవమ్నముగా ఒక ఆలయము మాదిరి నిర్మాణానికి గూడా ప్రారంభోత్సవము చేస్తారు. శిల్ప సమన్వితమైన ఆ నిర్మాణమునకు రాళ్లపై శిల్పాదులు పంపబడిందికా శిల్పులు చెక్కుతున్నారు. ఆ దేవాలయములో ప్రాజెక్టు నమూనాను, బ్రహ్మగిరి, విష్ణుగిరి, రుద్రగిరులను, శంకరుని చెక్కుతున్నారు. సంస్కృతము, తెనుగు, ఇంగ్లీషు, ఉర్దూ భాషలలో ప్రధాన మంత్రి పలానా రోజున మానవసేవకు అంకితమైన ఈ దేవాలయానికి శంకుస్థాపన చేశారు అని అక్షరాలు చెక్కుతున్నారు.

ఒక గంటసేపు శ్రీశైలములోప్రాజెక్టు స్థలములో ఉన్నాక, ప్రధానమంత్రి శ్రీ భ్రమరాంబా మల్లికార్జునస్వామి వారి దేవాలయాన్ని దర్శిస్తారు. అక్కడ ఒక గంటసేపు ఉండి, శ్రీ మల్లికార్జున—భ్రమరాంబా దేవాలయాలను, శ్రీకృష్ణదేవరాయల వారిచే నిర్మితమైన కుడ్య ప్రాకారములను, అందలి శిల్పములను, శివాజి మహారాజుకు భ్రమరాంబ ప్రత్యక్షమై ఖడ్గము ఇచ్చిన స్థలము, గోపురమును, హరిహరరాయల గోపురమును చూస్తారు. శ్రీశైలములో జరుగుతున్న పునరుద్ధరణ కార్యక్రమాన్ని తిలకిస్తారు. ప్రధానమంత్రి రాక సందర్భంలో దేవాలయాన్ని మనోజ్ఞముగా అలంకరించి, ఆకర్షవంతముగా చేయడానికి దేవాలయాధికారులు కృషి చేస్తున్నారు.

ప్రధానమంత్రికి దేవాలయాలవద్ద ఆలయ మర్యాదలతో స్వాగతము ఇస్తారు. ఒక వెండి ఖడ్గాన్ని శిలైతే సమర్పించడానికి యత్నము జరుగుతోంది. భ్రమరాంబా మల్లికార్జున దేవుల కటాక్షముతో మన ప్రధానమంత్రి చైనీయుల దురాక్రమణను సంపూర్ణముగా తరిమివేయగలరని దేవాలయాధికారులు ఆశిస్తున్నారు.

శ్రీశైలములో రాజవీధులన్నీ అలంకారము చేశారు. మండపాలు, శాలలు, కుడ్య ప్రాకారాలు, అందలి శిల్పాలు, పరిశుభ్రము చేస్తున్నారు. వేద పండితుల వేదఘోషతో, కమ్మని మంగళవాద్యములతో ప్రధానమంత్రికి, వారి బృందానికి స్వాగతము ఇస్తారు. ఆలయము చూసిన తర్వాత ప్రధాని చిన్న విమానములో నాగార్జునసాగర్ మీదుగా హైదరాబాద్ చేరుకుంటారు.

శ్రీశైలము ప్రాజెక్టు అవతరణతో ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ప్రాంతాలలో శ్రీశైల జ్యోతి అవతరించగలదని, ఆంధ్రప్రదేశ్‌కు దారిద్ర్య విమోచనకు ఇది నాంది ప్రస్తావన కాగలదని ప్రభుత్వాధినేతలు భావిస్తున్నారు.

శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణానికి 36కోట్ల రూపాయలు వ్యయము అవుతుంది. 3 లక్షల 40 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కాగలదని, ఇంత చవుకగా విద్యుత్ ఉత్పత్తి అయ్యే ప్రాజెక్టు భారతదేశములో మరొకటి లేదనీ, ప్రాజెక్టు అధికారులు చెబుతున్నారు.

ఇక పోచంపాడు ప్రాజెక్టు ఉన్నదంటే, దాని నిర్మాణానికి 15 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. తెలంగాణాలో 3 లక్షల ఎకరాలకు దీని నిర్మాణంవల్ల నీటివనర్లు సమకూరుతాయి. దీనితో తెలంగాణాలో దారిద్ర్యబాధ చాలావరకు తీరగలదని అధికారులు భావిస్తున్నారు.

మల్లికార్జునసాగర్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జులై 16 : శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణంవల్ల నిర్మితమయ్యే జలాశయానికి "మల్లికార్జునసాగర్" అని పేరు పెట్టాలని కొందరు భక్తులు సూచిస్తున్నారు. కొందరు అక్కడ అవతరిస్తున్న పట్టణానికి "శ్రీశైలం నగర్" అని పెట్టాలనికూడా కోరుతున్నారు. భ్రమరాసాగరని కొందరు శ్రీశైలపురి శ్రీగిరి అని పట్టణానికి పెట్టాలని కొందరు అంటున్నారు. వన్నీ ఆలోచించి ప్రభుత్వం ఏ పేరు పెట్టేదీ తీర్మానంచేస్తుందని తెలుస్తున్నది.

దేశవిభజన నాటి చేతిబాంబులు

అమృతసర్‌లో పోలీసుల వశం

అమృతసర్, జూలై 14 : అమృతసర్‌లో శుక్రవు వందేమాతరం జరిగే ప్రాంతంలో కొంతమంది కార్మికులు గృహనిర్మాణాలకోసం పునాదులు త్రవ్వుతూవుండగా, 110 మిలిటరీ రకం చేతిబాంబులు బైటపడ్డాయి. భూమిలో రెండు అడుగుల లోతున ఇవి కప్పబడ్డాయి.

ఈ చేతిబాంబులు అమృతసర్‌లో దసరాపండుగ జైత్రయాత్ర జరిపేటప్పుడు విసరడానికి దాచిపెట్టినవని పోలీసులు భావిస్తున్నారు. దేశవిభజన ఆందోళనం అవర్తమైన ఇంటిలో ఇటువంటి చేతిబాంబులే గాక, మందుగుండు సామాను, శతఘ్ని గుండ్లు, తుపాకులు గూడా పోలీసులు వశంచేసుకున్నారు.

మార్కెటింగ్ సంఘాలచే ధాన్యం కొనుగోలు

ధరల హెచ్చుతగ్గులకు నిధి ఏర్పాటు: కేంద్రమంత్రి మిశ్రా సూచన

నెల్లూరు జులై 14: మార్కెటింగ్ సొసైటీలు, రైతులనుంచి ఆహారధాన్యాలను సరవరీ కొనటానికి వీలుగా సహకార సంఘాలతో ధరల హెచ్చుతగ్గుల నిధి ఒకదానిని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు కేంద్ర సహకారశాఖ మంత్రి శ్రీ మిశ్రా నేడిక్కడ వెల్లడించారు. ఈ వ్యవహారంలో కొంత భాగాన్ని సొసైటీలు, మిగతా భాగాన్ని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు భరిస్తాయని ఆయన చెప్పారు.

ఇప్పుడు పట్నాల్లోను నగరాల్లోను మాత్రమే ఉన్న వినియోగదారుల సహకార సంఘాలు యికమీదట గ్రామీణ ప్రాంతాలకు గూడా విస్తరింప బడుతాయని యిక్కడికి 35 మైళ్ల దూరంలో చిన్న పరిక్కం గ్రామంవద్ద బహుళార్థ సాధక సహకార ధాన్యపు గిడ్డంగి యీ ఉదయం ప్రారంభోత్సవం జరుపుతూ కేంద్రమంత్రి తెలియ జేశారు.

ఈ విషయంలో గిడ్డంగులు నిర్వహిస్తున్న ప్రముఖ పాత్రను వివరిస్తూ 10 వేల గ్రామీణ గిడ్డంగులను, 2 వేల మార్కెటింగ్ గిడ్డంగులను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఉద్దేశిస్తున్న దన్నారు.



మద్రాసు రాష్ట్రమంతటా ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ 61-వ దినోత్సవాలు నేడు (15-న) వైభవంగా జరుగుతున్నాయి.

కామరాజు జన్మదినం

మద్రాసు, జులై, 15 :— మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ నాడార్ 61-వ జన్మదినోత్సవం నేడు వైభవోపేతంగా రాష్ట్రం అంతటా జరిగికద.

ఈ తన జన్మదినాన్ని శ్రీ కామరాజ్ కాళైకుడిలో జరుపుకుంటున్నారు.

మద్రాసు నగరంలో ఈ ఉత్సవ సందర్భంగా నేటి ఉదయం దేవాలయాలలో ప్రార్థనలు, అర్చనలు జరునబడినాయి. కోయంబత్తూర్‌లో శ్రీ ఛేబర్ అధ్యక్షతను ఖాదీ గ్రామోద్యోగ సంఘంవారు అభినందన సభ జరిపారు.

శ్రీ ఛేబర్ మద్రాసు ముఖ్య మంత్రిని ప్రశంసిస్తూ ఇట్లా అన్నారు : "రాజకీయము అర్థికము, సాంఘికము అయినా ఇబ్బందిలో చిక్కుకొని ఉన్నప్పటికీ, పరిశ్రమ, నిజాయితీ, శక్తి సామర్థ్యాలు ఉంటే, ఎంతటి ఎంతటి ఘనకార్యాలను సాధించవచ్చో శ్రీ కామరాజ జీవితంవల్ల మనకు తెలుస్తున్నది. ప్రజలంటే ఆయనకు ఉన్న ప్రేమ అచంచలము, అనన్యము అయింది. కృషి, పరిశ్రమ, నిజాయితీ, శక్తి సామర్థ్యం వీటివల్ల ఆయన ప్రజల ప్రేమను, ఆదరాన్ని మన్ననను చూరగొన్నారు."

జనరల్ చౌదరి అమెరికా యాత్ర

న్యూయార్క్‌కు ఆగమనం

న్యూయార్క్, జులై 15 : భారత పదాతి దళపతి జనరల్ జయంత్‌నాథ్ చౌదరి రాత్రి ఇక్కడికి అరుదెంచారు. మేజర్ జనరల్ పాధానియా, బ్రిగేడియర్ బత్రా కూడా వారితో వచ్చారు.

జనరల్ చౌదరి ఈ దేశంలో రెండు వారాలపాటు ఉంటారు. రక్షణ శాఖాధిపతులతో చర్చలు జరపటమేగాక కొన్ని సైనిక సంస్థాపనాలను వీక్షిస్తారు. ఈదేశపు పదాతి దళపతి ఆహ్వానంపై వీరు వచ్చారు.

పరిపంటవృద్ధి: అమెరికా హంగరీల పరిశోధన

భారతదేశ వ్యవసాయ క్షేత్రాల్లో ప్రయోగాలకు రెండుదేశాల పూనిక

వాషింగ్టన్, జూలై 15 :

భారతదేశం మొదలైన ఆసియా దేశాలలో పరిపంట అభివృద్ధికి గాను జరుగుతున్న పరిశోధనలలో అమెరికా, హంగరీని కలుపుకొని పని సాగించడానికి నిశ్చయించుకుంది. అంతేగాక, ఈ పరిశోధన నిమిత్తం అమెరికా అణుశక్తి సంఘం హంగరీకి "రేడియో ఐసోటోప్"లను ఎక్కువగా పంపిస్తున్నది.

భారతదేశం, పాకిస్తాన్, అరబ్ రిపబ్లిక్, బర్మా, తాయిలాండు, ఫిలిప్పైన్‌లు, ఇండోనీషియా మొదలైన దేశాలు ఈ రకమైన పరిశోధనల అవసరకతను గురించి తొందర చేస్తున్నాయి. ఆస్ట్రేలియా, అమెరికాలు ఈ పరిశోధనకు అయ్యే ఖర్చును భరిస్తూ, కమ్యూనిస్టు రాజ్యమైన హంగరీని గూడా ఈ కార్యక్రమంలో చేర్చుకున్నాయి.

ఈ పరిశోధన అంతర్జాతీయ అణుశక్తి సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్నది.

నిరుడు గూడా అమెరికా హంగరీకి ఇట్లా వ్యవసాయ పరిశోధనలకు పనికివచ్చే అణు ద్రవ్యాలను సరఫరా చేసింది. ఇప్పుడు ఇది ద్వితీయ సహాయం.

ఇప్పుడు అమెరికా—హంగరీలు కలిసి సాగిస్తున్న ఈ పరిశోధనలు సఫలమైతే, ఆసియా దేశాలలో పరిపంట ఉత్పత్తి వ్యవహారం ఎంతో ముందుకుపోగల అవకాశం ఏర్పడుతుంది. రెండు దేశాలు పరిశోధనల కోసం భారతదేశం, ఈజిప్టు దేశాలలోని పొలాలను ఉపయోగించుకుంటున్నాయి. ఫాస్ఫేట్ ఎరువులను ఎట్లా వినియోగిస్తే పరిపంట ఎక్కువ అవుతుందో తెలుసుకోడానికి ఈ పరిశోధనలు జరుగుతున్నాయి.



పాలం విమానాశ్రయంలో అమెరికన్ రాయబారి గాల్‌బ్రైత్‌కు వారి సతికి పలువురు మిత్రులు ఇటీవల వీడ్కోలు ఇచ్చిన నప్పటి చిత్రం.

"అదనపు వసతులు పొందే మార్గాలు ఆలోచించండి"

రాష్ట్ర ఎన్. జి. ఓ. సభలో ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) విజయవాడ, జూన్ 14 :

"ఉద్యోగులకు నాలుగైదు రూపాయలు అదనపు జీతం ఇవ్వడమా అన్నది ప్రశ్నకాదు. ఇలా అదనంగా ఇచ్చే డబ్బువల్ల కలిగే సౌకర్యం ఇతర మార్గాలవల్ల కలుగజేసుకోవచ్చునా లేదా అని ఆలోచించుకోవాలి. అందులో సహకార సంఘాల అండ అనేది ఒక మార్గంగా స్వీకరించి, అనుసరించాలి" అని ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఆంధ్రరాష్ట్ర ఎన్. జి. ఓ. ల వార్షిక సభలో ప్రసంగిస్తూ చెప్పారు.

బ్రహ్మానందరెడ్డి సభను ప్రారంభిస్తూ ఇలా అన్నారు : "సమస్యలు చాలా మెండుగా ఉన్నాయి. ఈరోజు నేనేదో చెప్పాలని లేదు కాని మీతోపాటు ఆలోచిస్తాను. మనం అంతా పరిపాలనా యంత్రంలో భాగస్వాములమే కాబట్టి ఉన్న సమస్యను సమిష్టిగా ఆలోచిస్తే ఉభయులకూ మేలు కలుగుతుంది. ఎప్పుడైతే మన దేశ ఐక్యతకు ఉపద్రవం కలుగుతుందనిఎంచిందో అప్పుడు జాతి అంతా ఏకత్రాటిపై ఒకే వ్యక్తిగా వ్యవహరించడం చూశాం. ఎన్నిఅవాంతరాలు,విపత్తుగవులు,మనస్పర్థలువచ్చినా మన ప్రజాస్వామ్యమనుస్థిరమనీ, సోషలిస్టు గ్యేయానికి దెబ్బ తగులదనీ, ప్రణాళికాబద్ధ అభ్యుదయం సాగుతుందనీ ప్రజలలో విశ్వాసం కలిగింది. ఇదెంతో శుభావహం. మనం చేసే ఉద్యోగం ఏదయినా అది దేశానికీ, దేశ క్షేమానికే అన్నది నిర్వివాదం. ప్రభుత్వ లక్ష్యాలు, ప్రణాళికలు బాగానే ఉన్నాయి కాని ఆచరణలో లోపాలున్నాయనీ, లక్ష్యాలు నెరవేరడం లేదనీ అన్న విమర్శ ఉంది. దీనిని చక్కబరచకపోతే పరిస్థితి బాగుపడదు. ఎవరి లోపం అనుకోండి, మనం నిర్దేశించుకున్న లక్ష్యాలు ఫలితాలు, నెరవేరడంలేదన్నది పూర్తిగా సత్యం. ప్రణాళికలను చూస్తుంటే మన లక్ష్యాలు సరిగా సాధింపబడడంలేదని తెలుస్తోంది. దీనికి జనాభా పెరుగుదల కొంత కారణం కావచ్చు కాని, మన కృషి యింకా రెట్టింపు కావాలి.

డబ్బు విషయం ఎంత కష్టంగా ఉందంటే చెప్పుకొనలేనంత కష్టంగా ఉంది. దేశ ప్రణాళికను అలా ఉంచి రాష్ట్ర ప్రణాళిక 302 కోట్లు అనుకున్నాం, 3 ఏళ్లలో రు. 105 కోట్లు రాష్ట్రం ఖర్చు చేసుకోవలసి ఉంది. మీరు తెరవాటున లేదా బహిరంగంగా తిట్టినా రైతాంగంపై భారం వేశాం; మన రాష్ట్ర ప్రభుత్వాలు చేయగలిగినదంతా చేశాం—కొంత భారమైనా కూడా. ప్రజలు బరువును సంతోషంగా మోస్తూనే ఉన్నారు. కాని ఎంత చేసినా చాలడంలేదు. మీరు కోరిన దానికి సమాధానం అనుకోకండి. సంఘంలో అనేక కొర్కెలుంటాయి. అవి తీర్చుకోవాలి. మధ్యలో రు. 200 కోట్లు ఇవ్వలేమనీ, రు. 194 కోట్లే ఇస్తామనీ కేంద్రం అంది. ఎంతో ముఖ్యమైనా కిందటి ఏడు కన్నా యీయేడు దేనికీ రు. 40 కోట్లమించి ఎక్కువ కేటాయించలేకపోయాం. పారిశ్రామికంగా మనం ఎంతో ముందంజ వేయవచ్చు. సెంట్రల్ డెల్టా సరిగా వినియోగించుకొన గలిగితే, 10 ఏళ్లలో మనం అందర్నీ మించిపోవచ్చు. మనకు నాగార్జునసాగర్ కావాల్సిందే. కాని అది మనకు భారమైంది. ఈ ప్రాజక్టు ప్రాముఖ్యతను సుబ్రహ్మణ్యం, మొరార్జీ గార్లకు తెలిపాం. రెండవ ప్రణాళికలో రు. 32 కోట్లు దీనికి కేటాయించగా రు. 39 కోట్లు ఖర్చు చేశాం. తృతీయ ప్రణాళికలో రు. 45 కోట్లు ప్రత్యేకించినా రు. 50 కోట్లు అయినా ఖర్చు చేయాలనుకుంటున్నాం.

మనకు రెండు లక్షలకు పైగా ప్రభుత్వోద్యోగులు, జిల్లా పరిషత్తులు మున్సుగు సంస్థలలో మరో లక్ష ఉన్నారు. మనిషికి రు. 5 లు నెలకు ఇస్తే, ఖర్చు రు. 10 లక్షలు అవుతుంది. రు. 4, లేదా రు. 5 ఇవ్వడం అన్నది ప్రశ్న కాదు. ఇందువల్ల అదనంగా యిచ్చే డబ్బువల్ల కలిగే సౌకర్యం ఇతర మార్గాల వల్ల కలుగజేయవచ్చునా లేదా ఆలోచించుకోవాలి. సహకార సంఘాలను ఏర్పాటు చేయడంలో ఎంతో సహకరించినందుకు కృతజ్ఞత. ఇచ్చే సహాయం బ్రహ్మాండమైనది కాదు. పరిపాలనలో కొన్ని లోపాలున్నాయని శ్రీరాములుగారు చెప్పారు. వాటిని సరిదిద్దాలి. ఇప్పటికి 30 వేల మంది ఉద్యోగులు సహకార సంఘాలలో చేరారు. ఇంకా దీనిని 4, 5 రెట్లు పెంచితేనే తప్ప అందరికీ వర్తించదు. ఇప్పుడు దీనిలో చేరడానికి ఉపాధ్యాయులు, పరిషత్తు ఉద్యోగులు సిద్ధం అవుతున్నారు. ఈ సంఘాలకు ఇచ్చే సహాయం 4, 5 రెట్లు పెంచితే రు. 80 లక్షలు ఖర్చు కావచ్చు. కాని ఇందువల్ల రు. 3 కోట్లు వల్ల కలిగే లాభం ఉంటుంది. అంటుచేర దీనికోసం కోటి ఖర్చయినా ఇబ్బందిలేదు. వారు ఈ సంఘాలను దిగ్విజయంగా నడపకపోతే ఎవరు చేయగలరు ? ఇందుకు మీకు సహాయం ఇవ్వడానికి అభ్యంతరం ఏమీ లేదు ప్రభుత్వానికి. దీనివల్ల ధరలను అదుపులో పెడతామని కాదు. కాని రు. 5 లకు రు. 20 ల వల్ల కలిగే లాభం కలుగుతోంటే ఏం కావాలి ? ఈ సహకారాలు జయప్రదం అయ్యేట్లు చూసి, 25%—50% వరకు లాభాలు పొందేటట్లు చూడండి. ఈ విషయంలో మీ దృక్పథము మార్చుకోవలసినదని కోరుతున్నాను. మన రాష్ట్రంలో 8 లక్షల మెగావాట్ల విద్యుత్తును 5 కోట్ల మెగావాట్లకు పెంచడానికి రు. 92 కోట్లు కావాలి. విద్యుత్తు లేక పరిశ్రమలు రాష్ట్రంలో వెనుకబడుతున్నాయి. పారిశ్రామికాభివృద్ధి లేకపోతే రాష్ట్రం ఎట్లా అభివృద్ధి చెందుతుంది? ఇది ఆర్థిక సమస్య కాదు; సాంఘిక సమస్య. కొన్ని కష్టాలు వచ్చినా, విద్యుత్తును ఉత్పత్తి చేసితీరాలి. ఈ సమస్యలను మనం ధైర్యంగా ఎదుర్కోవాలి. మనం ఎన్ని ఇబ్బందులున్నా, మనం మంచి దశలో ఉన్నాం. సంఘం ముందుకు నడవాలంటే ప్రణాళికాబద్ధమైన అభ్యుదయం కావాలి.

ఈ రాష్ట్రంలో యీ సంవత్సరం అనేక పన్నులు వేశాం. ఇక మళ్లీ 4, 5 ఏళ్ల వరకు అధిక పన్నులు కనుకొనడం పాపం. భరిస్తున్నారు కదా అని విధించకూడదు. మనం అనుకున్నది కాగితాలపై పెట్టాలి. ఈ బాధ్యత మీది. ఇది నన్నో, మరొకరినో సంతోషపెట్టడానికి కాదు. ఇది మీ ప్రాథమిక బాధ్యత. "నేను చెప్పింది ఆలోచించి మీరు ఆచరణలో పెట్టడం తప్ప గత్యంతరం లేదని మనవిచేస్తున్నాను."

స్వామి శివానంద స్వాముల అస్తమయం

హృషీకేశ్, జూలై 4 : స్వామి శివానంద సరస్వతీ స్వాములవారు నేటిరాత్రి సిద్ధి పొందారు.

మీ దీక్ష మన దేశానికి రక్ష

అణ్వస్త్ర వ్యవహారం

మాస్కో మంతనాలలో రష్యాకు కృశ్చేవ్ నాయకత్వం

మాస్కో, జులై 15 : మాస్కోలో నేడు అణ్వస్త్ర పరీక్షా నిషేధం వ్యవహారంపై ప్రారంభమౌతున్న మంతనాలలో రష్యన్ ప్రతినిధి వర్గానికి ప్రధాని శ్రీ కృశ్చేవ్ నాయకత్వం వహిస్తున్నారు.

పశ్చిమ రాజ్యాల ప్రతినిధులు శ్రీ హారిమన్, లార్డ్ హైలీ షాంలు మాస్కోకు రాగానే వారికి ఈ విషయం తెలియజేయబడింది.

ఈ ఇద్దరు నిన్ననే లండన్ నుంచి వేరు వేరు విమానాలలో మాస్కోకు చేరుకున్నారు.

ఇప్పుడు కృశ్చేవ్ స్వయంగా ఈ మంతనాలలో పాల్గొనబోతున్నందువల్ల, అణ్వస్త్ర పరీక్షా వ్యవహారంలో ఒప్పందం కుదరవచ్చునే ఆశలు అధికమైనాయి.

ఈ మంతనాలు ఇవ్వాళ సాయంత్రం 3 గంటలకు ప్రారంభం అవుతాయి. రష్యా తరఫున ఈ మంతనాలలో పాల్గొనబోతున్న శ్రీ జోరిన్, నిన్న అమెరికన్ బ్రిటన్ ప్రతినిధులను కలుసుకొని, ఈ మంతనాలు ప్రారంభమైనప్పుడు శ్రీ కృశ్చేవ్ గూడా ఆ సమావేశంలో వాల్గొంటారని వారికి తెలియజేశారు.

ఈ మంతనాలలో పాశ్చాత్యులు జ్యాబు ఏకకంఠంతో వ్యవహరించదలచుకున్నట్లు తెలుస్తున్నది.

ఇదే విషయాన్ని శ్రీ హాలియన్ లండన్ నుంచి బయలుదేరుతూ పత్రికా విలేకరులకు తెలుపజేశారు.

ఆయన ఇంకా ఇట్లా అన్నారు; "అమెరికా అధ్యక్షుడు శ్రీ కెనెడీ, రష్యా ప్రధాని శ్రీ కృశ్చేవ్‌లు అణ్వస్త్రపరీక్షలపై పరిమితి పరిధిలోనైనా, నిషేధానికి సిద్ధంగా వున్నారు. అందు ఈ విషయంలో ఒప్పందం కుదుర్చుకోడంకోసం నేను శాయశక్తులా ప్రయత్నం చేయవలసివుంది. నాకు ఇచ్చిన ఆ దేశాలు అటువంటివి"

అదిలాబాదు అనంతపూర్ జిల్లాల్లో మెట్టసేద్యం

రు 4 లక్షల వ్యయంతో ఈ ఏడాది పని సాగించటానికి ప్రభుత్వ నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జులై 14: పచ్చజొన్న, బజ్రా తదితర మెట్టధాన్యాలు, ప్రత్తి, వేరుశెనగ మున్నగు మెట్టపంటల ఉత్పత్తిని పెంచటానికి గుంటూరు, నెల్లూరు, చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం, నల్గొండ, మహబూబ్‌నగర్, అదిలాబాదు జిల్లాల్లో మెట్టభూముల సేద్య విధానాలను విస్తృతపరచాలని భారత ప్రభుత్వ ఆహార, వ్యవసాయశాఖల మంత్రిత్వ శాఖ రాష్ట్రప్రభుత్వానికి సూచించింది.

ఈ సూచనను పరిశీలించిన మీదట ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ సహకారాన్ని 1963—64లో రెండు జిల్లాల్లో పచ్చజొన్న పంటకు మాత్రమే ప్రవేశ పెట్టాలని నిశ్చయించింది. తదుపరి సంవత్సరాలలో ఈ సహకారాన్ని ఇతర జిల్లాలకు ఇతర మెట్ట పంటలకు విస్తరించ దలచింది.

ఈ రెండు జిల్లాలు అదిలాబాదుజిల్లా, అనంతపురం జిల్లా. 1963—64 రాబి కాలంలో అదిలాబాదు జిల్లాలోని 15 బ్లాకుల్లో, అనంతపురం జిల్లాలోని 23 బ్లాకుల్లో పచ్చజొన్న పంట విషయంలో మెట భూముల సేద్య విధానాలను విస్తృతం చేస్తారు. ఇందుకయ్యే ఖర్చు రు 4 లక్షలకు పైగా ఉంటుంది.

ఈ సహకారం క్రింద ఎకరానికి 2 బస్తాల వరకు ఆకు ఎరువు విత్తనాన్ని ఉచితంగా సరఫరా చేస్తారు. క్రిమిసంహారక బోషదాలను, పెట్రోలును లక్ష్యించే సాధనాలను అమ్మకానికి ప్రతి బ్యాచుకు 15 శాతం తగ్గింపు రేట్లకు అమ్మేస్తారు. 20 జతల మెట్ట సేద్యపు నిరకాలు సరఫరా చేస్తారు.

అదిలాబాదు ప్రత్యేక జిల్లా వ్యవసాయాధికారికి అవసరమైనంత అదనపు సిబ్బంది. 38 బ్లాకులకు తలా 5 గురు చొప్పున 190 మంది గ్రామస్థాయి కార్యకర్తలు, జిల్లా స్థాయి ప్రాంతంలో సహాయాధికారి సిబ్బందిని కూడా రాష్ట్రప్రభుత్వం నియమించింది.

ఈ నిధుల ఈ రెండు జిల్లాల రైతులకు రు 23 లక్షల మేరకు ఋణ సౌకర్యాలను కల్పించవలసిందిగా సహకార సంఘాల రిజిస్ట్రారు కోరారు.

వైజాగ్‌లో ఆకాశవాణి అనుబంధ కేంద్రం

ఆగస్టు 4న ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, జులై 14: విశాఖపట్నంలో ఆకాశవాణి అనుబంధ కేంద్రానికి ఆంధ్రప్రదేశ్ విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు ప్రారంభోత్సవం చేస్తారు. ఈ ప్రారంభోత్సవం ఆగస్టు 4 న జరగుతుంది.

కేంద్ర సమాచారమంత్రి డా॥ బి. గోపాలరెడ్డి ఈ ఉత్సవాలకు అధ్యక్షత వహిస్తారు.

చోడవరం రోటరీక్లబ్

నూతన కార్యవర్గం పదవీస్వీకారం

చోడవరం, జూలై 15: స్థానిక రోటరీ క్లబ్ నూతన కార్యవర్గం పదవీస్వీకారోత్సవం గత మంగళవారం జరిగినది. [illegible] పుష్పగిరి తాతారావయ్య నేతృత్వంలో [illegible] నిర్మించిన హోటలోనిర్గిన సభకు రోటరియన్ కె. ఎస్. దత్ ప్రధాన అతిథిగాను, విశాఖపట్నం. అసిస్టెంట్ క్లబ్ రోటరీయన్లు, న్యాయవాదులు సంఘాధ్యక్షులు శ్రీ కె. వి. రామేశం, బహుమతిదారు శ్రీ వి. ఎ. ఎస్. రాజు ప్రభృతులు హాజరయ్యారు. గత ఏడాదికి క్లబ్ అధ్యక్షులైన శ్రీ కె. కృష్ణమూర్తి క్లబ్ కార్యక్రమాలను సమీక్షించి, 1963-64 కు ఎన్నికైన నూతన అధ్యక్షులు శ్రీ వి. సోమేశ్వరరావుకు అధ్యక్షుని బాడ్జీని అందజేశారు. నూతనకార్యవర్గం: శ్రీయుతులు కె. జగన్నాథం (ఉపాధ్యక్షుడు, క్లబ్ సర్వీసు డైరెక్టరు) కె. (వసాదరావు (కార్యదర్శి), పి. జి. శంకరరావు (కోశాధికారి) సి. అప్పల నరసింహం (సార్జంట్), డా॥ కె. కృష్ణమూర్తి (కమ్యూనిటీ సర్వీసు డైరెక్టరు), బి. రామ సోమయాజులు (అంతర్జాతీయ సర్వీసు డైరెక్టరు). శ్రీ కె. ఎస్. దత్, శ్రీ హనుమంతరావు నార్టు రోటరీ అన్నారు. ఈ సందర్భంగా జరిగిన విందుకు 100 మంది హాజరయ్యారు.

బాపట్ల రోటరీక్లబ్

బాపట్ల, జూలై 8: 1963 – 64 సంవత్సరానికి స్థానిక రోటరీక్లబ్ నూతన అధ్యక్షుడు శ్రీ వెలగపూడి దక్షిణామూర్తి గత మంగళవారం పదవీస్వీకారోత్సవం జరిగినది. ఈ సందర్భంగానే క్లబ్ విందు సమావేశము గూడా జరిగింది. 62-63 సంవత్సరపు అధ్యక్షుడు శ్రీ ఎస్. జగన్నాథస్వామి నిష్క్రమణకు చెప్పారు. కార్యదర్శి నివేదికను సమర్పించారు. శ్రీ దక్షిణామూర్తి తనను అధ్యక్షుడుగా ఎన్నుకున్నందుకు సభ్యులకు కృతజ్ఞతలు వెల్లడించారు. డా॥ కె. సత్యనారాయణ, శ్రీ ఎం. వి. రామమూర్తి గార్లు ప్రసంగించాక శ్రీ కె. బి. శర్మ వందన సమర్పణచేశారు.

క్రీడారంగం

హోల్ వాల్ట్‌లో 17 అడుగుల ప్రమాణానికి ప్రయత్నం

అమెరికన్ పెన్నెల్ స్థాపించిన రికార్డు

లండన్, జూలై 14: నిన్న ఇచ్చుట వైట్ సిటీలో జరిగిన బ్రిటిష్ ఎథ్లెటిక్ చాంపియన్ షిప్ పోటీలలో అమెరికన్ ప్రముఖుడు జాన్ పెన్నెల్ ఉత్తర సహాయంతో 16 అడుగుల 8½ అంగుళాల ఎత్తుదూకి పోల్ వాల్ట్‌లో మొత్తం ప్రపంచానికి కొత్త ప్రమాణం సాధించారు.

ఇంతవరకు, భువనేశ్వరి ప్రపంచం ప్రమాణం 16 అడుగుల 8 అంగుళాలు. భువనేశ్వరి బడిన ప్రపంచం ప్రమాణం 16 అడుగుల 2½ అంగుళాలు.

శ్రీ పెన్నెల్ 17 అడుగుల ఇవరోధాన్ని అధిగమించి చరిత్ర సృష్టించాలని యత్నించారు. 17 అడుగుల ¼ అంగుళాలెత్తు దూకడానికి ఆయన ముమ్మారు చేసిన ప్రయత్నం విఫలమైంది.

బెల్జియమ్ టెన్నిస్ ఫైనల్లో కృష్ణన్

పటాంజలికి కూడా విజయం

ఆంట్వెర్ప్ (బెల్జియం), జూలై 14:— ఆంట్వెర్ప్ అంతర్జాతీయ టెన్నిస్ టోర్నమెంటు ఫైనలుకు ఆర్. కృష్ణన్ (భారత్), ఎన్. పటాంజలి (ఇటలీ) చేరుకొన్నారు.

నేడు జరిగిన సెమి ఫైనల్సులో శ్రీ కృష్ణన్, శ్రీ కోవ్‌ను (బ్రాజిల్) 7–5, 6–3 గేములలోను, శ్రీ పటాంజలి శ్రీ జె. బ్రికాలమ్‌ను (బెల్జియమ్) 6-2, 2–6, 6–2 గేములతోను ఓడించారు.

రహీంకు ఒలింపిక్ సంఘం జోహార్లు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 15: హైదరాబాద్ ఒలింపిక్ సంఘం ఆధ్వర్యాన శనివారం నాడు 'సిటీ కాలేజి హాలులో జరిగిన సభలో ప్రసిద్ధ ఫుట్ బాల్ శిక్షకుడు ఎస్. ఎ. రహీం మృతికి సంతాపం తెల్పుతూతీర్మానించబడింది. రెవిన్యూమంత్రి, రాష్ట్ర క్రీడామండలి అధ్యక్షుడు శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు.

ఫుట్‌బాల్ క్రీడాభివృద్ధికి శ్రీ రహీం చేసిన కృషిని ఉగ్గడిస్తూ శ్రీయుతులు అహమ్మద్ మొహియుద్దీన్, ఎమ్. ఘౌసుద్దీన్; ఓంకార్ ప్రసాద్, ఘబల్‌అలీఖాన్, డాక్టర్ ఎన్., వి. వలం ప్రసంగించారు.

శ్రీ రహీం మృతి మొత్తం దేశానికి తీరని లోటుకలిగించిందని శ్రీ రామచంద్రారెడ్డి అన్నారు.

తీర్మానాన్ని ఆమోదించిన సందర్భంలో సభ్యులు రెండు నిమిషాలసేపు లేచి నిలబడి నిశ్శబ్దత పాటించారు.

తపాలా పనివారల ఈత పోటీలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 15: ప్రాంతీయ తంతి తపాలా పనివారల ఈత పోటీలు నిన్న ఫతే మైదానం ఈతకొలనులో జరిగినవి. రాష్ట్ర శిక్షకులు శ్రీ ఎస్. ఎమ్. జీలాని పర్యవేక్షించారు.

ఫలితములు: 100 మీటర్ల సులువీత– (1) పి. మహాదేవ్ (2) బి. వెంకటయ్య (3) దేవవరం.

100 మీటర్ల చాతీత: (1) ఎస్. లక్ష్మణ్ (2) బి. వెంకటయ్య.

100 మీటర్ల వెల్కికీత: (1) ఎస్. ఎస్. దత్తా (2) ఎమ్. గోపాల్.

200 మీటర్ల చాతీత: ఎమ్. లక్ష్మణ్.

గుంటూరు రోటరీక్లబ్బు

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, జూలై 10: "ప్రజాస్వామ్యం జయప్రదం కావాలంటే, ప్రజలు తమ హక్కులు సాధించుకోవడంతోపాటు తమ విధులను బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలి. వ్యక్తి తన ప్రతిభను, శక్తి సామర్థ్యాలను సమష్టి శ్రేయస్సుకు, సంఘ పురోభివృద్ధికి వినియోగించాలి" అని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి స్థానిక రోటరీక్లబ్బు విందు సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పారు, క్లబ్బు అధ్యక్షులు శ్రీ వి. ఉమామహేశ్వరరావు అధ్యక్షత వహించారు.

కొత్త రోటరీజిల్లా గవర్నరుగా ఎన్నికైన శ్రీ మనీలాఎన్' దోషికి గవర్నరు శ్రీ మద్దిసుదర్శనం తన పదవీ అధికారాలను అప్పగించారు. కార్యదర్శి శ్రీ టి. కోటేశ్వరరావు నివేదిక సమర్పించారు.

ఈ సమావేశంలో నూతన సంవత్సరానికి రోటరీక్లబ్బు అధ్యక్ష కార్యదర్శులుగ ఎన్నికైన డా॥ సి. రామదాసు, శ్రీ వి. వి. నరసింహారావు, తదితర కార్యవర్గ సభ్యులు తమ పదవులను స్వీకరించారు. మునిసిపల్ కమిషనర్ పదవిని విరమిస్తున్న శ్రీ బి. సూర్యనారాయణగారికికూడా ఈ సమావేశంలో వీడ్కోలు పలికారు.

గుడివాడ రోటరీక్లబ్బు

గుడివాడ, జూలై 10: శరత్ టాకీసులో స్థానిక రోటరీక్లబ్బు అధ్యక్షులుగా ఎన్నుకొనబడిన శ్రీ టి. వి. పురుషోత్తమంపుగార్కి స్థానిక రోటరియనులు, తదితర స్థానిక ప్రముఖులు హర్షధ్వానాలమధ్య లోగడ అధ్యక్షులు శ్రీ జి. వి. అప్పారావు, అధ్యక్ష పతకమును పురుషోత్తమరావు మెడలో అలంకరించారు. రోటరియన్ విధులను రోటరీక్లబ్ యొక్క విశిష్టతను గురించి చెప్పిరి. కార్యదర్శి రోటరియన్ ఎర్రని వెంకటేశ్వరరావు అంత్యాభివందనములతో సభ ముగిసింది.

(స్వ. వి.)



అమృతబూరు సమితిలోని ప్యాపర్రు పంచాయతీ భవనానికి మంత్రి శ్రీ ఆలపాటి శంకుస్థాపన చేశారు. సమితి అధ్యక్షులు శ్రీ తొన్నకూటి ఆదినారాయణ, పంచాయతీ అధ్యక్షులు శ్రీ మొవ్వా శివరామయ్య, జిల్లా పరిషత్తు సూపర్‌వైజరు శ్రీ వి. సుబ్బారావు, శ్రీ మొవ్వా ఉమామహేశ్వరరావు, శ్రీ కన్నెగంటి రెడ్డెమ్మ (జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అధ్యక్షులు) ఈ చిత్రంలో వున్నారు.

సేకరించిన బియ్యానికి రైల్వే వ్యాగనుల కొరత

సివిల్ సప్లయిల డైరెక్టరు వెల్లడి: రాష్ట్రంలో 600 వ్యాగనుల సరుకు నిల్వ

సేకరణధర పెంచడానికి యోచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) విజయవాడ, జూలై 12:

వాగనులు లేనందున ప్రభుత్వం సేకరించిన బియ్యాన్ని రవాణాచేయకుండా నిలిపివేయవలసివచ్చిందనీ, ప్రస్తుతం ఉన్న నిల్వలను సరఫరాచేసేందుకు ఆరువందల వాగనులు కావలసివున్నవనీ సివిల్‌సప్లయిస్ డైరెక్టరు శ్రీ ఎం. గోపాలకృష్ణన్ నేడిక్కడ 'ఆంధ్రపత్రిక ప్రతినిధి'కి తెలిపారు. అయితే ఈ పరిస్థితి కొద్దికాలంలో చక్కబడుతుందనే భావిస్తున్నామన్నారు.

సేకరించిన బియ్యాన్ని రవాణా చేయడానికి రోజుకు 75 వాగనులు కావాలనీ తాము రైల్వేవారిని కోరామనీ, కానివారు 25ను మాత్రం పంపుతున్నారనీ మరో ప్రశ్నకు ఆయన జవాబు చెప్పారు. రెండు మూడు నెలలనాటి పరిస్థితికన్నా ఇప్పుడు మెరుగేనని, అప్పుడు దినానికి 12 వాగనులు మాత్రం లభించేవనీ అన్నారు.

రాష్ట్రంలోని మిల్లర్లు ఇంత వరకు 167 వేల టన్నుల బియ్యం ఇవ్వడానికి ఒప్పందంపై సంతకాలు చేశారనీ, దీనిలో 118 వేల టన్నుల బియ్యం రవాణా అయిందనీ ఇంకొక ప్రశ్నకు ప్రత్యుత్తరం ఇచ్చారు.

నెలరోజులుగా బొంబాయిలేవులో ఎంతో నిల్వఉన్న సరకును రవాణా చేయడానికి వాగనులను అక్కడికి తరలించవలసి రావడం వల్లనే తమకు ఇబ్బంది కలిగి యుండవచ్చునని, ఇక పరిస్థితి శీఘ్రకాలంలోనే మెరుగు కావచ్చునని అన్నారు.

సేకరణధర పెంపు మిల్లర్లకు హామీ

మద్రాసు రాష్ట్రంలో మాదిరిగా మన రాష్ట్రంలో కూడ బియ్యం సేకరణ ధరను పెంచడానికి తాము కృషి చేయగలమని రాష్ట్ర సివిల్ సప్లయిస్, వ్యవసాయ శాఖ అధికారులు రైస్ మిల్లర్లకు హామీ ఇచ్చినట్లు విశ్వసనీయంగా తెలిసింది. రాష్ట్రంలో బియ్యం సేకరణను గురించి వీరు నేడిక్కడ మిల్లర్లతో జరిపిన చర్చలలో పైవిధంగా మాట ఇచ్చారని తెలుస్తోంది.

సివిల్ సప్లయిస్ డైరక్టరు శ్రీ ఎం. గోపాలకృష్ణన్, వ్యవసాయశాఖ ఉపకార్యదర్శి శ్రీ ఎం. శ్రీరాములు, కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ సుబ్రహ్మణ్యం నేడు మిల్లర్లతో సమావేశములు జరిపారు. ఈ సమావేశం సబ్ కలెక్టరు కార్యాలయంలో జరిగింది.

మిల్లర్లకు 'డి' ఫారములు కొద్ది రోజులలో ఇవ్వనున్నట్లు శ్రీ గోపాలకృష్ణన్ తెలిపారు.

దాళవా పంటకు ఇంతవరకు ధర నిర్ణయం కాలేదనీ, వెంటనే ఇది నిశ్చయించాలనీ ఆంధ్రప్రదేశ్ రైస్‌మిల్లర్ల సంఘ సంయుక్త కార్యదర్శి శ్రీ కె. రోశయ్య కోరగా, ఆ ధరను త్వరలోనే నిర్ణయించడం జరుగుతుందని అధికారులు జవాబు ఇచ్చినట్లు తెలుస్తోంది.

పశ్చిమ గోదావరి జిల్లాలలో సేకరణ భాగున్నదనీ, కృష్ణా, గుంటూరు జిల్లాలలో 66 (మూడింట రెండువంతులు) సేకరణ అయినా పూర్తికాలేదనీ ఇది పూర్తయేటట్లు చూడవలసినదనీ అధికారులు మిల్లర్లను కోరారు.

బంగారుతీగల రవాణాకు షరతు?

ఆ జిల్లాలలో రెండవ పంట బాగా పండిందనీ, కృష్ణా, గుంటూరులలో ఇది బాగుండనందున సేకరణ కొంత మందగించిందని మిల్లర్లు తెలిపారు. బంగారు తీగలను ఆహారమండలంలో లేని ఇతర ప్రాంతాలకు స్వేచ్ఛా వ్యాపారానికి అనుమతిస్తామని ఇదివరలో ప్రభుత్వంవారు ఇచ్చిన వాగ్దానాన్ని నిలుపుకోవలసినదనీ, ఈ పర్మిట్లు త్వరగా ఇవ్వకపోతే సేకరణలో ప్రభుత్వంతో సహకరించడం కష్టమనీ శ్రీ రోశయ్య తీర్మానించారు.

అప్పట్లు తెలిసింది.

దీనికి అధికారులు జవాబుఇస్తూ పర్మిట్లు తప్పక ఇస్తామని, ముందుగా కోటాలో 66% ఇవ్వవలసిందనీ చెప్పినట్లు తెలుస్తున్నది. ఇతర రాష్ట్రాలలో 15 వేల టన్నుల బంగారు తీగలను ప్రయివేటు వ్యాపారానికి అనుమతి ఇస్తామని గత డిశంబరులో కేంద్రం మాట ఇచ్చింది. ఇతర రాష్ట్రాలలో పోలిస్తే మన రాష్ట్రంలో సేకరణ బాగానే జరిగిందనీ, సేకరణ సరిగా లేదన్న కారణంగా మిల్లర్లకు, రైతులకు ప్రోత్సాహం కలిగించేందుకు రెండవ పంటకు మరుగుకు 25 నయాపైసలంతువ మద్రాసు ప్రభుత్వం సేకరణ ధరను పెచ్చించినదనీ, ఇక్కడ మిల్లర్లు సరిగా ఇస్తున్నా వారికి ప్రోత్సాహం ఏమీలేదనీ, మద్రాసులో మాదిరిగా ఇక్కడా పెంచాలనీ శ్రీ రోశయ్య కోరినట్లు తెలిసింది. మద్రాసుకు ఆ విధంగా ఇస్తే మనకు కూడ ఇవ్వడానికి కేంద్రం అభ్యంతరం ఏమీ ఉండదనీ, ఈ విషయంలో తగు కృషి చేయగలమనీ అధికారులు ఇచ్చినట్లు తెలిసింది.

ఫ్యాక్టరీలనుండి స్టేషను వరకు తీసుకు వెళ్లిన బియ్యాన్ని అధికారులు నిరాకరిస్తున్న తీరును (శ్రీ అడుసుమల్లి వెంకట్రామయ్య (కృష్ణాజిల్లా మిల్లర్ల సంఘం) విమర్శిస్తూ, ఇందువల్ల మిల్లర్లు ఎంతో నష్టం పొందవలసి వస్తోందన్నారు. బాగుండకపోతే మిల్లులవద్దనే నిరాకరించ వచ్చుననీ, ఎంచిన బియ్యాన్ని వేరుగా పెట్టి సీలువేసుకోవచ్చుననీ, లేదా మిల్లర్లవద్ద బస్తాలలోనికి ఎక్కించే సమయంలో గుమాస్తాను నియమించవచ్చుననీ, అంతేకాని బస్తాకు అర్ధరూపాయ వంతున కూలి ఇచ్చి, వాగనుకు 35రు వంతున వెల్చించి బియ్యాన్ని స్టేషనుకు తీసుకువచ్చాక నిరాకరించడం అన్యాయమనీ ఆయన అన్నారు. ఈ విషయాన్ని పరిశీలించి తగు ఉత్తర్వులు ఇస్తామని అధికారులు చెప్పినట్లు తెలిసింది.

'విజయ ప్రదర్శన' ప్రారంభోత్సవం

నెల్లూరు, జూలై 10: కేంద్ర సమాచార, బ్రాడ్‌కాస్టింగ్ శాఖ తాలూకు ప్రచార శాఖ ఫీల్డ్ ఎగ్జిబిషన్ ఆఫీసరు శ్రీ ఎ. వి. రంగారెడ్డి పర్యవేక్షణలో స్థానిక కో–ఆపరేటివ్ సెంట్రల్‌బ్యాంకు ఆవరణలో ఏర్పాటు చేయబడిన 'విజయ ప్రదర్శ'కు కనుపూరు గ్రామ రైతు శ్రీ టి. అంకయ్య నిన్న ప్రారంభోత్సవం చేశారు. ఈ ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేసే అవకాశాన్ని పేద రైతుకు యివ్వడం యిదే ప్రథమం.(స్వ. వి.)

దేవకరన్ నాన్జీ బ్యాంకింగ్ కంపెనీ లిమిటెడ్

దేవకరన్ నాన్జీ బ్యాంకింగ్ కంపెనీకి జూన్ 30 తో అంతమైన అర్ధ సంవత్సరంలో నికరలాభం రు 3,19,418-26 లతో చేర్చి రు 17,34,411-25 లు నికరలాభము వచ్చింది.

ఈ మొత్తమునుండి అర్ధ సంవత్సరానికి వాటాలు రు 2 లు చొప్పున తాత్కాలిక డివిడెండు చెల్లించుటకు రు 4 లక్షలు కేటాయించి మిగిలిన మొత్తాన్ని వచ్చే అర్ధ సంవత్సరానికి జమకట్టాలని డైరెక్టర్లు తీర్మానించారు.

ఆకాశవాణి

[ఆలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.]

బుధవారం, జూలై 17

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత సంగీతము వింతలు 6-45 భక్తిరంజని 6-55 నూతన సూక్తి 7-15 వార్తలు 7-20 బి. బి. రాగము 7-45 వి. యు. రజాక్కర్: ఇయాల్ 8-15 మహిళా సాంఘిక 8-30 వి. సరళులు 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 11-40 బాల తాత శాంతకు 12-10 పిల్లలకు (ఉర్దూ) 12-30 కార్మికుల కార్యక్రమం (ఎయిర్‌వారగనుండి రిలే) 1-00 మహిళా సమాజం స్త్రీల కార్యక్రమం 1-30 వి. యు. రజాక్కర్: ఇయాల్ 1-40 హిం. వా. 2-00 బి వలె 2-10 ఉ. వా. 2-20 బి వలె 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-20 కన్నడ శ్రోతలకు 7-15 ఆదాన్ ప్రదాన్ 7-30 బి వలె 8-00 వాటిం (విజయవాడనుండి రిలే) 8-30 (ఢిల్లీనుండి రిలే) 8-45 లలిత సంగీతము 8-55 నేటి విశేషం 9 15 ఉ. వా. 9-30 (ఢిల్లీనుండి రిలే) 9-45 సరళ మందిర్. కె. రామగోపాల్ తెలుగు నాటికకు హిందీ 10-15 వి. యు. రజాక్కర్: ఇయాల్ 10-35 వాతావరణ సూచన ప్రసారసమాప్తి, జనగణమన.

హైదరాబాద్ (బి)

(89.42 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

(49.02 మీటర్లు)

8-00 ఎ వలె 9-00 ప్రసార సమాప్తి.

(42.02 మీటర్లు)

మ॥ 11-40 ఎ వలె 12-10 లయ నిన్యాసం 12-30 ఎ వలె 2-00 వాతావరణ సూచన, వి. సరస్వతి: వీణ 2-30 ప్రసార సమాప్తి.

(60.12 మీటర్లు)

సా॥ 6-00 ఎ వలె 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 బి. ఆర్. రాజేశ్వరి 8-00 ఎ వలె 9-15 భారతదేశం చైనాభూతం 9-25 విరామ సంగీతం 9-30 ఎ వలె 9-45 వి. సరస్వతి: వీణ 10-00 సంగీతాన్వితం: 10-30 ఎ వలె 10-35 ప్రసార సమాప్తి. జనగణమన.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుభోదయం 6-35 ప్రసార విశేషాలు 6-45 భక్తిరంజని (హైదరాబాద్ నుండి రిలే) 6-55 నూక్తి ముక్తావళి 7-15 నేటి విశేషం 7-20 పరుగంగం కదంబ కార్యక్రమము 7-30 కోకా సత్యవతి 8-15 హైదరాబాద్ వలె 8-30 హైదరాబాద్ వలె 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రగానము 11-40 ఉన్నతపాఠశాలలకు (హైదరాబాద్‌నుండి రిలే) 12-10 భారతదేశం చైనాభూతం రూపకం 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 మహిళా సమాజం (హైదరాబాద్ నుండి రిలే) 1-30 ఫిల్మ్ సంగీతం 1-40 హిం. వా. 2-00 వాతావరణసూచన ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6–05 ప్రాంతీయ శ్రోతలకు 6-15 శ్రోతల కరిష్పగలే 6-20 (గ్రామస్థులకు (తమిళం) (తిరుచ్చినుండి రిలే) 7-15 శ. వా. 7-30 శ్రోతల అరంగం 7-45 నాటిక (తమిళం) (తిరుచ్చినుండి రిలే) 8-00 ఆర్. పిచ్చుమణి: వీణ 8-30 దేశభక్తి 8-45 బి. వలె 8-55 వాద్య సంగీతం 9-00 భక్తి సంగీతం: 9-30 మెల్లిపై 9-45 నాదస్వరం 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి జనగణమన.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం 6-50 తుదిప్పాడల్‌గళ్ 7-00 అరుల్‌వాక్కు, మత గ్రంథపఠనం 7-05 వాద్య సంగీతం, 7-10 నేటి కార్యక్రమ వివరణ (తమిళం) 7-15 శ. వా. 7-30 బి. వి. రామన్, బి. వి. లక్ష్మణన్ 8-00 మధురగీతం 8-15 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలలకు 1-00 పెణ్ణులగం స్త్రీలకు (తిరుచ్చినుండి రిలే) 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 వాతావరణ సూచన 2-00 శ. వా. 2-10 ఉన్నతపాఠశాలలకు 2-40 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 చైతన్య సరస్వతి 6-05 ప్రాంతీయ శ్రోతలకు 6-15 శ్రోతల కరిష్పగలే 6-20 (గ్రామస్థులకు (తమిళం) (తిరుచ్చినుండి రిలే) 7-15 శ. వా. 7-30 శ్రోతల అరంగం 7-45 నాటిక (తమిళం) (తిరుచ్చినుండి రిలే) 8-00 ఆర్. పిచ్చుమణి: వీణ 8-30 దేశభక్తి 8-45 బి. వలె 8-55 వాద్య సంగీతం 9-00 భక్తి సంగీతం: 9-30 మెల్లిపై 9-45 నాదస్వరం 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి జనగణమన.

మద్రాస్ (బి)

(211.3, 60.98 మీ.)

ఉ॥ 6-45 మద్రాస్ ఎ వలె 7-15 వాద్య గోష్ఠి 7-30 మణిక్కరువాడు రూపకం 8-15 ప్రసార సమాప్తి.

మ॥ 12-00 కార్మికుల కార్యక్రమము 12-30 ఎ వలె 1-00 కదంబం 1-40 గీతమంజరి 2-00 మధురగీతం 2-10 ఎ వలె 2-40 ప్రసారసమాప్తి.

(211.3, 60.98 మీ.)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎ వలె 6-20 వాతావరణ సూచన, 6-30 కార్యక్రమ వివరణ 6-35 అప్పురిక్కు ఎదువానిలె నాటిక (తమిళం) 6-50 కదంబం 7-15 బంగానం 7-30 పి. ఎ. ఎస్. రాజశేఖరన్ 7-45 పిరశిక్షణ: పోరవిద్య ప్రసంగం 8-00 సరిహద్దు సమరము నాటిక (విజయవాడనుండి రిలే) 8-30 చైతన్య సరస్వతి 8-55 నేటి ముఖ్యాంశాలు 9-15 భారతదేశం: చైనాభూతం 9-30 న్యూఢిల్లీ నుండి రిలే 9-45 పాశ్చాత్య సంగీతం 10-35 ప్రసార సమాప్తి. జనగణమన.

మార్కెట్ ధరలు

హైదరాబాదు

హైదరాబాదు, జూలై 15.

శ్రీ కొల్లూరి అయ్యప్ప, ఉస్మాన్‌గంజ్, హైదరాబాదు.

1. సన్నబియ్యం	64/80
2. దొడ్డబియ్యం	50/53
3. [illegible] బియ్యం	53/58
4. [illegible] 19 బియ్యం	52/58
5. [illegible]	45/46
6. [illegible] 24 బియ్యం	
7. [illegible] బియ్యం	
8. [illegible] బియ్యం	
9. [illegible] 12 బియ్యం	64/66
10. [illegible] బియ్యం	
11. తల్లి పొన్నులు	42/45
12. [illegible] పొన్నులు	30/36
13. పచ్చ పొన్నులు	35/36.50
14. పసుపు	140/14
15. కందులు	62/65.50
16. ఎర్ర కందులు	55/60
17. పెసలు	40/45
18. మినుములు	50 65
19. [illegible]	
20. శనగలు	48/49
21. ఉలవలు	30/31
22. బెల్లము	90 95
23. [illegible]	200/285
24. చింతపండు	45/75
25. ఉల్లిగడ్డ	20/23.50
26. గోధుమలు	52/70
27. ఎర్ర గోధుమలు	
28. బతి గోధుమలు	51.50/55
29. కుసుమలు	45/47
30. నువ్వులు	80/100
31. ఇలాతి వలుకు చిన్నవి	75/82
32. ఇలాతి నువ్వు పెద్దది	105/107
33. ఆముదాలు	54/58
34. పత్తి గింజలు	34/36
35. నూనె	18.00
36. పెద్ద కందినువ్వు	87/89
37. చిన్న కందినువ్వు	75/78
38. పెసరనువ్వు	90/96
39. శనగ నువ్వు	58/60
40. పిర శనగ నువ్వు	53.50/58
41. మినువ్వు	74/75
42. [illegible] నువ్వు	51/52
43. ధనియాలు	58/68
44. ఇలాతికాయలు	55.00

వెండి మార్కెట్

హైదరాబాదు, జూలై 15: నుమ్మురాయపులుగారి చంద్రయ్య వెండి బంగారు వర్తకులు, సిద్ధిగూంబర్‌బజార్, హైదరాబాదు, ఫోన్ నంబరు 43080.

1. వెండి 1 కిలోగ్రాము	రు. 225
2. „ 10 గ్రాములు	రు. 2.

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, జూలై 15,

వెండి 1 కిలోగ్రాం	రు. 232.00
వెండి (విల్లరధర) 10 గ్రా.	రు. 2.35

వేరుశెనగ నూనె

మద్రాసు గిడ్డంగివద్ద విల్లరగా (100 కిలోగ్రాములు) రెడి రు. 181.00

వేరుశెనగపిండి

(72 కిలోగ్రాముల బస్తా) 29-25

ఆముదం

(100 కిలోగ్రాం)

తిరువణ్ణామలై	రు. 148.00

వేరుశెనగకాయలు

(మేలురకం వంట 80 కిలోచొప్పు)

బోల్డ్	78—50
సుపీరియర్	77—00
ఎండుకాలపు వంట	75—00

కొబ్బరినూనె

(16.5 కిలోగ్రాము)

క్వీలన్ యం. యస్.	రు. 48—50
ఆరోస్	రు. 47—50
రాజా	రు. 47—50

మహాభారత పురాణ కాలక్షేపము

చిత్తూరు, జూలై 11: చిత్తూరు తాలూకా కావూతల్ పట్టు గ్రామము, ఆ ప్రాంత గ్రామాల ప్రముఖులు కలిసి, కావూతల్ పట్టు గ్రామంలో గొప్ప పందిరి నిర్మించి ఆచ్చట ధ్వజారోహణ కార్యక్రమ పురస్సరంగా గతమాసం 28 తేదీ నుంచి మహాభారత ఇతిహాస కాలక్షేపమును సంప్రదాయముగా జరిపించుచున్నారు. భీమవరం తాలూకా, ఉండ్రగ్రామ వాస్తవ్యులు శ్రీమతి ఆర్. దుర్గాంబ భాగవతారిణిచే ప్రతి రోజు మధ్యాహ్నం భారత ధర్మోపదేశ ప్రసంగాన్ని పారికథారూపంగా చెప్పించుచున్నారు.

చోడవరం రోటరీక్లబ్

నూతన కార్యవర్గం పదవీస్వీకారం

చోడవరం, జూలై 15: స్థానిక రోటరీ క్లబ్ నూతన కార్యవర్గం పదవీస్వీకారోత్సవం గత మంగళవారం జరిగినది. [illegible] పుష్పగిరి తాతారావయ్య నేతృత్వంలో [illegible] నిర్మించిన హోటలోనిర్గిన సభకు రోటరియన్ కె. ఎస్. దత్ ప్రధాన అతిథిగాను, విశాఖపట్నం. అసిస్టెంట్ క్లబ్ రోటరీయన్లు, న్యాయవాదులుసంఘాధ్యక్షులు శ్రీ కె. వి. రామేశం, బహుమతిదారు శ్రీ వి. ఎ. ఎస్. రాజు ప్రభృతులు హాజరయ్యారు. గత ఏడాదికి క్లబ్ అధ్యక్షులైన శ్రీ కె. కృష్ణమూర్తి క్లబ్ కార్యక్రమాలను సమీక్షించి, 1963-64 కు ఎన్నికైన నూతన అధ్యక్షులు శ్రీ వి. సోమేశ్వరరావుకు అధ్యక్షుని బాడ్జీని అందజేశారు. నూతనకార్యవర్గం: శ్రీయుతులు కె. జగన్నాథం (ఉపాధ్యక్షుడు, క్లబ్ సర్వీసు డైరెక్టరు) కె. (వసాదరావు (కార్యదర్శి), పి. జి. శంకరరావు (కోశాధికారి) సి. అప్పల నరసింహం (సార్జంట్), డా॥ కె. కృష్ణమూర్తి (కమ్యూనిటీ సర్వీసు డైరెక్టరు), బి. రామ సోమయాజులు (అంతర్జాతీయ సర్వీసు డైరెక్టరు). శ్రీ కె. ఎస్. దత్, శ్రీ హనుమంతరావు నార్టు రోటరీ అన్నారు. ఈ సందర్భంగా జరిగిన విందుకు 100 మంది హాజరయ్యారు.

బాపట్ల రోటరీక్లబ్

బాపట్ల, జూలై 8: 1963 – 64 సంవత్సరానికి స్థానిక రోటరీక్లబ్ నూతన అధ్యక్షుడు శ్రీ వెలగపూడి దక్షిణామూర్తి గత మంగళవారం పదవీస్వీకారోత్సవం జరిగినది. ఈ సందర్భంగానే క్లబ్ విందు సమావేశము గూడా జరిగింది. 62–63 సంవత్సరపు అధ్యక్షుడు శ్రీ ఎస్. జగన్నాథస్వామి నిష్క్రమణకు చెప్పారు. కార్యదర్శి నివేదికను సమర్పించారు. శ్రీ దక్షిణామూర్తి తనను అధ్యక్షుడుగా ఎన్నుకున్నందుకు సభ్యులకు కృతజ్ఞతలు వెల్లడించారు. డా॥ కె. సత్యనారాయణ, శ్రీ ఎం. వి. రామమూర్తి గార్లు ప్రసంగించాక శ్రీ కె. బి. శర్మ వందన సమర్పణచేశారు.

* వర్గ ప్రకటనలు *

[illegible] ఉబ్బసం హిమాలయన్ మూలిక [illegible] (ట్రీ) 5–8–63 పిర్లమి [illegible] ఉబ్బసం, రొమ్ముపడేశం, [illegible] మందులు, ముదలైనవి పూర్తిగా [illegible] బాంబాయిలోనూ వాయండి.

Manager, Shri Mahatma Sidh Baba Seva Ashram, P.O. Chitrakot, U.P.

ఏజ

బస్ ఛార్జీల హెచ్చింపుకు నిరసన: మంత్రికి మహజరు

లక్ష సంతకాలతో జనసంఘంచే సమర్పణ: తిరిగి ప్రైవేటురంగానికి వదలాలని సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జులై 14: జాతీయంచేసిన మార్గాలలో బస్సు ఛార్జీల హెచ్చింపు ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ లక్ష మంది సంతకాలతో ఒక వినతిపత్రాన్ని ఆంధ్రప్రదేశ్ జనసంఘ ప్రతినిధి వర్గం నేడు రవాణామంత్రికి సమర్పించింది.

శ్రీయుతులు జె. వై. నారాయణ, కె. కృష్ణమోహనరావు, కె. వెంకటేశ్వర్లు, ఎల్. ఎస్. రాజు, ఎల్. రామచంద్రారెడ్డి, ఎల్. వి. ఎస్. శర్మ ఈ ప్రతినిధివర్గంలో వున్నారు ప్రతిపాదనను అమలు చేయవద్దని కోరే ఈ మహజరులో ఇంకా ఇలా పేర్కొన్నారు.

"ఈ ప్రతిపాదన ప్రజలకు బాధ కలిగించింది. అసలు బస్సుమార్గాలు జాతీయం చేయడం, వాటిని ఒకసంస్థ నిర్వహించడం ప్రజలకు సమ్మతంకాదు. ఈ బస్సులు ప్రవేటు పెట్టినప్పట్నుంచి ప్రయాణీకులు అనుభవించిన కష్టనష్టాలు వర్ణించనలవికాదు."

"బస్సుల సంఖ్య చాలక జనం క్యూలో నుంచుని వుంటున్నారు. ప్రయివేటులైసెన్సుల్లు మనూలుచేసే చిన్నపిల్లకంటే ప్రభుత్వ బస్సు ఛార్జీలు ఎక్కువ. బస్సు ఏమాత్రం కాస్త వెడిపోయినా కండక్టరు, డ్రయివరు పట్టించుకోరు. ఈ పరిస్థితుల్లో రేట్లు పెంచటానికి ఇర్-టి. పి. ఇచ్చిన కారణాలు సమర్థనీయం కావు. ప్రయివేటు బస్సులను తక్కువచార్జీలకు ఎక్కువ వసతులతో నడపడానికి ముందుకు వస్తున్నారు."

"మద్రాసు రాష్ట్రంలోని టి. వి. ఎస్. గ్రూపు ఎంతో చక్కగా సమర్థతతో నడుస్తున్నది. ప్రభుత్వ రవాణా వాటి ముందు వాటు. కనుక బస్సురేట్లు పెంచుతున్నందుకు సమాధానం చెప్పకోవాలి. ఇప్పటికయినా మించిపోయిందేదు. రోడ్డురవాణా తిరిగి ప్రయివేటురంగానికి వప్పగించండి."

"ఏమయినా బస్సు ఛార్జీల కనీసపురేటు 6 నుంచి 10 వ. పై. కు. ఇరవయికెక్కట్లపై 20 శాతం, ఆ పైన, పెంచడం అన్యాయం, అదీగాక శకటాలవన్నులు పెరిగినంత మాత్రాన బస్సుచార్జీలు పెరగనవసరంలేదని ప్రభుత్వం శాసనసభలో ఇచ్చివున్న హామీలకు ఇది విరుద్ధం."

మంత్రిప్రవర్తన పట్ల శ్రీ యజ్ఞనారాయణ విమర్శ

రవాణామంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి, జనసంఘ ప్రతినిధివర్గం పట్ల ప్రవర్తించిన తీరును విమర్శిస్తూ ప్రతినిధివర్గనాయకులు శ్రీ జె. వై. నారాయణ ఇలా ప్రకటిస్తున్నారు.

"జనసంఘ ప్రతినిధివర్గానికి ప్రయాణీకుల కష్టనష్టాలు వివరించే హక్కు, అధికారం, ఎక్కడిదని మంత్రి ఆవసరమయిన ప్రశ్నలువేశారు. పైగా జనసంఘం అభివృద్ధి నిరోధకమయిన, పాతకాలపు పార్టీగా వర్ణించి దూషించారు. బస్సురేట్ల హెచ్చింపు దుష్ఫలితాలను వివరించబోగా ఆయన పెడవెవిని బెట్టారు. సంతకాల ఉద్యమాని! బదులు ఆ కాగితాలను పొట్లాలు కట్టడానికి ఉపయోగించే తుక్కుకాగితంగా అమ్మివుంటే మంచిదని అవహేళన చేశారు. బాధ్యతగల మంత్రి ప్రవర్తించాల్సిన తీరుకాదు ఇది. కాంగ్రెసు ప్రజాస్వామ్యానికి మూలసూత్రం అవహేళనే. అయితే అట్టి ప్రజాస్వామ్యం అంతం గావాలి. సంతకాలు సేకరించిన పత్రం తుక్కు కాగితమని అన్న మంత్రి అట్టి చిన్న కాగితం—బ్యాలెట్ కాగితం—తోనే ఈవాడు మంత్రి అయ్యారని మరువరాదు."

"మంత్రి ప్రవర్తన గురించి గవర్నరుతోను, ముఖ్యమంత్రితోను ప్రస్తావించదలిచాను."

మైనర్ ఇరిగేషన్ చిక్కులను గురించి సమాజ అభివృద్ధి మహాసభ చర్చ

న్యూఢిల్లీ, జులై 12: చిన్న నీటి వనరుల కార్యక్రమంలోని చిక్కులను గురించి ఈ కార్యక్రమాన్ని శీఘ్రంగాను, సమగ్రంగాను అమలుజరపటానికి తీసుకొనవలసిన చర్యను గురించి, యీ నెల నాలుగో వారంలో యిక్కడ ఏర్పాటైన సమాజ అభివృద్ధి పంచాయితీ రాజ్య వార్షిక మహాసభ చర్చిస్తుంది.

మొహరం ఊరేగింపు సందర్భంలో అల్లరి 5 గురు పోలీసులు గాయపడ్డవైనం

బలూర్‌ఘాట్(పశ్చిమబెంగాల్), జులై 13: నిన్న ఇస్లామ్ పూర్‌పద్ద మొహరం ఊరేగింపు జరుపుతున్నవారు పోలీసులతో సంఘర్షణకు దిగిన ఫలితంగా అయిదుగురు పోలీసులు గాయపడ్డారు. వారిలో ఒకడు తీవ్రంగా గాయపడ్డాడు. నేడిచటకు చేరిన అధికారవార్తలు ఈ విషయాన్ని వెల్లడిచేశాయి.

ఊరేగింపు వెళ్తున్న వారు నిషేధింపబడిన ఒక ప్రాంతంలోనికి వెళ్లబోవటంతో పోలీసులు అడ్డుకున్నారు. దానితో వారు పోలీసులపై లాఠీలు లేదితర ఆయుధాలను ప్రయోగించారు. పోలీసులు వారిని చెదరగొట్టటానికి భాష్పవాయువును ప్రయోగించారు.

జిల్లా మేజస్ట్రేటు, పోలీసు సూపరింటెండెంట్ ఆప్రాంతాన్ని సందర్శించారు. పరిస్థితి నేడు ప్రశాంతంగాఉన్నట్టు అధికారులు తెల్పారు.

గ్రీనులో రాజకీయ ఖైదీలపట్ల చూపే ప్రవర్తనకు నిరసనగా బ్రిటన్‌లోని గ్రీకులు, కొందరు బ్రిటిష్‌వారు లండన్‌లోని ట్రఫాల్‌గర్ స్క్వేరులో జులై 9-న ప్రదర్శన గావించారు. బకింగ్‌హాం రాజభవనానికి పోకుండా పోలీసులు వారిని నిరోధించారు. ఎలిజబెత్ రాణి గ్రీకు రాజదంపతుల గౌరవార్థం ఆ రోజు సాయింత్రం విందుచేశారు.

సోవియెట్ విమర్శలవల్ల చైనా నిజస్వరూపం బట్టబయలు

రష్యా జవాబుపై దేశదేశాలలో వ్యాఖ్యలు: మహాసంఘటనలేవీ జరగవని చైనా వ్యాఖ్య

హాంగ్‌కాంగ్, జూలై 15:

చైనా రష్యాల మధ్య సిద్ధాంత సంబంధమైన విభేదాలు పొడసూపడం లక్షణంగా చూసుకొని చరిత్రగతినే మార్చివేయగలమని అమెరికనులు భావించడం హాస్యాస్పదం కాగలదని పెకింగ్‌నుంచి వెలువడే "పీపుల్స్ డెయిలీ" నిన్న ప్రకటించింది.

చైనా కమ్యూనిస్టుపార్టీ నెలరోజుల క్రితం వ్రాసిన జాబుకు సోవియెట్ పార్టీ కేంద్ర సంఘం యిచ్చిన జవాబుపై పదంచ రాజ్యాల అభిప్రాయాలు యిప్పుడిప్పుడే వెల్లడవుతున్నవి.

చైనావారు ట్రాట్స్కీ విధానం అనుసరిస్తున్నారని, భారత్‌తోసహా అనేక రాజ్యాల కమ్యూనిస్టు పార్టీలలో చైనామూలంగా చీలికలు వచ్చినవని చైనా కోర్కెపైనే సోవియెట్ సహాయం తగ్గించబడిందని రష్యా బైటపెట్టడంవల్ల వివిధ రాజ్యాలు ఆసక్తి చూపుతున్నవి.

నవచైనా వార్తాసంస్థమటకు సోవియెట్ ఖండన గురించికాని, చైనా రష్యా పార్టీల సమాలోచనలు గురించికాని ఏమీ ప్రస్తావించలేదు.

"పీపుల్స్ డెయిలీ" వ్యాఖ్య

చైనా కమ్యూనిస్టుపార్టీ అధికార పత్రిక "పీపుల్స్ డెయిలీ," చైనా సోవియెట్ సంబంధాలను కలుషితం చేసేందుకు సామ్రాజ్యవాదులు అమెరికా నాయకత్వాన ప్రయత్నించడం ఇది మొదటి పర్యాయంకాదని పేర్కొన్నట్లు నవచైనా వార్తాసంస్థ ప్రచురించింది.

చైనా సోవియెట్ సంబంధాలలో తాజా పరిణామం తమకు అనుకూలమని, ఇక అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ వ్యాప్తిని అరికట్టగలమని, ఇదేవిధంగా వినాశకర నిరోధించడం బదిగలదని అమెరికా తలంచితే అది దుర్భ్రమ, హాస్యాస్పదమూ కాగలదని చైనా పత్రిక పేర్కొన్నది.

అమెరికా సామ్రాజ్యవాదుల అభిమతానికి విరుద్ధంగా సంఘటనలు జరుగగలవని జోస్యం చెప్పింది. సామ్రాజ్యవాదులు, టిటో నాయకత్వానకల "సిద్ధాంత విద్రోహులు" బహిరంగముగా చేతులు కలపినందున ప్రపంచమందంతటి విప్లవవాదులు ఎవరు తమ శత్రువులో, ఎవరు తమ మిత్రులో తెలుసుకొనగలరన్నది. మార్క్స్, లెనిన్ చూపిన మార్గాలను మరింత దృఢంగా అంటిపెట్టుకొని వుండగలరన్నది.

విస్మయం

హాంగ్‌కాంగ్, జులై 15: చైనా కోర్కెనుసరించే చైనాకు తమ సహాయం తగ్గించినట్లు సోవియెట్ రష్యాచేసిన వ్యాఖ్యవల్ల యిక్కడి పరిశీలకులు విస్మయం వ్యక్తం చేశారు.

సిద్ధాంత విభేదాల ప్రమాణంబట్టి రష్యా ఆర్థిక సహాయం తగ్గించిందనే అభిప్రాయం యిదివరకు వుండేది.

చైనా యుద్ధధోరణిని సోవియెట్ రష్యా బాహాటంగా ఖండించడం అంతర్జాతీయ రంగములో అద్భుత ఘట్టమని, అణ్వస్త్రప్రయోగ పరీక్షా నిషేధంపైన, శాంతియుత సహజీవనంపైన ప్రాక్పశ్చిమరాజ్యాలమధ్య సంప్రతింపులు సఫలమయ్యే శుభసూచనలు కానవస్తున్నవని లండన్‌లో భావిస్తున్నట్లు ఇంగ్లండు రాజధాని నుంచి పి.టి. ఐ. విలేఖరి వ్రాస్తున్నారు.

చైనాదురాక్రమణ స్వరూపం

చైనా నిజ స్వరూపాన్ని రష్యా బైటపెట్టినందువల్ల భారత్‌పై చైనా దురాక్రమణ నిజస్వరూపాన్ని బ్రిటిష్‌వారికి, ఇతర దేశాల వారికి సులభంగా వివరించదగునని కూడా లండన్‌లో అనుకొంటున్నారు. చైనా—భారత్ సంఘర్షణపై భారత్ వాదాన్ని రాజకీయ వర్గాలు ఇంతవరకు సందేహిస్తున్నవి. భారత్ వాదం తమకు రుచించలేదని పార్లమెంటులోని లేబర్‌పార్టీ సభ్యులు కొందరు ఈమధ్యనే చెప్పడంకూడా జరిగి ది.

ముఠా తత్వాలకు చైనా ప్రోత్సాహం సోవియెట్ పార్టీ కథనం

మాస్కో, జులై 15: భారత్‌తో సహా పెక్కు దేశాలలో సోదర కమ్యూనిస్టు పార్టీలలో చైనా చీలికలు తెచ్చిపెట్టిందని సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ నిన్న విమర్శించింది.

"చైనీయులు ఐక్యత ఐక్యత అంటూ ప్రబోధాలు మాత్రం చేస్తారు. కాని సోవియెట్ రష్యాకు, సోవియెట్ కమ్యూనిస్టుపార్టీకి సంబంధాలు త్రెంచివేసేందుకు వారు కృషిచేశారు. హామీలో ఒకటి, చేతిలో మరొకటి"- అని ఎత్తి పొడిచింది.

అమెరికా, ఇటలీ, బెల్జియమ్, ఆస్ట్రేలియా, భారత్‌లలో కమ్యూనిస్టు పార్టీలకు వ్యతిరేకంగా పనిచేసే ముఠాలను ఏర్పరచి తీయ కమ్యూనిస్టు ఉద్యమ వ్యాప్తిని అరికట్టగలమని, ఇదేవిధంగా వినాశకర నిరోధించడం బదిగలదని అమెరికా తలంచితే అది దుర్భ్రమ, హాస్యాస్పదమూ కాగలదని చైనా పత్రిక పేర్కొన్నది.

అమెరికా సామ్రాజ్యవాదుల అభిమతానికి విరుద్ధంగా సంఘటనలు జరుగగలవని జోస్యం చెప్పింది. సామ్రాజ్యవాదులు, టిటో నాయకత్వానకల "సిద్ధాంత విద్రోహులు" బహిరంగముగా చేతులు కలపినందున ప్రపంచమందంతటి విప్లవవాదులు ఎవరు తమ శత్రువులో, ఎవరు తమ మిత్రులో తెలుసుకొనగలరన్నది. మార్క్స్, లెనిన్ చూపిన మార్గాలను మరింత దృఢంగా అంటిపెట్టుకొని వుండగలరన్నది.

విస్మయం

హాంగ్‌కాంగ్, జులై 15: చైనా కోర్కెనుసరించే చైనాకు తమ సహాయం తగ్గించినట్లు సోవియెట్ రష్యాచేసిన వ్యాఖ్యవల్ల యిక్కడి పరిశీలకులు విస్మయం వ్యక్తం చేశారు.

సిద్ధాంత విభేదాల ప్రమాణంబట్టి రష్యా ఆర్థిక సహాయం తగ్గించిందనే అభిప్రాయం యిదివరకు వుండేది.

చైనా యుద్ధధోరణిని సోవియెట్ రష్యా బాహాటంగా ఖండించడం అంతర్జాతీయ రంగములో అద్భుత ఘట్టమని, అణ్వస్త్రప్రయోగ పరీక్షా నిషేధంపైన, శాంతియుత సహజీవనంపైన ప్రాక్పశ్చిమరాజ్యాలమధ్య సంప్రతింపులు సఫలమయ్యే శుభసూచనలు కానవస్తున్నవని లండన్‌లో భావిస్తున్నట్లు ఇంగ్లండు రాజధాని నుంచి పి.టి. ఐ. విలేఖరి వ్రాస్తున్నారు.

చైనాదురాక్రమణ స్వరూపం

చైనా నిజ స్వరూపాన్ని రష్యా బైటపెట్టినందువల్ల భారత్‌పై చైనా దురాక్రమణ నిజస్వరూపాన్ని బ్రిటిష్‌వారికి, ఇతర దేశాల వారికి సులభంగా వివరించదగునని కూడా లండన్‌లో అనుకొంటున్నారు. చైనా—భారత్ సంఘర్షణపై భారత్ వాదాన్ని రాజకీయ వర్గాలు ఇంతవరకు సందేహిస్తున్నవి. భారత్ వాదం తమకు రుచించలేదని పార్లమెంటులోని లేబర్‌పార్టీ సభ్యులు కొందరు ఈమధ్యనే చెప్పడంకూడా జరిగి ది.

ముఠా తత్వాలకు చైనా ప్రోత్సాహం సోవియెట్ పార్టీ కథనం

మాస్కో, జులై 15: భారత్‌తో సహా పెక్కు దేశాలలో సోదర కమ్యూనిస్టు పార్టీలలో చైనా చీలికలు తెచ్చిపెట్టిందని సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ నిన్న విమర్శించింది.

"చైనీయులు ఐక్యత ఐక్యత అంటూ ప్రబోధాలు మాత్రం చేస్తారు. కాని సోవియెట్ రష్యాకు, సోవియెట్ కమ్యూనిస్టుపార్టీకి సంబంధాలు త్రెంచివేసేందుకు వారు కృషిచేశారు. హామీలో ఒకటి, చేతిలో మరొకటి"- అని ఎత్తి పొడిచింది.

అమెరికా, ఇటలీ, బెల్జియమ్, ఆస్ట్రేలియా, భారత్‌లలో కమ్యూనిస్టు పార్టీలకు వ్యతిరేకంగా పనిచేసే ముఠాలను ఏర్పరచి తీయ

భారత విధానాలపట్ల మంగోలియా మెప్పుదల

రాయబారి కౌల్ వెల్లడి: సిద్ధాంత వివాదంలో రష్యాకు మద్దతు

మాస్కో, జూలై 14: "భారతదేశం తటస్థ విధానాన్ని మంగోలియా బలపరుస్తున్నది. అంతేగాక ఆ దేశం నిరాయుధీకరణాన్ని, శాంతియుత సహజీవనాన్నిగూడా కోరుతున్నది" అని మాస్కోలో భారత రాయబారి శ్రీ టి. ఎన్. కౌల్ నేడు ఇచ్చట విశదం చేశారు.

మంగోలియాలోగూడా భారత రాయబారిగా శ్రీ కౌల్ పనిచేస్తున్నారు. 12 రోజులపాటు ఆ దేశంలో గడిపి గత రాత్రే ఆయన ఇచ్చటకు తిరిగివచ్చారు. మంగోలియాలో వుండగా శ్రీ కౌల్ ఆ దేశం జాతీయదినోత్సవాలలో పాల్గొన్నారు. ఈ ఉత్సవాలలో మంగోలియన్‌లు మాట్కూస్, లెనిన్, కృష్ణ్‌ల పటాలను, మంగోలియన్ నాయకుల పటాలను మాత్రమే ప్రదర్శించారు. చైనా నాయకులు బొమ్మలు మచ్చుకుగూడా అక్కడ కన్పించలేదు.

తాను అక్కడ వుండగా మంగోలియా నాయకులు తనతో అనేక విషయాలపై మంతనాలు సాగించారని, ముఖ్యంగా భారతదేశంతో వర్తక వ్యాపార సంబంధాలను, స్నేహసంబంధాలను అధికంచేసుకోడానికి వారు పట్టుదల చూపించారని శ్రీ కౌల్ నేడు వెల్లడిచేశారు.

భారత పార్లమెంటు సభాపతి తరఫున తాను మంగోలియా పార్లమెంటరీ ప్రతినిధి వర్గాన్ని భారత్‌లో పర్యటనకు ఆహ్వానించినట్లుగూడా ఆయన తెలియజేశారు.

మదరాస్ శస్త్రపరికరాల ఫ్యాక్టరీ

మదరాసు, జూలై 14: కేంద్రవాణిజ్య పరిశ్రమలశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. రంగనాథం, సంగంబాక్కంవద్ద నెలకొల్పదలచిన శస్త్రపరికరాల ప్రాజెక్టు ను నిన్నమధ్యాహ్నం సందర్శించారు. ప్రాజెక్టు ప్రధానాధికారి శ్రీ హెచ్. జి. వి. రెడ్డి, ప్రాజెక్టుతాలూకు వివిధనిర్మాణాలను ఆయనకు చూపించారు.

నీటివనరుల పూర్తి వినియోగం

ప్లానింగ్ కమిషన్, కేంద్రప్రభుత్వం సమష్టి చర్యలు తీసుకునే వైనం

న్యూఢిల్లీ, జులై 15:

ఏర్పడివున్న నీటివనరులు బాగా వినియోగమయేటట్లు చేసేందుకు ప్లానింగ్ కమీషనూ, కేంద్ర నీటివనరుల మంత్రిత్వశాఖా సమష్టిగా కొన్ని చర్యలు తీసుకోబోతున్నాయి. వీటిలో ముఖ్యమయింది ప్రయోజనం పొందేవారిద్వారా కాలవలూ, బోదెలూ త్రవ్వించటం ఒకటి.

రైతులభర్చుతో కాలవలూ, బోదెలూ తవ్వించటానికి అవసరమైన శాసనాలు లేని రాష్ట్రాలకు ఈవిధమైన శాసనాలు చేసుకోవలసిందిగా సలహా ఇవ్వబడుతుంది. ఈ విషయంలో ఆలస్యం పనికిరాదని కూడా తెలియజేయబడింది.

నీటివనరుల వినియోగానికి సంబంధించిన వివిధ కార్య క్రమాలను వివిధంగా అమలుజరుగుతున్నదీ పరిశీలించేందుకు అధికారుల బృందాలను పంపివున్నారు. వారి నివేదికలు అందిన మీదట ఎక్కడ ఏదికావలో తొలగించేందుకు ఏమిచేయాలో నిర్ణయిస్తారు. ఏదిచేసినా రాష్ట్రాలు, కేంద్రప్రభుత్వాలు కలిసిచేస్తాయి.

ఆహారోత్పత్తికి సంబంధించిన సమస్యలను పరిశీలించేందుకు లోగడ ఇటువంటి బృందాలను పంపటంవల్ల లాభం కనిపించింది. అందువల్ల ఈ విషయంలోకూడా ఈ విధంగా బృందాలను పంపేందుకు నిశ్చయించారు. మధ్యరకం, చిన్నరకం నీటివనరు పథకాల అమలుకు ఈసారి ప్రారంభంలో అదనపు సొమ్ము లభించకపోతే, వని జాగు అవటం కేంద్ర నీటివనరులశాఖకు ఆందోళన కలిగించింది. ఆయా పథకాలు పనిని త్వరితం చేయవలసిందని ఆ శాఖ రాష్ట్రప్రభుత్వాలను కోరింది. ఇదేమాదిరిగా ప్లానింగ్ కమీషన్ కూడా రాష్ట్రాలకు వ్రాసినట్లు తెలిసింది.

1962-63 సంవత్సరం అంతానికి పెద్ద, మధ్యరకం ప్రాజెక్టుల క్రిందనే, దాదాపు 3.7 మిలియన్ ఎకరాలకు నీటిని అందివ్వగల వనరులు వినియోగంకాకుండా వున్నట్లు తెలిసింది. ఇందుకు ప్రధాన కారణాలు ఇంజనీరింగు చిక్కులు, జాప్యాలూ, సమన్వయధోరణి లేకపోవటమూనని రాష్ట్రాలకువెళ్లి పరిశీలించిన బృందాలు తెలిపినట్లు తెలిసింది. ఇంకా ఈ దిగువ కారణాలను కూడా ఆ బృందాలు పేర్కొన్నవట: తగిన ఏర్పాట్లు చేయకపోవటము, పైరులు వేయటంలో, సాగుచేయటములో కొత్త తీరుతెన్నులు రావటం, నీరు ఎప్పుడు, ఎంత లభిస్తుందో నిశ్చయంగా తెలియకపోవటం, నీటిరీరువ చాలా హెచ్చుగా వుండటం, వర్షాలు బాగా కురిసిన సంవత్సరాలలో ఖరీఫ్, రబీ పంటలకు రైతులు నీటిని వాడుకొనకపోవటం, కాలవలూ, పిల్లకాల్వలూ సరిగాలేకపోవటం, కాలవ క్రిందిప్రాంతాలలో జనాభా తక్కువ కావటం.

తుంగభద్ర, కాకర్‌పరా, గంగాపూర్ ప్రాజెక్టుల సందర్భంలో మాత్రమే బోదెలు లేకపోవటం ఒక కారణంగా సూచించబడింది.

గృహనిర్మాణ మండలి స్థానే ఆడ్‌హాక్ సంఘం డా. గౌర్ నిశిత విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 14: గృహనిర్మాణమండలిని పునర్వ్యవస్థీకరించిన విధానాన్ని భారత కమ్యూనిస్టుపార్టీ తాలుకు హైదరాబాదు పట్టణసంఘం కార్యదర్శి, డా॥ రాజ్ బహదూర్ గౌర్ విమర్శించారు. ప్రభుత్వము నలుగురు అధికారులతో ఆడ్‌హాక్ సంఘాన్ని నియమించింది.

గృహనిర్మాణమండలి చట్టం ప్రకారం మండలిలో 7 గురుకు తక్కువగా, 9 మందికి పైగా సభ్యులు ఉండరాదని అందులో ముగ్గురు అధికారులు, మిగతావారు అనధికారులుగా ఉండాలని వారి పదవీ వ్యవధి మూడేళ్లపాటు ఉండాలని డా. గౌర్ తెలియపరిచారు. పైగా ఆడ్‌హాక్ సంఘం నిర్ణయాలకు పిలిచే అంశ మీదిచట్టంలో లేదని వారు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రభుత్వం చట్టవిరుద్ధమైన ఈ ఆడ్‌హాక్ సంఘాన్ని రద్దుచేసి తక్షణం సక్రమమైన గృహనిర్మాణ మండలిని ఏర్పాటుచేయగలదని ఆశిస్తున్నామని వారు తెల్పారు.

ఆంధ్రకు చక్కెరకోటా తక్కువగా కేటాయింపు

అదనంగా వేయిటన్నులు కావాలని కేంద్రానికి రాష్ట్రప్రభుత్వం అభ్యర్థన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, జూలై 14: కృష్ణాజిల్లాలో పంచదార కొరతగాఉన్నదనీ, దీని నివారణకు నెలవారీ కోటా పెచ్చించగలమనీ సివిల్ సప్లయిస్ డైరెక్టరు శ్రీ ఎం. గోపాలకృష్ణన్ 'ఆంధ్రపత్రిక ప్రతినిధి'కి తెలిపారు. ఈ నెలకు యీ జిల్లాకు 40 టన్నుల అదనపు కోటాను కేటాయించినట్లు కూడా ఆయన చెప్పారు.

మన రాష్ట్రానికి ఇప్పుడు కేంద్రం కేటాయించిన ఎనిమిదివేల టన్నుల పంచదార సరిపోడంలేదనీ, అందువల్ల మరో వేయి టన్నులను ప్రత్యేకంగా కేటాయించవలసినదిగా ఢిల్లీని అభ్యర్థించామనీ, ఇంకా యీ విషయమై సమాధానం రావలసి ఉన్నదనీ మరో ప్రశ్నకు ఆయన జవాబు చెప్పారు.

ప్రస్తుతం కృష్ణాజిల్లాకు నెలకు 590 టన్నుల పంచదార ఇస్తున్నారు, ఈ నెలకు 40 టన్నులు అదనంగా లభిస్తుంది. అయితే నెలవారీ కోటా ఎంత పెంచగలదన్న ప్రశ్నకు డైరెక్టరు స్పష్టంగా సమాధానం చెప్పలేదు. ఇతర జిల్లాలకు పోటాను తగ్గించడం పై ఇది ఆధారపడి ఉంటుందనీ, అందునేత ఖచ్చితంగా ఎంత పెంచేదీ చెప్పడం ఇప్పుడే సాధ్యపడదనీ అన్నారు.

కృష్ణా, గుంటూరుజిల్లాల కలెక్టర్లతో శ్రీ గోపాల కృష్ణన్ పంచదార పరిస్థితి గురించి నేడు ఇక్కడ సివిల్ కలెక్టర్ కార్యాలయంలో చర్చించారు.

26న కోర్టుకు హాజరు సిరాజుద్దీన్‌కు మేజస్ట్రేటు ఉత్తర్వు

కలకత్తా, జులై 13: విదేశీద్రవ్య నిబంధనలచట్టం క్రింద కలకత్తా వర్తకుడు, సిరాజుద్దీన్, మరో 15 మందిపై పెట్టబడిన కేసులను చీఫ్ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు, శ్రీ ఎస్. పి. చటర్జీ నేడు విచారించారు.

సిరాజుద్దీన్ మినహా నిందితులంతా కోర్టుకు హాజరయ్యారు. సిరాజుద్దీన్ అస్వస్థులుగా ఉన్నారని అందువల్ల వారు కోర్టుకు హాజరు కావటానికి 4 వారాల గడువునివ్వాలనికోరుతూ వారి తరఫున పిటీషను దాఖలుచేయబడింది. మెడికల్ సర్టిఫికేట్‌ను కూడా దానికి జత చేశారు.

కేసు ఈసారి విచారణకు వచ్చినప్పుడు అనగా జులై 26వతేదీన సిరాజుద్దీన్ కోర్టుకు హాజరుకావాలని మేజస్ట్రేటు ఉత్తర్విచ్చారు.

న్యూఢిల్లీలోని చట్టం అమలుచేసే డైరెక్టర్ల వ్యవస్థ డైరెక్టర్, శ్రీ పి. ఎం. చటర్జీ ఈ కేసు పెట్టారు.

హైదరాబాద్ సందర్శనానికి

లగ్జరీకోచ్ "మనోరమ"లో ప్రయాణంచేయడం ఎల్లప్పుడూ ఉల్లాసంగా ఉంటుంది

1963 జూలై 22-వ తేదీనుంచి

శుక్రవారాలు మినహా ప్రతిరోజూ "మనోరమ" ట్రిప్పు లుంటాయి

సాలార్‌జంగ్ మ్యూజియం ప్రదర్శనశాల ప్రవేశరుసుంతోసహా చార్జి రు. 5/- మాత్రమే.

వివరాలకు, రిజర్వేషన్‌లకు:

హైదరాబాదు రైలుస్టేషను సమీపంలో గాంధీభవనానికి ఎదురుగావున్న రాష్ట్ర యాత్రిక సమాచార కేంద్రంలో సంప్రదించండి.

ది కర్నూలు డిస్ట్రిక్టు కో ఆపరేటివ్ మోటారు ట్రాన్సుపోర్టు సొసైటీ లిమిటెడ్, కర్నూలు.

అమ్మకపు టెండరు నోటీసు

పై సొసైటీవారు తమ వద్దగల యీ క్రింది వివరములున్న వాటిని అమ్మబడు విక్రయింపనున్నారు.

వివరములు	బండ్ల నెంబర్లు			
1. బండ్ల నెంబర్లు	APQ 1683	APQ 952	APQ 983	APQ 589
2. నిర్మించినవారు	తాతా మెర్సిడిస్ బెంజ్ బస్	తాతా మెర్సిడిస్ బెంజ్ బస్	డాడ్జి	చెవర్లెట్
3. తయారైన ఏడాది	1961	1958	1951	1948
4. బాడీ నమూనా	ఫుల్ ఫార్వర్డ్ షెల్టు; కాంపాజిట్	ఫుల్ ఫార్వర్డ్ షెల్టు; ఆల్ స్టీల్ బాడి	సెమిపెలూన్ కాంపాజిట్	సెమిపెలూన్ కాంపాజిట్
5. వీల్ బేస్	190"	190"	195"	161"
6. సీట్ల వివరము	మొత్తం 44	మొత్తం 48	మొత్తం 41	మొత్తం 28

గమనిక :- (1) డాడ్జి బస్సు 1959 ఆగస్టులో మావద్ద కూర్చబడిన P.8 డీజిల్ ఇంజనుతో బిగింపబడియున్నది.

(2) షెల్టు, ట్యూబులు, రేడియేటరు లేకుండావున్న చెవర్లెట్ పెట్రోల్ ఇంజను.

కొనదలచినవారు పై బండ్లను తాము యే యే ధరలకు కొనగలదియు వివరించు తమ కొటేషనులను సీలువేసినకవర్లలో పంపగోరడమైనది. సదరు కొటేషన్ కవర్లను, పై అడ్రసు వారికి 30-7-63 తేదీన సా॥ 2 గంటలలోగా అందవలెను. మరియు కొటేషనులలో యీ క్రింద వివరించిన ప్రకారము పై సొసైటీ పేరున కర్నూలు జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్, కర్నూలుమీద క్రాస్‌డ్ డిమాండు డ్రాఫ్ట్ తీసి పంపవలెను.

1. తాతా మెర్సిడిస్ బెంజ్ బస్సులకు ... రు. 5,000/-
2. డాడ్జిబస్సుకు ... ... రు. 1,000/-
3. చెవర్లెట్ బస్సుకు ... ... రు. 250/-

సీల్డు కవర్లు రిజిస్టర్డు పోస్టులోనే పంపవలెను. సొసైటీ స్పెషల్ కమిటీవారిచే టెండర్లు 30-7-63 వ తేదీ సా॥ 4 గంటలకు తెరువబడి, హెచ్చు టెండరును పేరున అమ్మకం కొట్టివేయబడును. కారణములు తెలుపకయే టెండరును రద్దుపర్చు అధికారము సొసైటీ రిజర్వు చేసికొనియున్నారు. అంగీకరింపబడిన టెండరు గల టెండరుదారు టెండరు మొత్తమును వెంటనే చెల్లించవలెను. లేకున్నయెడల అతని టెండరు డిపాజిట్టును భుక్తపర్చుకొనబడును.

కర్నూలు 11-7-63

(సం) ఆర్. పి. రంగధామరావు, మేనేజరు.

వాటర్‌బరీస్ విటమిన్ కాంపౌండ్‌ను మీరు ఎప్పుడు తీసుకోవాలి?

■ వాటర్ బరీస్ విటమిన్ కాంపౌండు, పిల్లలకు, పెద్దవారికి, అన్నివాతావరణములలోను... సంవత్సరములో అన్ని కాలములందు... సిఫారసు చేయబడిన సాధారణమైన టానిక్.

■ ఎక్కువగా విటమిన్ బి కాంప్లెక్స్, మాల్ట్ ఎక్స్‌ట్రాక్టు మరియు ఆరోగ్యమునకు, సత్తువకు ముఖ్యావసరమైన ఇతర పదార్థములుకలిగి వాటర్ బరీస్ విటమిన్ కాంపౌండు ఆకలిని పుట్టించి సుఖముగా జీర్ణమగును.

వాటర్‌బరీస్ విటమిన్ కాంపౌండు

వార్నర్-లేంబర్ట్ ఫార్మసూటికల్ కంపెనీ (పరిమితమైన బాధ్యతలతో యు. ఎస్. ఎ లో స్థాపితము)

గంటల పంచాంగం

శ్రీ శోభకృన్నామ సం॥ ఆషాఢ బహుళ దశమి

1963 సం॥ జూలై 16 మంగళవారం మం॥ దశమి ప. 1-23; భరణి ప. 8-16; వర్జం సా. 7-24 ల 8-53 కు.

బు॥ ఏకాదశి జూలై 17 బుధవారం బు॥ ఏకాదశి ప. 10-51; త్రిదశి ఉ. 6-42; రోహిణి తె. 4-50 వర్జం రా. 9-24 ల 10-53 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
సరవర యుపియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయుకునికి
పరాయణము పరమధర్మపథముల కెల్లన్.
(మహాభారతము)

శ్రీ శోభకృన్నామ సం॥ ఆషాఢ
బహుళ దశమి
మంగళవారం

రష్యా; చైనా

అణ్వస్త్ర యుద్ధం ద్వారా మహా మారణహోమాన్ని కోరుతున్న పచ్చి యుద్ధోన్మాది చైనా అని సోవియట్ రష్యా ప్రపంచానికి తెలియజేసింది. చైనా నాయకుల ధోరణిగురించి సోవియట్ అభిప్రాయాలేమిటో క్రుశ్చేవ్ ప్రభృతుల పరోక్ష విమర్శలనుబట్టి కొంత కాలంగా ప్రపంచానికి తెలిసి ఉన్నప్పటికీ బహిరంగంగా ఇంత నిశితవిమర్శ చేయడం ఇదే మొదటిసారి. ఉభయదేశాల సంబంధాలలో ఇది అతి క్లిష్టమైన పరిణామం. పాలెర్ నుంచీ మాస్కోలో జరుగుతున్న మంతనాలు భగ్నమైనట్లేనని, ఈ రెండింటిలో ఏ ఒక్క దేశం వైఖరిలోనైనా ప్రధానమైన మార్పువస్తే తప్ప మళ్లీ మంతనాలు ప్రారంభం కావల అవకాశం లేదని గ్రహించవచ్చు.

చైనా కమ్యూనిస్టు పార్టీ కేంద్రసంఘం జూన్ 14 వ తేదీన వ్రాసిన లేఖకు సమాధానరూపంగా ప్రావ్దా పత్రికలో ప్రచురించిన 12000 పదాలుగల 'బహిరంగ లేఖ'లో యుద్ధము, శాంతి, వర్గపోరాటం, సామ్రాజ్యవాదనాశం, కమ్యూనిజం వ్యాప్తి మొదలైన అనేక ముఖ్య సమస్యలపై రష్యా తన అభిప్రాయాలను వివరిస్తూ చైనా నాయకులపైఖరి ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికి విరుద్ధంగా ఉన్నదని రష్యా విమర్శించింది. శ్రామికవర్గాలపైనా, విప్లవాన్ని నిర్వహించగల వారి శక్తి సామర్థ్యాలపైనా నమ్మకం లేకపోవడం చేత, వర్గపోరాటంలో శ్రామికవర్గం అంతిమ విజయాన్ని చేపట్టగలదన్న స్థైర్యం లేనందున, శాంతియుత సహజీవనం సాధ్యం కాదన్న విశ్వాసమేర్పడటంవల్ల కమ్యూనిస్టు లక్ష్య సాధనకు చైనా అణ్వస్త్రయుద్ధాన్ని కోరుతోందనీ, తత్ఫలితంగా సంభవించే దారుణ విధ్వంసకాండను లెఖ్ఖ చేయడంలేదని రష్యా తన లేఖలో పేర్కొన్నది. వర్గపోరాటాన్ని, పెట్టుబడిదారీ వ్యవస్థ నిర్మూలన కృషిని తాము కూడా ప్రోత్సహిస్తామని, విప్లవాలకు విమోచన పోరాటాలకు చేయూతనిచ్చి తోడ్పడగలమని, అయితే ఈకమ్యూనిస్టు లక్ష్యాలను అణ్వస్త్రయుద్ధం ద్వారాకాక శ్రామికవర్గాల శక్తి సామర్థ్యాలపై నమ్మకం ఉంచి, అన్యథా సాధించాలని రష్యా వాదం.

ఈ లేఖనుబట్టి ఒక్క అణ్వస్త్ర యుద్ధం విషయంలో తప్ప తతిమ్మా అన్నిటిలో చైనాకు రష్యాకు పెద్ద తేడా లేదని, స్పష్టమవుతుంది. కోటానుకోట్ల ప్రజలు క్షణాల మీద నశించిపోయే అవకాశం వున్నందున నవ కమ్యూనిస్టు సమాజ నిర్మాణానికి ఈ యుద్ధానంతర ప్రపంచంలో మిగిలే దేమీ ఉండనందున అణ్వస్త్ర యుద్ధమంటే రష్యా భయపడుతోంది. అంతనష్టానికి దారితీయని స్థానిక యుద్ధాలు నిర్వహించడానికి రష్యాకు అభ్యంతరం లేదు; బల ప్రయోగంలో విశ్వాసం పోలేదు. "విమోచన యుద్ధాలు విప్లవపోరాటాలు"తప్పనిసరిఅని "పోరాటాలద్వారా అవసరమైతే సాయుధ పోరాటాల ద్వారా"నే ప్రజలకు స్వేచ్ఛ సాధ్యమని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ నమ్మకం. కమ్యూనిస్టు పరిభాషలో "విమోచన యుద్ధాలు, విప్లవ పోరాటాల" అంటే అర్థమేమిటో, ప్రత్యక్షంగా అనుభవమే. సహజీవన మన్నది రాజ్యాల మధ్యనేకాని సిద్ధాంతాలమధ్య కాదని రష్యా అంటూ ఉండటంబట్టి కమ్యూనిస్టేతర రాజ్యాలలో విద్రోహ చర్యలు యథాప్రకారం సాగుతుండేవే.

రష్యా విధానం, దీర్ఘప్రయాసతో కూడినదని అణ్వస్త్ర యుద్ధంద్వారా అమిత తుమిత తేల్చుకోవచ్చని చైనా ఉద్దేశ్యం. అయితే చైనా యుద్ధ కండూతి కేవలం కమ్యూనిస్టు లక్ష్య సాధన కేగాదు. జాత్యహంకార జనితమైన నాయకత్వ పిపాస, సామ్రాజ్య విస్తరణ కాంక్ష ఇందుకు మూలం. అణ్వస్త్ర యుద్ధంలో అమెరికా, రష్యా, యూరప్ మొదలైన దేశాలన్నీ నాశనమైపోతే, జనాభారీత్యా చైనా శిథిల ప్రపంచ నాయకత్వం తమకు లభిస్తుందన్న నమ్మకం ఉంది. ఈ సంగతి రష్యా తన లేఖలోనే స్పష్టంగా ఉదహరించింది. "చైనా వైఖరిలో పెట్టుబడిదారీ వ్యవస్థను నిర్మూలించే వర్గ దృక్పథం కాక, యుద్ధంద్వారా వేరేదో సాధించాలన్న ఉద్దేశ్యం గర్భితమై ఉన్నదన్న అనుమానం ధ్రువపడుతోంది. "పాశ్చాత్య ప్రభంజనంపోయి ప్రాచ్య ప్రభంజనానికే పైచేయి అయింది"న్న చైనా కామ్రేడుల నినాదంలో 'వర్గ' భావం ధ్వనించదు" చైనా ప్రపంచాధిపత్యతృష్ణను గురించి, సోదర కమ్యూనిస్టు దేశం వెల్లడించిన అభిప్రాయాల కన్నా ఇంకే నిదర్శం కావాలి? ప్రపంచాన్ని సంక్షోభానికి గురిచేసి, సర్వనాశనం సాధించ గలిగితేగాని ఈ తృష్ణ తీరదు.

ఇప్పుడు ఈ రెండు కమ్యూనిస్టు అగ్రరాజ్యాలమధ్య చీలిక రావడంవల్లనే అయినా, అందువల్ల హానిజరిగే అవకాశంకూడ లేకపోలేదు. రష్యాతో పూర్తిగా తెగతెంపులు చేసుకున్నాడు చైనా బరితెగి స్వైర విహారం చేసే వీలు ఉంది. అటు రష్యా కూడా వివిధ దేశాలలో కమ్యూనిస్టుపార్టీలపై ప్రాబల్యం నిలుపుకోడానికి వాటి విద్రోహ చర్యలకు సహాయపడటం కూడా తప్పకపోవచ్చు. ఇటు చైనానుండి ప్రత్యక్ష పోరాటం, అటు రష్యా నుండి పరోక్ష విద్రోహ ప్రమాదం— ఈ రెండింటి నుండి ప్రజాస్వామిక రాజ్యాలు తమ్ము తామురక్షించుకోవలసిఉంటుంది.

పాంజమ్, జూలై 14: గోవాలో ప్రసిద్ధమైన శ్రీ వంగేశ్ దేవాలయంలో నేడు హరిజనులు ప్రవేశించారు. ఇది పాంజిమ్‌కు 10 మైళ్ల దూరంలో వుంది. దేవాలయాధికారులు వేసిన ఎక్స్‌పర్టు నిర్ణయాన్ని అనుసరించి ఈ కార్యక్రమం అమలులోకి వచ్చింది.

కమ్యూనిస్టుదేశాల సహాయంతో నడుస్తున్న ప్రాజెక్టుల్లో అల్లరులు

చైనా అనుకూల కమ్యూనిస్టుల నిర్ణయం: రక్షణకృషికి ప్రతిబంధకంగా బీహారులో విపరీతచర్యలు

పాట్నా, జూలై 14:

రష్యా, యుగోస్లావియా ఇంకా ఇతర కమ్యూనిస్టుదేశాల సహాయంతో నిర్మించబడుతున్న ప్రాజెక్టులలో పని సాగకుండా చెయ్యడానికి చైనాకు అనుకూలురైన కమ్యూనిస్టులు నిర్ణయించుకున్నట్లు, ఆ నిర్ణయాన్ని అమలు జరపడానికి వారు పూనికవహించి పనిచేస్తున్నట్లు బీహార్ కేంద్రకార్మిక సలహామండలి సభ్యుడు శ్రీ జె. ఎన్. ఛోబే నేడు ఒక ప్రకటనచేశారు.

శ్రీ ఛోబే తమ ఈ ప్రకటనలో ఈ "చైనా అనుకూల" కమ్యూనిస్టులు ఈ విద్రోహపు కార్యక్రమాన్ని బీహారులో ముఖ్యంగా అమలు పరచడానికి తలపెట్టినట్లు గూడా విశదం చేస్తున్నారు.

ఈ ప్రకటన ఆయన ఇంకా ఇట్లా తెలియజేస్తున్నారు:

"బీహారులో రష్యా మొదలైన కమ్యూనిస్టు దేశాల సహాయంతో అమలుపరుగుతున్న ప్రాజెక్టులలో పరిస్థితులు వీవిధంగా వున్నదీ నేను పరిశీలించాను. ముఖ్యంగా ఆ ప్రాజెక్టులలో తటస్థిల్లుతున్న కార్మిక వివాదాలను మూలిచి తద్వారా చైనాకు అనుకూలైన కమ్యూనిస్టులు ఈ ప్రాజెక్టులను విధ్వంసం చేయడానికి శాయశక్తులా ప్రయత్నం చేస్తున్నట్లు నాకు గట్టి నమ్మకం కల్గింది. భారతదేశం రక్షణకు అవసరమైన ప్రాజెక్టులలోనే వీరుకలహాలు యిత్యాలు కొనసాగించడానికి పూనుకోవడం గమనించదగిన విషయం.

"భారతదేశంమీద చైనా దండయాత్ర ప్రారంభించిన తర్వాత ఈనాటికి కమ్యూనిస్టులు బరవుని మావెత్తి కర్మాగారం నిర్మాణం పనులు ఆలస్యం చేయడానికి 7 సమ్మెలు ప్రారంభించారు. ఇందువల్ల 187998 పని దినాలు కొరగాకుండా పోయినాయి. మరి ఇంకో 8 సందర్భాలలో వీరు పనిలో మాలిమి పద్ధతులు అనుసరించారు."

బీహారులో యుగోస్లావియా సహాయంతో బరౌనీ ధర్మల్ కేంద్రం నిర్మించబడుతున్నది. బరౌనీ మానెత్తి కర్మాగారానికి, వీరాతు విద్యుత్ కేంద్రానికి రష్యా సహాయం చేస్తున్నది.

చైనా అనుకూల కమ్యూనిష్టులు

గోవిందన్ నాయర్

విచిత్ర వివరణ

ఇది ఇట్లావుండగా చైనా అనుకూలురైన కమ్యూనిస్టులు పెకింగ్ విధానాలను బలపరుస్తూ, ఒక పర్యవసానమను దేశంఅంతటా వంచిపెడుతున్నారన్న వార్తలనుగూర్చి, భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్రనాయకుడు, భారత పార్లమెంటు సభ్యుడు శ్రీ గోవిందన్ నాయర్ నేడు ఒక విచిత్రమైన వివరణను చేశారు. ఆటువంటి కరపత్రాలను కొంత మంది "అల్లరి మనుష్యులు" వంచిపెడితే వంచిపెట్టి వుండవచ్చునేగాని అయితే ఇంతవరకు అవి తమపార్టీ దృష్టికి వచ్చివుండలేదని అన్నారు. కమ్యూనిస్టుపార్టీ విధానాలకు వ్యతిరేకంగా ఎవరుపనిచేసినా వారిపై క్రమశిక్షణా చర్య తీసుకోబడుతుంది అన్నారు.

ఆయన ఇంకా ఇట్లా అన్నారు: "చైనా వర్గానికిచెందిన ప్రధానులంతా కైదీల్లో వున్నారు. బెంగాలీలో ఇట్టి వాయకులలో ఒక్కరు బయటగేరు. అటువంటి వందర్భంలో "బాధ్యతలేని మనుష్యులు" ఎవరో చైనాకు అనుకూలమైన పత్రికలను వంచిపెడితే అందుకు కమ్యూనిస్టుపార్టీనంతను బాధ్యత పడమనడం ఏమి న్యాయం?

"బెంగాల్ నాయకులలో శ్రీ జ్యోతిబాసు తాము చైనా అనుకూలవైఖరిని వదిలిపెడుతున్నట్లు భారత కమ్యూనిస్టుపార్టీ వైఖరిని ఆమోదిస్తున్నట్లు బెంగాల్ శాసనసభలో ప్రకటించారు. ఆయన ఆ తన మాటను చేతలలో పెట్టకముందే ఆయనను జైలుకు పంపించారు. అనలు పార్టీ అధిష్ఠానవర్గం ఒక నిర్ణయాన్ని చేసినప్పుడు అంతా ఆర్ణయాని అనుసరించ వలసివుంటుంది. అటా ఆ నిర్ణయాన్ని ఆమోదించేరు ఎవరన్నావుంటే వారిపై చర్య నడిపించబడుతుంది. అంతేగాని అట్టి వారికి పార్టీలో స్థానమాత్రం వుండదు."

మైన ప్రాజెక్టులలోనే వీరుకలహాలు యిత్యాలు కొనసాగించడానికి పూనుకోవడం గమనించదగిన విషయం.

బీహారులో యుగోస్లావియా సహాయంతో బరౌనీ మానెత్తి కర్మాగారం నిర్మాణం పనులు ఆలస్యం చేయడానికి 7 సమ్మెలు ప్రారంభించారు. ఇందువల్ల 187998 పని దినాలు కొరగాకుండా పోయినాయి. మరి ఇంకో 8 సందర్భాలలో వీరు పనిలో మాలిమి పద్ధతులు అనుసరించారు.

బీహారులో యుగోస్లావియా సహాయంతో బరౌనీ ధర్మల్ కేంద్రం నిర్మించబడుతున్నది. బరౌనీ మానెత్తి కర్మాగారానికి, వీరాతు విద్యుత్ కేంద్రానికి రష్యా సహాయం చేస్తున్నది.

కళాశాల అధ్యాపకుల సమ్మె

కళాశాల మూసివేత

ఎర్నాకులం, జూలై 13: జూలై 11 నుండి 15 మంది కళాశాల అధ్యాపకులు హాజరుకాకుండా మూసివేసినందున ఇక శ్రీ శంకర కళాశాలను నిన్నటినుండి తాత్కాలికంగా మూసివేశారు.

క్రితం విద్యాసంవత్సరాంతంలో తమలో ముగ్గురిని ఉద్యోగంనుండి తొలగిస్తూ నోటీసులు జారీచేసినందున, వారిని తిరిగి ఉద్యోగాలలో చేర్చుకోవాలంటూ సమ్మెప్రారంభించారు.

సమ్మె చాలించమని ఎంత నచ్చజెప్పినా అధ్యాపకులు వినకపోవడమే, కళాశాలను తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు ప్రిన్సిపాల్ ప్రకటించారు.

బీహార్ శాసనసభ్యులు

ఇద్దరి ఎన్నికలు చెల్లవని తీర్పు

పాట్నా, జూలై 13: బీహార్ శాసనసభకు కుజారియా నియోజకవర్గం (సంథాల్ పరగణా జిల్లా) నుండి ఎన్నికైన శ్రీ బిల్దార్‌రాం (స్వ. పా.) ఎన్నిక చెల్లదని విన్న పిక్షకు సభ్యునితో కూడిన ఎన్నిక వివరణాసంఘం సభ్యుడు సర్వజిల్లా జడ్జి, శ్రీ బి. ఎన్. త్రిపాఠీ తీర్పు నిచ్చారు.

బీహార్ శాసనసభకు ఎన్నికైన శ్రీ జగన్నాథ్ ప్రసాద్ సుతంత్ర (కాం) ఎన్నిక కూడా చెల్లదని వారు తీర్పు నిచ్చారు. శ్రీ సుతంత్రకు శ్రీరాంతో ముఖాముఖి పోటీ జరిగింది. బాలెట్ పత్రాల పంపిణీ, లెక్కింపు, చెల్లనివి త్రోసివేయటంలో పక్షపాతాన్ని పాటించలేదని శ్రీ రాంకు నడిపినోట్లను తప్పగా లెక్కించారని శ్రీ త్రిపాఠీ తెలారు.

శ్రీ సుతంత్ర నేటి ఉదయమే బీహార్ శాసనసభ సభాపతి నివాసగృహంలో ప్రమాణస్వీకారం చేశారు.

కమ్యూనిస్టు, సోషలిస్టుల ఉన్నతస్థాయి చర్చలు

రాయపూర్, జూలై 13: డా. రామమనోహర్ లోహియా చేసిన కొన్ని సూచనలను పాటించటానికి భారత కమ్యూనిస్టు పార్టీ, సోషలిస్టు పార్టీల మధ్య ఉన్నత స్థాయి చర్చలు జరుగుతున్నాయని కమ్యూనిస్టు పార్టీ, చత్తీస్‌గఢ్ విభాగం కార్యదర్శి శ్రీ సుధీర్ కుమార్ ముర్జీ నేడిచట పత్రికా ప్రతినిధులకు వెల్లడి చేశారు. రానున్న సెప్టెంబరులో పార్లమెంటుకు సమర్పించనున్న పిటీషనులో డా. లోహియా ఈ సూచనలు చేశారు.

కమ్యూనిస్టుపార్టీ మరో విజ్ఞాపనపై కోటిమంది సంతకాలు పెట్టించ నున్నది. పన్నుల పెరుగుదల, నిర్బంధ డిపాజిట్లను వ్యతిరేకిస్తూ పార్లమెంటు భవనం ముందు లక్షమందితో ప్రదర్శన చేయించనున్నది. ఇందుకు కమ్యూనిస్టు పార్టీ, సోషలిస్టుపార్టీ బహుశా సహాయాన్ని అందించ వచ్చునని వారు తెల్పారు.

కమ్యూనిస్టుపార్టీ, అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు చత్తీస్‌గఢ్ ప్రాంతంలో లక్షమంది సంతకాలను సేకరిస్తుందని, ప్రదర్శనలో పాల్గొనే నిమిత్తం 100 మందిని పంపుతుందని వారు చెప్పారు.

మిల్లు యజమానుల సంఘం విజ్ఞప్తి

అహ్మదాబాదు, జూలై 13: సమకాలం ప్రాతిపదికపై దేశంలోని పరిశ్రమల వ్యవస్థీకరణ జరపాలని అహ్మదాబాదు మిల్లు యజమానుల సంఘం అశోకమెహతా మరమగ్గాల దర్యాప్తుసంఘానికి నేడు విజ్ఞప్తి చేశారు.

మిల్లు వస్త్రం, మరమగ్గాలలో తయారైన వస్త్రంపై విధించే ఎక్సైజు సుంకంలో కల తేడాను తొలగించవలసిందిగా గూడా సంఘంవారు కోరారు.

ధరలపై అదుపుకు అవసరమైతే రేషనింగు

సమ్మెలు సాగనివ్వరాదని కార్మికమంత్రుల దృఢసంకల్పం

న్యూఢిల్లీ, జూలై 15:

పారిశ్రామిక ఉత్పత్తికి ఏవిధమైన అవరోధం కలిగినా దృఢంగా వ్యవహరించాలనీ, ధరల పెరుగుదలను అరికట్టటానికి అవసరమైతే రేషనింగుసహా ఎటువంటి కంట్రోలు అయినా అమలుజరపాలనీ కేంద్ర, రాష్ట్ర కార్మికమంత్రులు అభిప్రాయపడినట్లు తెలిసింది.

కేంద్ర కార్మికమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా, భారత కార్మిక మహాసభ సందర్భంలో వచ్చిన మిగతా మంత్రులను ఇష్టాగోష్ఠి చర్చలకై సమావేశ పరిచారు. ఆ మహాసభలో జరిగిన చర్చలను దృష్టిలో పెట్టుకొనే ఈ ఇష్టాగోష్ఠి చర్చలు జరిగాయి.

వేతనాలు తగ్గిపోతూండటం, ధరలు పెరుగుతూండటం జరిగేటప్పుడు సమ్మెలు తప్పవని అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు నాయకుడు డాంగే మహాసభలో అనిఉన్నారు.

సమ్మోత్పత్తిని అవరోధించటం గానీ, సుంటువరచటంగానీ ఏ పరిస్థితులలోనూ కూడదని పారిశ్రామిక శాంతి తీర్మానంలో గల నిబంధనను మార్పు చేయాలని కూడా శ్రీ నందా అన్నారట.

డాంగే అని ఉన్నారు.

ఈ రెండింటినీ మంత్రులు ముఖ్యంగా గమనించారు. భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ తప్ప, తక్కిన కార్మిక సంఘాలూ, కొన్ని ప్రకటనా పత్రాలూ కూడా నిర్బంధ డిపాజిట్ పథకానికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నాయి. మంత్రుల సమావేశంలో ఇవన్నీ బాగా ఆలోచించి, తొలుత పేర్కొన్న అభిప్రాయాలకు వచ్చినట్లు తెలిసింది.

దేశంలో ఎక్కడ పారిశ్రామిక శాంతికి ప్రజలపైన అవరోధం కలిగినా తాము వస్తు పరిష్కారానికి కృషిచేయటానికి సిద్ధమని శ్రీ నందా అన్నారట.

వ్యవసాయ కమతాల ఏకీకరణ

రిజర్వు బ్యాంకు సమీక్ష

బొంబాయి, జూలై 12: వ్యవసాయ కమతాల ఏకీకరణ, సమస్య ఒక్క పంజాబులో తప్ప దాదాపు అన్నిరాష్ట్రాల్లోను యింకా పెద్ద సమస్యగానే ఉన్నట్లు, భారత దేశంలో కమతాల ఏకీకరణవిషయంలో సాధించిన అభివృద్ధిని గురించి రిజర్వుబ్యాంకు సమీక్ష చేస్తూ వెల్లడించింది.

వ్యవసాయ కమతాలు విస్తృతమైన పరిమాణాల్లో ఉండటం అది ముక్కలుముక్కలుగా విభజితమై చెల్లాచెదరుగా పడిఉండటం భారతదేశంలో వ్యవసాయాభివృద్ధికి పెద్ద ప్రతిబంధకాలుగా ఉన్నాయని ఈ సమీక్ష పేర్కొనది.

ఆంధ్రప్రదేశ్ కేరళలోని సులభార్ ప్రాంతము, రాజస్థాన్, మదరాస్, గుజరాత్, మహారాష్ట్ర) రాష్ట్రాల్లో అయిదు ఎకరాల కంటె తక్కువ కమతాల నిష్పత్తి, మొత్తం కమతాలసంఖ్యలో 40-69 శాతం మధ్య ఉన్నట్లు రిజర్వుబ్యాంకు సమీక్ష తెలిపింది.

మూడవప్రణాళికలో 3 కోట్ల ఎకరాలను ఏకీకరణకిందకు తీసుకురావటానికి నిర్దేశించగా ప్రణాళిక మొదటిసంవత్సరంలోనే దాదాపు 75 లక్షల ఎకరాలను ఈ కార్యక్రమం కిందికి తీసుకురావటం జరిగిందని ఈ సమీక్ష వెల్లడిచేసింది.

కొహిమా, జూలై 12: నాగ విద్రోహులను నవ్యమైన మార్గాలలో పెట్టేందుకు వీలుగా నాగ ప్రాంతంలో బహు గ్రామాలలో పెద్ద ఎత్తున ఉద్యమం ప్రారంభమైంది.

ఆసియా-ఆఫ్రికా

పత్రికారచయితల సమావేశం

జకార్తా ఇండోనేసియాకు సంబంధించిన జావాదీవియొక్క ముఖ్యపట్టణం. ఆఫ్రికా—ఆసియా దేశాలలోని పత్రికా రచయితలను జకార్తాలో సమావేశానికి ఇండోనేసియా ఆహ్వానించింది. జూన్‌నెలలో జరిగిన ఈ సమావేశం పత్రికా రచయితల సాధకబాధకాలను చర్చనీయాంశాలుగా పెట్టుకొనలేదు!

రచన:
శ్రీ రమేష్ గుప్త

మొదటినుంచీకూడ ఈ సమావేశం దూరాన్నుంచి కట్టుబాటు చెయ్యబడుతుందని అనుకొన్నదే వచ్చిన ప్రతినిధులు 220 మంది 42 దేశాలనుంచి. కాని వీళ్లందరినీ ఇండోనేసియా ప్రభుత్వం ఆయాదేశాలలో వున్న రాయబారవర్గాలద్వారా ప్రత్యేక ఆహ్వానాలమీద రప్పించినదేగాని వాళ్లస్వతంత్రంగాగాని, పత్రికాసంస్థలద్వారాగాని రప్పించలేదు సమావేశం ప్రారంభమైనప్పటినుంచీ దూరాన్నుంచి ఈ సమావేశాన్ని వడిసిన్నట్టేదేశం కమ్యూనిస్టు చైనా అని తెలిసినది.

ఈ విషయం ఎలాగు బట్టబయలైనదంటే, రష్యా, ఇండియా, దక్షిణ వియత్‌నామ్ ప్రతినిధులకు చేసిన ఆహ్వానాన్ని బట్టి. అందరికన్నా రష్యా ప్రతినిధులకే యొక్కువ పరాభవం జరిపారు. రష్యా ప్రతినిధులు లేమ ఏదో ఉండవచ్చునన్నమాటేగాని వాళ్లకు ఏ మాత్రమూ ప్రాధాన్యం ఇయ్యలేదు. చూస్తూ కూర్చోండి అని చెప్పినట్లు చేశారు.

భారత ప్రతినిధులస్థితి కూడ బాధాకరంగానే తయారైనది. జకార్తాలో ఆసియా ఆటలు పేట్టిన రోజుల నుంచీ భారతదేశం ఇండోనేసియా వైఖరికి బాధపడుతూనేవున్నది. కాని అలాగని ఇండోనేషియాతో వైరం తెచ్చుకొనడం భారతదేశానికి ఇష్టంకాదు. ఎందుకంటే ప్రస్తుతపు చైనా భారత వివాదంలో ఇండోనేసియా నాయకుడైన శ్రీ సుబాంద్రియో కొలంబో ప్రతిపాదనలను వ్యక్తపరచడంలో ప్రధానపాత్ర వహిస్తుండటంవల్ల ఈ కారణంచేతనే ఇండోనేషియా అహ్వానాన్ని త్రోసివుచ్చకుండా భారత ప్రతినిధులు సమావేశానికి హాజరైనారు. కాని అక్కడకు వెళ్లినప్పటినుంచీ రాజకీయ కారణాల వలననే వాళ్లను ఆహ్వానించినట్లునూ, అంతకన్న భారతప్రతినిధులమీద గౌరవం లేనట్లున్నూ తేలిపోయినది, మలయా ప్రతినిధివర్గం భారతదేశాన్ని సమావేశం యొక్క అధ్యక్షవర్గంలో చేర్చుకొనవలసినదిగా ప్రతిపాదించగా అధ్యక్షుడైన (ఇండోనేసియన్) డాక్టర్ జకోటో అలవుండరాదని హుకుం జారీచేశారు. అంతర్జాతీయ సమావేశాలలో భారతదేశానికి ఇటువంటి పరాభవం ఇదివరకెన్నడూ ఎక్కడా కలుగలేదు.

సమావేశంలో మొదటినుంచి చివరిదాకా భారతప్రతినిధులు మాట్లాడటానికి అవకాశం ఇచ్చారుకారు. మాట్లాడదలచినవారు అధ్యక్షుని కంటే ఆగురడేటట్లు చేతులెత్తాలి; భారత ప్రతినిధులకు కూర్చోనడానికి ఇచ్చిన చోటునుండి అధ్యక్షుని కంటపడడానికే దుస్సాధ్యంగాచేశారు. పోనీ, కంటపడకపోయినా చెయ్యి నావడుదామని భారతప్రతినిధులు తమ చోటు ముందరవున్న మైక్‌లో మాట్లాడబోతే, హఠాత్తుగాను అనిర్వచనీయంగాను మైక్ పనిచెయ్యడం మానివేసింది. తమ్మాలంగా కలిగిన నిరాశాభావాన్ని పైపైటుమాటలలోతప్ప మరోవిధంగా భారతప్రతినిధులు బహిరంగరచరదాకోకూడ, రెండుదేశాలమధ్యనున్న రాజకీయసంబంధాలు భంగిస్తాయేమో అను భయంవలన ఏమీ చేయలేక మాట్లాడక ఊరుకొనవలసి వచ్చినది.

దక్షిణవియత్నామ్ ప్రతినిధులకు ఇంతకన్నా ఎక్కువ పరాభవం జరిగింది. చైనా యిచ్చిన సంజ్ఞను అందుకొని వాళ్లను పాంపాటుపలప్వేసి వచ్చామనీ, కావున సమావేశంలో పాల్గొనడానికి వీలుకాదనీ వాళ్లకు చెప్పారు. అలాగే ఈజిప్టు ప్రతినిధివర్గానికి కూడ వాళ్లకు 'వీసా' అంటే దేశంలోనికి రావడానికి అనుమతి అందకుండా చేసి బాంగ్‌కాక్‌నుంచి వెనుకకు పంపించివేశారు.

ఇండోనేసియాలో జరిగిన ఈ సమావేశం యొక్క అంతరార్థం ఇది: కొన్నాళ్లనుంచి రగులుచున్న రష్యా—చైనా స్పర్థలను బయటకు తీసికొని రావడానికి—ఇండోనేషియా చైనాకు సహాయభూతంగా ఉండబోవటమే. ఆసియాలో ఈ స్పర్థవిషయంలో చైనదే పైచేయిగా ఉంటుందని తోస్తున్నది.

చైనాకూ భారతదేశానికి వెళ్లిన అక్టోబరులో చైనా దండెత్తిన రోజులనుండి పొత్తు తక్కువగా ఉండటం ఆఫ్రికా—ఆసియా ఖండాలలోని ఇతరదేశాల వైఖరిని మార్చుతున్నది. పెకింగ్ ఈ మధ్య భారతదేశంమీద భారత ప్రధాని నెహ్రూమీద ఇతర దేశాలలో చేస్తున్న దుష్ప్రచారంవలన నెహ్రూకూడ ఆయాదేశాలలో పూర్వం ఉన్నఖ్యాతి, పలుకుబడి చూపువాసి తగ్గుచున్నవి. ఆసియా—ఆఫ్రికా దేశాల నాయకత్వం నెహ్రూమండి తాను స్వీకరించడానికి ఇదే సమయమని అధ్యక్షుడు సుకార్నో అనుకొంటున్నట్లున్నది. పైగా భారతదేశం యుద్ధసామగ్రి విషయంలో ఇతరదేశాల సహాయం కోరడం కూడ సుకార్నోకు ఆసియా—ఆఫ్రికా నాయకత్వాన్ని లాగికొనడానికి సదుపాయంలేనిదిగా కనిపిస్తున్నది. ఈ సందర్భంలో ఈ దేశాల పత్రికా రచయితలను, రేడియో రచయితలను, సాధారణ రచయితలను తాజాచేసి ఉంచుకొనడం కొరకై ఈ సమావేశాలను ఏర్పాటు చేస్తున్నట్లు తోస్తున్నది. డాక్టర్ సుకార్నో ఈ విషయాలలో తాలా విజ్ఞుడు.

(పీటం సర్వీస్.)

జూలైనెలలో జకార్తా పట్టణంలో ఆఫ్రికా—ఆసియా పత్రికారచయితల సమావేశం ఒకటి ఏర్పాటు చేశారు. ఇది పత్రికారచయితల సమావేశం అయినప్పటికీ, పత్రికారచయితలకు సంబంధమైన విషయాలను అంతగా చర్చించకపోవడంవల్ల ఆ విషయాన్ని పత్రికలు అంతగా ప్రకటించలేదు. అసలు ఈ సమావేశానికి రాజకీయ మైన కారణాలే ఎక్కువగా వున్నాయి. ఈ సమావేశాన్ని దూరాన వున్న చైనావాళ్లు కట్టుబాటు చెయ్యడమూ, భారత ప్రతినిధులు నోరును నొక్కివెయ్యడమూ ఎలా జరిగినవో భారత ప్రతినిధులలో ఒకరైన శ్రీ గుప్త వివరీకరిస్తున్నారు.

పంజాబు రాజకీయాలు:

ముఖ్యమంత్రిపట్ల వ్యతిరేకశక్తుల సమీకరణ

పంజాబు ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్ సింగ్ కైరాన్‌కు వ్యతిరేకంగా ఉన్న కాంగ్రెసు వాదుల ప్రతినిధివర్గం గత శనివారం ప్రధాని నెహ్రూను కలుసుకున్నా, ఫలితం ఈసన్మాత్రమైనా లేదని చండీఘర్‌లోని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. సర్దార్ కైరాన్‌మీద ఆయన వ్యతిరేకులు చేస్తున్న ఆరోపణల జాబితా ప్రధానమంత్రి మనస్సును మార్పు చేయదని అంటున్నారు. అయితే ఈ ఆరోపణలు ఈవిధంగా ప్రధానమంత్రికి సమర్పించడం, తద్వారా కలిగే సంచలనానికి, వేడికి కొంత ప్రాధాన్యత ఉండగలదని భావించారు. కాని చివరకు అదికూడా కానరాకపోవడం, దాదాపు అనామకంగా అది ముగింపు కావడాన్నిబట్టి, కాంగ్రెసు చీలికదారులు ఎంతగా బలహీనస్థితిలో ఉన్నదీ తెలిసిపోతున్నది.

ఇందులోనే మరొక సంగతి కూడా పెక్కుమంది దృష్టికి రాకపోలేదు. కాంగ్రెస్ చీలికదారులలో కొంతమంది, ఈమధ్యనే అంబాలాలో జరిగిన చీలికదారుల సమావేశంలో, ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా ఆందోళనలో కూడిన ప్రచారాన్ని ఆరంభించేసినవారిలో కొందరు ప్రధానిని కలుసుకొనడానికి వెళ్లిన ప్రతినిధివర్గంలో చేరకపోవడం గమనార్హం. చీలికదారులలో ఆధ్రముఖులు మాత్రమే ఈ ప్రతినిధివర్గంలో ఉన్నారు. ప్రదేష్ కాంగ్రెసు మాజీ—అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వ్యతిరేకులలో ప్రముఖుడనదగిన సర్దార్ దర్బారాసింగ్ మాత్రం, చీలికదారుల బహిరంగ చర్యలకు కావాలని దాదాపు దూరంగా ఉండిపోతున్నాడు. అందుకు కారణం ఉంది. ఆయన కాంగ్రెసు కార్యవర్గ సభ్యుడు. కనుక ఇతరులా ఉండని ప్రయోజనం దానివల్ల ఆయనకు ఉంది. చివరకు అంబాలా సమావేశంలో కూడా ఆయన పాల్గొనలేదు. అయితే అంబాలా సమావేశానికి కీలక మవదగిన మాజీ సభాపతి సర్దార్ గుర్దయాల్‌సింగ్ ఢిల్లాన్, శ్రీ వీరేంద్ర కూడా ప్రధానమంత్రిని కలుసుకోవలసిన ప్రతినిధివర్గంలో లేకపోవడం రాజకీయ వర్గాలకు ఆశ్చర్యం కలిగిస్తున్నది.

అసలు అంబాలా సమావేశాన్ని నిరసిస్తూ ప్రధానమంత్రి పాటియాలాలోని కాంగ్రెసు కార్యకర్తకు లేఖ వ్రాయడంతోనే వాతావరణంలో కొంత మార్పు వచ్చింది. అంబాలా సమావేశంలో పాల్గొనే కాంగ్రెసు

ఇరాక్‌లో మారణ హోమం ఆపాలి

లండన్‌లో ప్రదర్శనలు

లండన్, జూలై 14 : ఇక్కడ ఉంటున్న 500 మంది ఇరాకీ, బ్రిటిష్ విద్యార్థులు, నిన్న ఇరాక్ రాయబార కార్యాలయానికి "ఇరాక్‌లో చిత్రవధలు ఆపాలి" అన్నట్టు నినాదాలు చేసుకుంటూ ఊరేగింపుగా వెళ్ళారు. "ఇరాక్ జైళ్ళలో వేలాది అమాయక ప్రజలు మృత్యుముఖంలో ఉన్నారని" తెలుపుతూ, ఒక మహజరును అందజేయడానికి వీరు వెళ్ళారు.

ఈ ప్రదర్శకులలో కొద్దిమంది బ్రిటిష్ వారు ఆఫ్రికన్‌లు ఉన్నారు "జనహత్యనుండి మాదేశాన్ని రక్షించండి. మా తల్లులను పిల్లలను కాపాడండి" అని నినాదాలు వ్రాసిన అట్టలు కూడా వీళ్ళచేతుల్లో ఉన్నాయి.

మరోవైపున ఇరాక్ ప్రభుత్వానికి అనుకూలురైన ఇక్కడి ఇరాకీ విద్యార్థిసంఘం "ఈ ప్రదర్శకులు కమ్యూనిస్టు అలోకలిసి పని చేస్తున్నారని" ఆరోపిస్తూ కరపత్రాలు పంచిపెట్టింది.

షండుగల పాటింపు

వారణాసిలో జ్యోతిష్కుల పంచాంగకర్తల సభ

వారణాసి, జూలై 13 : దేశంలోని వివిధ ప్రాంతాలలో మత సంబంధమైన పండుగలను పాటించేరోజుల విషయమై జ్యోతిష్కులు పంచాంగకర్తలమధ్య ఒకేఅభిప్రాయాన్ని తీసుకురావటానికి అఖిలభారత కాశీరాజ్ ట్రస్టు జ్యోతిష్కులు,పండితులసమావేశాన్ని ఏర్పాటుచేసింది. సమావేశము- నేటి సాయంత్రం ప్రారంభమయ్యింది. రెండురోజులు జరుగుతుంది.

సమావేశంలో ప్రముఖ జ్యోతిష్కులు, పంచాంగకర్తలు 100 మందికిపైగా పాల్గొంటున్నారు. వీరు దేశమంతటినుండీ వచ్చారు.

- సభకు కాశీ మహారాజు, శ్రీ విభూతి నారాయణసింగ్ అధ్యక్షులు.

సమావేశంలో భారతప్రభుత్వం తరపున భారత నాటికల్ అల్మనాక్ డైరెక్టర్, శ్రీ నిర్మల్ లహిరి పాల్గొంటున్నారు.

1960లో చైనాతో చర్చల వైఫల్యం: మాస్కో వెల్లడి

సోదర పార్టీలమధ్య విభేదాలను పెకింగ్ రెచ్చగొట్టడమే ముఖ్యకారణం

మాస్కో, జూలై 14 : రష్యా, చైనా కమ్యూనిస్టుపార్టీల ప్రతినిధుల ప్రథమ సమావేశము మాస్కోలో 1960 లో జరిగిందని, అయితే విభేదాలను సర్దుబాటు చేసేందుకోసం కృతనిశ్చయులు కాలేకపోయారని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ అధికార పత్రిక 'ప్రావ్దా' నిన్న వెల్లడించింది.

'ప్రావ్దా' ఇలా పేర్కొన్నది : "సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్రకమిటీ ప్రతిపాదన పై నే 1960 సమావేశము జరిగినది. 81 కమ్యూనిస్టు, వర్కర్లపార్టీల సమావేశానికి ముందు ఈ సమావేశం జరిగింది. 1960 సమావేశంలో చైనీయులకు మెజారిటీ బలం లేకుండా పోయింది. క్రింది మూడు ఘటనలు 1960 సమావేశానికి దారితీశాయి. (1) 1960 ఏప్రిల్‌లో చైనా రామేడ్‌లు "లెనినిజం వర్ధిల్లాలి" అన్న శీర్షికతో వ్యాసం పంపుటి ప్రచురించడంద్వారా ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంతో తనువిభేదాలను రచ్చకెక్కించడం ప్రారంభించారు. (2) 1960 జూన్‌లో సోదరపార్టీల నాయకులకు తెలియజెయకుండానే చైనా నాయకులు, అప్పుడు పెకింగ్‌లోనే వుండిన ప్రతినిధులసమావేశాన్ని ఏర్పాటుచేసి సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ వైఖరిని విమర్శించడం ప్రారంభించారు. (3) బుఖారెస్ట్‌లో జరిగిన కమ్యూనిస్టు పార్టీల సమావేశంలో, అప్పటివరకు కన్పించని విభేదాలనుగూర్చి చైనాకమ్యూనిస్టుపార్టీ నాయకులతో చర్చించేందుకు ప్రయత్నము జరిగింది. దురదృష్టవశాత్తు చైనాకమ్యూనిస్టు పార్టీవారికులు, సోదరభావంలో ఆస్తామన్న సహోదరుని నిర్లక్ష్యంగా చూచారు, అంతే గాకుండా తప్పదు దోరిణినే అంటిపెట్టుకొని పునుంటూ సోదరపార్టీలతో విభేదాలను విస్తరింపచేసుకున్నారు. ఆ తరువాత చైనాకమ్యూనిస్టుపార్టీతో 1960 సెప్టెంబర్‌లో మాస్కోలో సంప్రతింపులు జరిగాయి. ఈ సంప్రతింపులకు సోవియట్ కమ్యూనిస్టు పార్టీయే చొరవ తీసుకున్నది. కాని సోదర పార్టీల సహకారమునిమేందుకు చైనా కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధివర్గ నిరాకరించినందున విభేదాలను అధిగమించడం అసాధ్యమై పోయింది.

రష్యా-చైనా విభేదాలను అంతమొందించడానికి ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ గత శరదృతువులో మరోకమారు ప్రయత్నించారు. విభేదాలను కట్టిపెట్టి చైనా-రష్యా సంబంధాలలో నూతన అధ్యాయాన్ని ప్రారంభిద్దామని ప్రతిపాదిస్తూ ప్రధాని క్రుశ్చేవ్ చైనా నాయకుడు మావో-సె-టుంగ్‌కు రహస్య సందేశము పంపారు. ఈ రహస్య సందేశము లేఖ మాస్కోలోని చైనా రాయబారికి అందజెయబడినది. కాని క్రుశ్చేవ్ ప్రతిపాదనకు మావో సమాధానమే యివ్వలేదు."

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ లేఖగా పై విషయాలను ప్రావ్దాలో ప్రకటించింది

చైనామీదుగా టోక్యోకు పాక్ విమాన సర్వీసు

అమెరికా నిరసనను సరకు చేయదని వెల్లడి

కరాచీ, జూలై 13: అమెరికా ఆక్షేపణలు వెల్తుతున్నప్పటికీ పాకిస్తాన్ చైనా మీదుగా టోక్యోకు విమాన సర్వీసు నడిపే తన పథకాలతో ముందుకు సాగుతుందని ప్రభుత్వ సంస్థ పాక్ విదేశీ విమానయాన సంస్థ (పి. ఐ. ఏ.) నేడు వెల్లడి చేసింది.

ఈ సర్వీసు 1963-64 లో ప్రారంభం కాగలదని అమకుంటున్నామని డైరెక్టర్ల మండలి అధ్యక్షుడు ప్రకటించారు. ప్రయాణికుల రద్దీ ఎక్కువైనందున పి. ఐ. ఏ. ఐరోపాకు నడుపుతున్న సర్వీసులను వారానికి నాలుగునుండి అయిదింటికి పెంచనున్నదని వారు తెల్పారు.

చైనా మీదుగా టోక్యోకు నడిపే విమాన సర్వీసు విషయంలో పాకిస్తాన్ చైనా విమానాలు కరాచీ, ఢక్కామీదుగా వెళ్ళే హక్కుల నివ్వదలచింది. ఈ పథకానికి అమెరికా నిరసన తెలియజేసింది.

పి. ఐ. ఏ. కు 68,00,000 లాభాన్ని గడించిందని ప్రస్తుత ఏడాది వచ్చే లాభాలు కు 130 లక్షలు ఉంటాయని అనుకుంటున్నామని అధ్యక్షుడు తెల్పారు.

పాక్ శాసనసభ్యుడు జామీనుపై విడుదల

రావల్పిండి, జూలై 14 : నరిపొద్దు నేరాల నిబంధనల క్రిందట కొన్ని రోజులక్రితం అరెస్టు కాంచిన జాతీయ శాసనసభ సభ్యుడు, బెలూచీ సాన్స్ ప్రతినిధి, శ్రీ మీర్‌ఖైర్ బక్ష్ మజ్రీని శుక్రవారంనాడు పశ్చిమ పాకిస్తాన్ హైకోర్టు లాయరు క్వెట్టా బెంచి జామీనుపై విడుదల చేసింది.

క్వెట్టాకు సీటివి వరఫరాచేసే కార్యస్థానాన్ని సాధీనం చేసుకోవలసిందిగా వారు క్వెట్టాకు 14 మైళ్ళ దూరంలో ఉన్న ఉరక్ గ్రామవాసులను ప్రేరేపించినట్టు ఆరోపింపబడింది.

తమ అరెస్టు చట్టవిరుద్ధమని శ్రీ మజ్రీ సవాలుచేశారు.

అతి ఘనంగా వచ్చిన గ్రీసు రాజదంపతులకు బకింగ్‌హాం భవనంలో బ్రిటిష్ రాజకుటుంబంవారు సన్మానవిందు చేస్తూవుండగా లండన్ ట్రెఫాల్గర్ స్క్వేర్‌లో గ్రీసు రాజకీయ ఖైదీలు నిరసనప్రదర్శనాలు చేశారు. వారిని వారించి, అదుపులో పెట్టడానికి బ్రిటిష్ పోలీసులు కొందరు ప్రదర్శకులను కాళ్ళు, చేతులూ పట్టుకొని దూరంగా లాక్కువెళ్ళారు. —యు. పి. ఐ.]

మాస్కోతో విచ్ఛిత్తికి చైనా యత్నం

జూన్ 14 లేఖకు జవాబులో రష్యా వెల్లడి

మాస్కో, జూలై 14 :

చైనీయులు సమైక్యతయొక్క అవసరాన్ని మాటల్లో మాత్రమే గుర్తిస్తున్నారని కాని క్రియలో రష్యాతో, రష్యా కమ్యూనిస్టు పార్టీతో అన్నివిధాలుగా సంబంధాలు త్రెంచుకుంటున్నారని రష్యా ఆరోపించింది.

జూన్ 14 న చైనా కమ్యూనిస్టుపార్టీ పంపిన లేఖకు వార్తాపత్రికలో రష్యా ప్రచురించిన జవాబులో భారత్, అమెరికా, బెజిల్, ఇటలీ, బెల్జియం, ఆస్ట్రేలియాలోని కమ్యూనిస్టు పార్టీలను వ్యతిరేకిస్తూ విడిపోతున్న పెక్కు పార్టీలు వ్యతిరేకవర్గాలను లేదీస్తున్నది, సహకారం యిస్తున్నదీ చైనా కమ్యూనిస్టు పార్టీ వారుకులేనని లేఖ ఆరోపించింది.

లేఖ రష్యా శాంతియుత సహజీవన విధానాన్ని తీవ్రంగా సమర్థించింది. అది ప్రపంచ కమ్యూనిజం అభివృద్ధిబెందడానికి సహాయకారిగా ఉన్నదని పేర్కొన్నది. అణ్యస్త్ర యుద్ధాన్ని వ్యతిరేకించేవారు శాంతినికాంక్షించే వారెవరైనా రష్యా శాంతియుత సహజీవనవిధానాన్ని పెట్టుబడిదారీదేశాలలోని కార్మికులకు ఇతోధిక సహాయాన్ని ఇస్తున్నదనే విషయాన్ని అంగీకరిస్తారని లేఖ తెల్పింది. ఇది కార్మికులను రక్షించటంమాత్రమేకాదు దేశదేశాలు, ఖండఖండాలు సర్వనాశనంకాకుండా కాపాడటమేనని లేఖ తెలియజేసింది.

సోషలిస్టు విప్లవ విజయానికి శాంతియుత పోరాటాన్ని సాగించే అవకాశాన్ని చైనా కామ్రేడులు త్రోసివుచ్చుతున్నారని లేఖ ఆరోపించింది.

భారత్‌కు యుగోస్లావియా ఆయుధసామగ్రి సరఫరా

ఒప్పందం కుదిరినట్లు రాయబారి వెల్లడి

హైదరాబాద్, జూలై 14: ఆయుధ సామగ్రి సరఫరా విషయంలో భారతదేశము తమ దేశము ఒక ఒప్పందమునకు వచ్చినట్లు యుగోస్లేవియా ఫెడరల్ రిపబ్లిక్ రాయబారి డాక్టర్ రాడివాజ్ వుసిలిక్ నిన్న సాయంత్రం ఇక్కడ వెల్లడించారు.

ఢిల్లీకి బయలుదేరి వెళ్ళేముందు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈ సహాయం త్వరితగతిన సమకూర్చే ప్రత్యేక పద్ధతి ద్వారా జరుగుతుందని చైనా దురాక్రమణ జరిగి నప్పుడు ఈ ఒప్పందము జరిగిందని యుగోస్లేవియా రాయబారి చెప్పారు.

చైనా, యుగోస్లేవియా మధ్య సంబంధాలను గూర్చి ప్రస్తావించి ప్రస్తుతము సరిగా లేవని, యుగోస్లేవియా ప్రభుత్వ విధానాలను చైనావారు విమర్శించని రోజువుండడం లేదని ఆరోపణ అన్నారు, తమ దేశలాంటి సోషలిస్టు దేశం అనుసరిస్తున్న పట్టు విడుపు విధానములు చైనాకు గిట్టడం లేదని చెప్పారు.

"భారతదేశం ఒకప్పుడు చైనాతో అతి స్నేహంగా వుంది. సమితిలో చైనాకు చోటు కోసము యత్నించింది కూడా ఇటీవలనే నేను ఇక్కడికి వచ్చాను. ఈ దేశంగూర్చి తెలుసుకొనుటకు యత్నిస్తున్నాను. దక్షిణభారత్‌లో పర్యటించాలనుకుంటున్నాను. గ్రామాలను, నాగార్జునసాగర్ ప్రాజక్టును చూడవలసిందిగా ముఖ్యమంత్రి ఆహ్వానించారు. మరల హైదరాబాద్ వచ్చే అవకాశము వుంది" అని యుగోస్లేవియా రాయబారి చెప్పారు.

డాక్టర్ వుదాలిక్ నేడు వలార్‌జంగ్ ప్రదర్శనశాల, చేతిపరిశ్రమల కేంద్రాలను సందర్శించారు. కొన్ని బ్రిడిసామానులనుకొన్నారు.

భారతదేశాన్ని, యుగోస్లావియా రాయబారి, సామ్యవాదసరళి సమాజస్థాపన లక్ష్యం గలిగిన వర్ధమాన ప్రజాస్వామ్యంగా వర్ణించి ప్రస్తుతయి ఎన్నిసమస్యలువున్నా భారతదేశ భవిష్యత్‌గూర్చి తమ కెల్లాంటి అనుమానం లేదని అన్నారు.

ప్రొఫెసర్ మహలానొబిస్ ద్వారా తనకు భారతదేశం అంటే అభిమానము ఏర్పడిందని, ఒకేరకమైన చరిత్ర పోరాటం గలిగిన యుగోస్లేవియా, భారత్‌లకు సేవచేసే నిమిత్తము వచ్చినట్లు డాక్టర్ ఉదాలిక్ చెప్పారు. రాజకీయవిధానము భిన్నమైనా సహకరించి పని చేయడం అవసరం అన్నారు.

యుగోస్లేవియా, భారత్‌లమధ్య వ్యాపారమువృద్ధి అవుతోందని పొగాకు, వేరుశనగ నూనె, మొదలైనవానిని తరుదేశము దిగుమతి చేసుకుంటోందన్నారు.

తాము హిందీ నేర్చుకోవడము ప్రారంభించినట్లు తమ భాషలో వెల్లడించారు. మార్షల్ టిటో మరొకపారి భారతదేశమును సందర్శించవచ్చని సూచించారు.

మొన్న ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులు, అధ్యాపకుల సభలో మాట్లాడుతూ భారతదేశం, యుగోస్లేవియా లక్ష్యాలకు సామ్యం వుందని, తటస్థవాదము, శాంతియుత సహజీవన సిద్ధాంతాలను ప్రతిపాదించిందీ, నిలబెట్టుతున్నదీ భారతదేశం, యుగోస్లేవియాలేనని డాక్టర్ ఉదాలిక్ చెప్పారు. ప్రజాస్వామ్య మార్గాలలో సోషలిజం స్థాపనకు యుగోస్లేవియా కృషిచేస్తున్నదని చెప్పారు.

కార్మికులచే స్వయం నిర్వహణ పరిశ్రమలలో కార్మికుల ప్రత్యక్ష ప్రమేయానికి దారి తీసిందన్నారు. ఆర్థిక స్థితి అభివృద్ధి అయి రెండు దశాబ్దాలలో పుల్పత్తి అయి రెట్లు పెరిగిందని చెప్పారు.

ఏప్రిల్‌లో అమల్లోకి వచ్చిన తమ దేశ రాజ్యాంగములో ఆదాయాలను సమం చేసే అధికారం అత్యంత ప్రధానమైందని, వ్యక్తిగత ఆదాయం, వ్యక్తిగత కృషినిని బట్టి ఉండాలనీ తమ రాజ్యాంగము నిర్దేశిస్తోందని డాక్టర్ ఉదాలిక్ అన్నారు.

డాక్టర్ వి. వి. రామనాథన్ వందన సమర్పణ చేశారు.

4½ కోట్ల డాలర్ల సహాయం

బ్రిటన్, అమెరికాల పథకం వివరం

న్యూఢిల్లీ, జూలై 14 : వైమానికరక్షణ నందర్భంగా జరిగే విన్యాసాలు, ప్రదర్శనలు ముమ్మరమవికాక భారత్‌కు బ్రిటన్ 150 లక్షల డాలర్లమేరకు, అమెరికా 300 లక్షల డాలర్లమేరకు సైనికసహాయం చెయ్యదలచినట్లు తెలుస్తున్నది.

వర్షత్రతిశీతలవుండే ఆరు డివిజన్‌ల సైన్యానికి బ్రిటన్ ఆయుధాలూ, విడిభాగాలు యిస్తుంది. కాగా భారత్ చైనామానికదళానికి మందుగుండు కూడా సమకూర్చుతుంది. ఆటోమాటిక్ రైఫిల్సు భారతదళాలకు యిచ్చేందుకు బ్రిటన్‌లో కొత్తగా ఉత్పత్తి ప్రారంభమైంది.

భారతదేశంలో వ్యక్తిస్వామికరంగంలో మిలిటరీ స్టోర్స్ ఉత్పత్తి వృద్ధిచెయ్యాలని బ్రిటిష్, అమెరికన్ ప్రతినిధులు అభిప్రాయపడుతున్నారు. మరికొందరు విదేశీప్రతినిధులు రాగానే ఈ కార్యక్రమం పరిశీలనకుతీసుకొంటున్నారు.

అమెరికన్ జెట్ విమానాల స్క్వాడ్రన్‌తో భారత్‌లో విన్యాసాలు, భారతీయులకు శిక్షణ అక్టోబర్‌లో ప్రారంభంకావచ్చునని తెలుస్తున్నది.

పాశ్చాత్యరాజ్యాలతో వైమానిక రక్షణ ఒడంబడిక మాస్కోనుంచి ఆయుధాల కొనుగోలుకు వీలిధంగానూ అభ్యంతరకరం కాదని విశదమైనది.

ప్రభుత్వరంగంలో బొకారో ఉక్కుఫ్యాక్టరీ

గాల్‌బ్రెత్ సమర్థన

కొలంబో, జూలై 13 : భారత్‌లోని బొకారో ఉక్కు కర్మాగారం చాలా పెద్ద ప్రాజెక్టు అని ఇంతటిపెద్ద ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వరంగం పునికిపుచ్చుకపోతే పనిజరగదని శ్రీ గాల్‌బ్రెయిత్ నేడిచట నొక్కి వక్కాణించారు.

ప్రపంచ వ్యవహారాల సింహాళ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటైన సమావేశంలో 'అభివృద్ధి ప్రణాళిక, ఆవరణ' అనే విషయంపై వారు ప్రసంగించారు. ఆ సందర్భంలో వారు అభివృద్ధి చెందుతున్న రాజ్యాలలో ప్రభుత్వాలు నిర్వహించవలసిన పాత్రనుగూర్చి ప్రస్తావించారు.

అభివృద్ధిచెందిన రాజ్యాలలో మార్కెట్‌సోక్ విమానాల అభివృద్ధి, వ్యోమయాత్రలు, ఉపగ్రహాల ప్రయోగం మున్నగునాటికి సంబంధించిన కార్యక్రమాలను ప్రభుత్వమే సహాయంతో పూనుకుంటుందని వారు తెల్పారు కాని భారత్‌లో ఉక్కుపరిశ్రమ. భారీ ఇంజనీరింగు పరిశ్రమ కనీసం వాణిజ్యపరిశ్రమను అభివృద్ధి పరచాలన్నా అది పాపానంతో చేయవలసిన ముందడుగని అందుకు ప్రభుత్వం పూనికి వహించవలసి యున్నదని వారన్నారు,

రాజధాని వార్తలు

ఇంజనీరింగులో మూడేళ్ల కోర్సులు

వివరాల ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 14: 1963-64 విద్యాసంవత్సరంనుండి ఉస్మానియా విశ్వవిద్యాలయ ఇంజనీరింగు కాలేజీలో, సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్, టెలి కమ్యూనికేషను ఇంజనీరింగుల్లో మూడేళ్ల కోర్సులను నిర్వహిస్తుంది. ఈ కోర్సుల్లో చేరదలచిన అభ్యర్థులకు వారివారిన అర్హతలు లెక్కలు, సైన్సు, కెమిస్ట్రీ మిక్కిలి కాంశాలుగా ఉస్మానియా విశ్వవిద్యాలయం బి. ఎస్‌సి లేక దానికి సరిసమానమైనదిగా గుర్తించబడిన డిగ్రీని కాని కలిగివుండాలి. అప్పనల్ గ్రూపులో 50 శాతంకన్నా తక్కువ మార్కులు వచ్చివుండరాదు.

షెడ్యూల్డ్ కులాలు తెగలకు చెందిన అభ్యర్థులకు బి ఎస్.సి లో అప్పనల్ గ్రూపులో 48 శాతంకన్నా తక్కువ మార్కులు వచ్చివుండరాదు.

మొదటి సంవత్సరంలో చేరదలచినవారు తమ దరఖాస్తు పత్రాలను జూలై 27, 1963 దాటకుండా చీఫ్ ప్రిన్సిపల్, విశ్వవిద్యాలయ ఇంజనీరింగు కళాశాల: ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్-71 ఆంధ్రప్రదేశ్‌కు పంపాలి.

మొత్తం 100 సీట్లు ఉన్నాయి. ఇందులో 5 ఇతర రాష్ట్రాలవారికి యిస్తారు. మిగతా 95 సీట్లు విషయంలో ఇంజనీరింగు కళాశాలలో ప్రవేశానికి అవసరమైన మామూలునిబంధనలు వర్తిస్తాయి.

హైదరాబాదులో స్వల్ప ఆదాయవర్గాల వాడ

ఈ 22 న ప్రధానిచే ప్రారంభోత్సవం

(ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు జులై 14: యాదగిరి హుస్సేనికుంటవద్ద నగరపాలక సంఘం నిర్మించిన స్వల్పాదాయ వర్గాలవారి వాడకు ఈ 22వ తేదీ సాయంత్రం గం 5 లకు ప్రధాని శ్రీ నెహ్రూ ప్రారంభోత్సవం జరుపుతారు.

మురికివాడల నిర్మూలన పథకం క్రింద నిర్మించిన ఈ వాడకు కొన్నిమాసాల క్రితం రాష్ట్ర ముఖ్యమంత్రి శంకుస్థాపన జరిపిన విషయం తెలిసిందే.

సికింద్రాబాదులోని వాలాపేటగార్డెన్స్‌లో నిర్మించమన్న యాచకుల మందిరానికి శ్రీమతి కుముదినీదేవి ఈ 18 వ తేదీన శంకుస్థాపన జరుపుతారు.

ఈ సందర్భంలో జరిగే సభకు స్థానిక స్వపరిపాలన శాఖ మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య అధ్యక్షత వహిస్తారు.

అంబర్‌పేటలో నిరాశ్రయుల వాడ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 14 : హైదరాబాదు కార్పరేషను స్థానీయసంస్థ జూలై 12 వ తేదీన శ్రీ బనారసీలాల్ గుప్తా అధ్యక్షతను సమావేశమై అంబర్‌పేటలోని 16 ఎకరాల భూమిని కొనితే వ్యవహారాలను పరిశీలించింది. క్రిందిటేడు మూసీ పరిసరదల్లో నిరాశ్రయులైన కుటుంబాలకు అచట సమూనా గుడిసెలను వేయిస్తారు.

మేయర్ వరద సంక్షేమనిధికి వసూలు చేసిన రు 87,000 లతో ఈ భూమిని కొన్నారు.

ఈ వాడకు శంకుస్థాపన చేయవలసిందిగా రాష్ట్రపతిని కోరారు.

భావ సమైక్యతా ప్రచార కృషి

హైదరాబాదులో హిందీ నాటకాల ప్రదర్శనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 14 —కేంద్ర ప్రభుత్వ రక్షణ, సమాచారశాఖ తాలూకు సంగీత, నాటక విభాగానికి చెందిన కేంద్ర నాటక సమాజందాలు జాతి సమైక్యత, భావ సమైక్యతల ఉద్దేశించిన ఇతివృత్తాలు గల హిందీ నాటకాలను ఈ 20 వ తేదీ నుంచి పది రోజులపాటు ఇక్కడ గాంధీ భవనంలో ప్రదర్శిస్తారు.

పేరు పొందిన నాటకాలలో "కోహినూర్ ఆకా-అమీరా", "ధర్మశాల", "దాంపోపాల్" మొదలైనవి ఉంటాయి.

కేంద్ర ప్రభుత్వం తాలూకు సంచార ప్రదర్శక ప్రాంతీయ ప్రచార శాఖాధికారి (82, సైఫాబాద్, హైదరాబాదు) వద్ద నుంచి టిక్కెట్లు పొందవచ్చు.

దొంగసారా అమ్మకం ప్రాంతాలపై దాడి

40 మంది అరెస్టు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 14; జంట నగరాలలో దొంగసారా అమ్మకం జరుగుతున్న పెక్కు రహస్య ప్రాంతాలపై నిన్నరాత్రి పట్టణ పోలీసులు దాడిజరిపి 40 మందిని అరెస్టు చేశారు. వారిని జామీనుపై విడుదల చేశారు.

జూదగృహాలపై దాడి

నిన్న అర్ధరాత్రి దాటిన తర్వాత డిప్యూటీ కమిషనరు, శ్రీ వి. పాన్నయ్య పర్యవేక్షణలో ఒక ప్రత్యేక పోలీసుబృందం రాంగోపాల్ పేట (సికింద్రాబాదు)లోని గుజరాతీ రిక్రియేషన్ క్లబ్‌పై దాడిజరిపింది. క్లబ్ జూదగృహంగా నడుపబడుతున్నదని పోలీసులు తెల్పారు. క్లబ్ కార్యదర్శి శ్రీ తట్టి శీలాజీని మరో నలుగురిని అరెస్టుచేశారు.

క్లబ్‌లో పేకాట జోరుగా సాగుతున్నప్పుడు పోలీసులు ఆకస్మిక దాడిజరిపారు. రు 206 నగదు, పేకముక్కలను స్వాధీనం చేసుకున్నారు.

తర్వాత పోలీసులు పనత్‌నగర్, అప్జల్‌గంజ్, చర్మినార్ ప్రాంతాలలోని జూద గృహాలపై దాడిజరిపారు. 37 మందిని అరెస్టు చేశారు. నగదును స్వాధీనం చేసుకున్నారు.

మధ్యప్రాచ్య రైల్వే మండలం ప్రతిపాదన

మజ్దూర్ సంఘంహర్షం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 14: రైల్వేశాఖ మధ్య ప్రాచ్య మండలం ఏర్పాటు చెయ్యాలని తలపెట్టినందుకు హర్షం వెల్లడి మజ్దూర్ జాతీయ రైల్వే మజ్దూర్ సంఘం అధ్యాన్న గత గురువారంనాడు ఇక్కడ జరిగిన కార్యకర్తల సమావేశం ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

ఈ సందర్భంలో రైల్వేశాఖతో సంపూర్ణంగా సహకరించాలని కూడా సమావేశం నిశ్చయించింది.

1960 జూలైలో జరిగిన సమ్మె పరితంగా ఉద్యోగాలనుంచి తొలగించబడిన 24 మంది ఉద్యోగులకు తిరిగి ఉద్యోగాలు ఇవ్వాలనీ, వర్క్‌షాప్‌లలోనూ, తదితర సంస్థలలోనూ పనిచేస్తున్న సిబ్బంది సందర్శనీ అప్‌గ్రేడ్ చెయ్యాలనీ సమావేశంఅధికారులకు విజ్ఞప్తి చేసింది

శ్రీయుతులు జి. మల్లికార్జునరావు, వై. బి. సీతారామ్, ఆర్. హనుమంతరావు ప్రసంగించారు.

పాఠశాలలో విజ్ఞాన శాస్త్రబోధన లోపభూయిష్టం

శ్రీ కబీర్ హెచ్చరిక: పారిశ్రామికుల సహకారానికి కేంద్రమంత్రి విజ్ఞప్తి

బొంబాయి, జూలై 13 : దేశంలోని ప్రాథమిక, సెకండరీ పాఠశాలల్లో శాస్త్ర విద్యాభ్యాసం లోప భూయిష్టంగా ఉన్నదని దీనిని సవరించటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని కేంద్ర శాస్త్ర పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి ప్రొ. హుమయూన్ కబీర్ నేడిక్కడ వెల్లడి చేశారు.

ప్రస్తుత విద్యావిధానం క్రింద కొన్ని రాష్ట్రాలలో విద్యార్థులు 5 భాషలవరకు నేర్చుకోవలసి వుంటున్నది కావున విజ్ఞానశాస్త్రాన్ని ఎక్కువగా నేర్పటం సాధ్యం కావటంలేదని వారన్నారు. అఖిలభారత పారిశ్రామికుల సంస్థ మొదటి మూడు నెలల సమావేశానికి వారు ప్రారంభోత్సవం కావించారు.

విజ్ఞానశాస్త్రం త్వరితగతిని అభివృద్ధి చెందుతున్నది. అందువల్ల ప్రస్తుత పాఠ్యపుస్తకాలనుండి పాత అభిప్రాయాలను తొలగించి కొత్త విషయాలను చేర్చాలని వారు కోరారు. వివిధ శాస్త్రాలలో పాఠ్యపుస్తకాలను తయారు కావించటంలో పారిశ్రామిక సంస్థలు సహకరించాలని పారిశ్రామికవేత్తలు శాస్త్ర విద్యాభివృద్ధిలో ఆసక్తి చూపించినందునే అగ్రరాజ్యాలలో విజ్ఞాన శాస్త్రం భాగా అభివృద్ధి చెందినదని వారు విన్నవించారు.

జాతీయ పరిశోధనశాలలు, విశ్వవిద్యాలయాల్లో శాస్త్ర పరిశోధన చురుగ్గా నాగటానికి పరిశ్రమలు సహకరించాలని వారు కోరారు. పరిశ్రమల్లో కొత్తవారికి శిక్షణ అందించే విషయంలో కూడా వారు పరిశ్రమల సహకారాన్ని కోరారు,

శాస్త్ర విద్యా ప్రమాణాన్ని పెంచటానికి వింతో అవకాశమున్నదని కాని ఆ మార్పును తీసుకుని రావటానికి తగినంతమంది ఉపాధ్యాయులు తయారు చేయటం అవసరమని అందువల్ల మరో తరం వాటికిగాని ఇది సాధ్యంకాదని వారు తెల్పారు.

ఉపాధ్యాయులుకొరవడి యున్నప్పటికీదేశంలో శాస్త్రవిద్యాభ్యాసం త్వరితగతిని అభివృద్ధి చెందిందని వారు తెల్పారు. ఇంజనీరింగు కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య 1958 లో 6000 ఉండేది. అది ఈ ఏడాదికి 18,000 లకు పెరిగింది. పాలిటెక్నిక్‌ల్లో విద్యార్థుల సంఖ్య 10,000 నుండి 33,000 లకు పెరిగింది.

పరిశ్రమలు కొత్తవారిని చేర్చుకుని వారికి శిక్షణ యివ్వాలి. వేరొకవంక కొంతమందిని వ్యవస్థీకృతపరిచి పరిశోధనా సంస్థలకు పంపాలి. పరిశ్రమలుసైతం పరిశోధనా ప్రయోగశాలల బృందాలను స్వీకరించాలి. ఈ విధంగాచేస్తే పరిశ్రమల్లో, ప్రయోగశాలల్లో శాస్త్రజ్ఞుల కొరతకొంతవరకు తగ్గుతుందని శ్రీ కబీర్ సూచించారు.

ప్రారంభంలో సంస్థ అధ్యక్షుడు శ్రీ ప్రభు వి. మెహతా మాట్లాడుతూ సాంకేతిక విద్యాభివృద్ధికి త్రిముఖ ప్రణాళికలో కేటాయించిన మొత్తాన్ని బాగా పెంచాలని సూచించారు.

పారిశ్రామికుల విజ్ఞప్తి

పరిశ్రమకు నిమ్మనిధులు లభ్యమయ్యేట్లు చూడాలని నిధులు పెట్టుబడి ఆర్థిక విధానాలను పునరుజ్జీవింప చేయటానికి తగుచర్యలు తీసుకోవాలని అఖిలభారత పారిశ్రామికులసంస్థ కేంద్రప్రభుత్వం నేడు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసింది.

సంస్థ సమావేశం నేడు తీర్మానాన్ని చేసింది. ఆర్థిక పరిస్థితి అసంతృప్తికరంగా ఉండటానికి ప్రభుత్వం అనుసరిస్తున్న అనేకవిధానాలు కారణమని తీర్మానం తెల్పింది అందుకు విచారణోపాయాలుగా సమావేశం దేశాభివృద్ధి, రక్షణ కార్యక్రమాలలో ప్రయివేటు రంగానికి ఎక్కువ అవకాశం యివ్వటం వన్నుల పునఃపరిశీలన, ప్రయివేటుపెట్టుబడిపెట్టుట, ప్రభుత్వ ఋణసంస్థల జీవితకాలమానం ఉదారషరతులపై నిధుల విస్తరణ మున్నగు చర్యలను సూచించింది.

కృష్ణాజిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు

మరుపిళ్లచిట్టిచే పదవీ స్వీకరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, జూలై 14 : విజయవాడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ మరుపిళ్ళ చిట్టి నిన్న సాయంత్రము కృష్ణాజిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా పదవీ స్వీకరణచేశారు.

ఈజిల్లా కాంగ్రెస్ వ్యవహారాలపై అఖిలభారత కాంగ్రెస్ ప్రతినిధి శ్రీ భర్గవా ఇటీవల ఇచ్చిన నివేదిక ననుసరించి శ్రీ చిట్టిని అధ్యక్షుడని స్వీకరించవలసిందిగా అధిష్టాన వర్గము ఆదేశించినట్లు తెలుస్తున్నది. శ్రీ చిట్టి జిల్లాలో వృద్ధకాంగ్రెస్ నాయకులలో ఒకరు. జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కూడా అధ్యక్షపదవికి మంత్రి శ్రీ యు. ఆర్. అప్పారావు రాజీనామా ఇవ్వడమువల్ల ఈఖాళీ ఏర్పడింది.

జిల్లా కాంగ్రెస్‌పై వచ్చిన

రాష్ట్ర వార్తలు

కాకినాడలో తపాలా మహోత్సవం

నాల్గవతరగతి సిబ్బంది సంఘంవారి విజ్ఞప్తి

(స్వకీయ విలేఖరి)

కాకినాడ, జూలై 9: ఆంధ్ర సర్కిల్ పోస్టుమాస్టరు జనరల్ ఖ్యాతియు ఉద్యోగ సంబంధులలో అభివృద్ధికి పోస్టల్ ఉద్యోగుల 4వ తరగతి సిబ్బందిసంఘపు అధ్యక్షులు తూర్పుగోదావరి ప్రాంతి కార్యదర్శి ము ఉద్యోగుల తమ అనేక సమస్యలనుగురించి సదుపాయాలపుగు లిఖితపూర్వకంగా విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు.

నగరము విశేషముగా పెరుగుతూ, సర్వాంస్థులూ, వ్యాపారస్థులూ పెరుగుతూ స్థానికంగా పనిచేయడుతూన్నందున, 4వ తరగతి సిబ్బంది, పోస్టుమాస్టర్లకు ఉపకరిస్తూ పోస్టల్ పనులు కల్పించవలసినదిగానూ, పారితోషికాలు దుబ్బులూ, పోస్టల్ సిబ్బందికి, గత 1½ సంవత్సరాలనుంచి సక్రమంగా యివ్వవలసినవి. ఈ విషయమై తక్షణం చర్య తీసుకోవలసిందనీ, నూతనంగా నిర్మించబడిన హెడ్‌పోస్టాఫీసులో, పోస్టుమెన్‌లకు విశ్రాంతిభాగము కేటాయించుచేయవలసిందనీ, సైకిళ్లు ఎంపెన్సులు యివ్వవలసిందనీ విజ్ఞప్తిపత్రంలో కోరారు. కాకినాడ టవున్ రైల్వేస్టేషనువద్ద మెయిల్ తపాలా పనులు తీసుకొనువచ్చుటకు, స్థానిక పోస్టు మాస్టరు, క్లాసు (4) సిబ్బంది లో ఒక్కనిని నియమిస్తూ పనిచేయిస్తూ ఇంకొకరి అవసరాన్ని గుర్తించటంలేదని ఈపత్రంలో తెలియజేస్తూ మెయిల్ తపాలా సంచులు రైల్వేస్టేషను నుంచి పోస్టాఫీసుకు తెచ్చుటకు కనీసం ఇద్దరినైనా, నియమించుచేయవలసిందిగా ఉత్తరువు లిమ్మువనని ఈపత్రంలో కోరారు.

అఖిలభారత పోస్టల్‌శాఖ (II) ఉద్యోగుల సంఘ కాకినాడబ్రాంచి 6వ వార్షికోత్సవము ఈనెల 7వ తేదీన శ్రీ యం. ఆర్. ప్రసాద్ అధ్యక్షతను జరిగింది. ఆంధ్ర సర్కిల్ యూనియన్ ఉపాధ్యక్షుడు శ్రీ పి. హెచ్. వి సుబ్రహ్మణ్యం ప్రారంభోత్సవం చేశారు. చర్చల అనంతరం నూతన కార్యవర్గపు ఎన్నిక జరిగింది. శ్రీ యం. ఆర్. ప్రసాద్ అధ్యక్షుడుగనూ శ్రీ జి. జె. వి. ఆంజనేయమూర్తి కార్యదర్శిగను ఎన్నుకోబడిరి.

సేవా సహకారభావం అలవర్చుకోవాలి

పంచాయతీ ఆఫీసర్లకు డా॥రామ్. కె. వేపా ఉద్బోధ

కాకినాడ, జూలై 10: పంచాయతీ అధ్యక్షులు సక్రమంగా వ్యవహరించేట్లుగా వారికి పంచాయతీ ఆఫీసర్లు సలహాలు యిస్తుండాలనీ, పంచాయతీ పరిపాలన సాఫీగా నడచేందుకు దోహదకారులుగా వుండాలనీ జిల్లా కలెక్టరు డా॥ రామ్ కె. వేపా ఉద్బోధించారు.

తూర్పుగోదావరిజిల్లా కలెక్టరు కార్యాలయంలో గత మంగళవారం జరిగిన పంచాయతీ ఆఫీసర్ల సమావేశంలో మాట్లాడుతూ, పంచాయతీల ఆదాయవనర్లను వృద్ధి చేసుకోవలసిన అవశ్యకతను డా॥ రామ్. కె. వేపా నొక్కివక్కాణించారు. మన్నులు నూటికి నూరుపాళ్లు వసూలుచేయడంలో పంచాయతీ ఆఫీసర్లు పంచాయతీలకు తోడ్పడాలనీ, పంచాయతీ పరిపాలనా నిర్వహణ విషయంలో సేవా సహకార భావాన్ని అలవర్చుకోవాలని ఆయన కోరారు. పూర్తిగా మన్నులు వసూలుచేసిన అధికార్లను అభినందించారు.

ఈ సమావేశానికి జిల్లాలోని డిప్యూటీ ఆఫీసర్లు, నిర్వహణాధికారులు (పంచాయతీల) డివిజను పంచాయతీ ఆఫీసరు హాజరయినారు. (స్వ. వి.)

అక్రమంగా వేసిన గుడిసెల తొలగింపు

గుంటూరు జూలై 15: పాతగుంటూరులో జేరాలయ స్థలంలో అక్రమంగా వేసుకున్న 600 గుడిసెలను పోలీసులు ఇటీవల తీసివేశారు. (స్వ. వి.)

బస్సు రేట్లు హెచ్చింపు

నూజివీడు సమితి వ్యతిరేకత

నూజివీడు, జూలై 13: ఆర్. టి. సి. బస్సు రేట్లు పెంచడమును వ్యతిరేకిస్తూ, బస్సుల రేట్లతోనే బస్సులను నడిపించరాదని కోరుతూ నూజివీడు పంచాయతీసమితి తీర్మానించింది.

శ్రీ మాదల వేంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన పై సమితి సర్వసభ్య సమావేశము—సీమంటు కోటాను నేరుగా పంచాయతీ సమితులకు ఇవ్వవలసిందిగానూ, పంచాయతీ సంపదనీ సమితులకు అప్పగించవలసిందిగానూ, నూజివీడు పంచాయతీ దశను 31-3-64 వరకు పొడిగించవలసిందిగానూ, చిన్నపట్టి పనులకు టేబాయింపులు పెంచవలసిందిగనూ కోరుతూ తీర్మానించింది. నూజివీడునుండి నేరుగా ఖమ్మం పెట్టు, హైదరాబాద్, భద్రాచలంలకు బస్సుల నడపాలని, ఏలూరు- బందరు- ఆగిరిపల్లి, నూజివీడు — జగిరిల్లి బస్సులు నడపాలని కోరుతూ మరొక తీర్మానము చేసింది.

శ్రీ జి. సి. హెచ్. రాధాకృష్ణ (బి. డి. ఓ.) నందన నమర్పణచేశారు.

గుంటూరుకు సెప్టిక్ టాంకు పాయిఖానాలు

పాకీవారికి పనిముట్లు: రు 70 వేలు మంజూరు

గుంటూరు, జూలై 10: మలమూత్రాలను చేతితో తగలకుండా తీసివేయడానికి తగిన పనిముట్లను పాకీపనివారికి కొనిచ్చేందుకు, పట్టణములో 7 సెప్టిక్ టాంకు పాయిఖానాలను నిర్మించేందుకు తద్వారా ప్రజారోగ్యం కాపాడేందుకునూ గుంటూరు పురపాలక సంఘానికి ప్రభుత్వం రు 70 వేలు మంజూరు చేసింది.

శ్రీ మల్లాని నవేదిక ఫలితంగా ఈ పథకాన్ని అమలు పరచటానికి భారత ప్రభుత్వం కొన్ని పురపాలక సంఘాలను మాత్రమే నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్‌లోని పెద్దమున్సిపాల్టీలలో ఆంధ్ర ప్రాంతానికి ఒక్క గుంటూరు పట్టణాన్ని మాత్రమే ఈ పథకం అమలుకు నిర్ణయించారు. ఒక్కొక్క సెప్టిక్ టాంకు పాయిఖానా నిర్మాణానికి రు 8500 ఖర్చు పెడుతారు. పట్టణములో మలమూత్రాలు తీసివేసే పాకీ పనివారు 200 మంది. (స్వ. వి.)

గుంటూరు పురపాలక కమిషనర్‌కు వీడ్కోలు

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, జూలై 5: గుంటూరు పురపాలక సంఘం కమిషనర్, స్పెషల్ ఆఫీసరు శ్రీ బి. సూర్యనారాయణరావు జూన్ 30వ తేదీన పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంలో పట్టణంలోని పెక్కు ప్రజా సంస్థలు వారిని సమ్మానించి ఘనంగా వీడ్కోలు ఇచ్చాయి.

టౌను కాంగ్రెసు కమిటీ ఆధ్యర్యాన శ్రీ బావూజీ హైస్కూలులో శ్రీ చేబ్రోలు హనుమయ్య (ఎం. ఎల్.) అధ్యక్షతను సమావేశం జరిగింది. పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కొత్త వెంకటేశ్వర్లు స్వాగతం చెప్పారు. శ్రీయుతులు తమ్మారంగారెడ్డి, తెల్లాకుల జాలయ్య, రాచపూడి సుబ్బారావు, చావలి సూర్యనారాయణ, వై. తిరుపతయ్య, కట్టా నరసింహారావు, డిప్యూటీ కమీషనర్ శ్రీ కె. సత్యనారాయణ ప్రభృతులు శ్రీ సూర్యనారాయణరావుగారు గుంటూరు పట్టణం అభివృద్ధికి చేసిన కృషిని ప్రశంసించారు. పురపాలక సంఘ కార్యాలయంలో పురపాలక ఉద్యోగులు-సిబ్బంది సంయుక్తంగా అల్పాహారవిందు చేశారు. ఇంజనీరు శ్రీ వ్యాఘ్రేశ్వరుడు అధ్యక్షత వహించారు. డిప్యూటీ డైరెక్టరు శ్రీ వాసుదేవరావుగారు ప్రత్యేకంగా హాజరైనారు. శ్రీ జలగం రామారావు స్మారక మునిసిపల్ గిరల్స్ హైస్కూలులో పుర ప్రముఖుల అతిథి బృందంవారు శ్రీ తనుగుంట్ల వెంకటరావు అధ్యక్షతను సన్మాన చేశారు.

క్షేత్రయ్య త్రిశత వర్షవర్ధంతి

మొవ్వగ్రామంలో ఏర్పాట్లు

కూచిపూడి, జూలై 8: క్షేత్రయ్య వర్ధంతి కృష్ణాష్టమి (అగస్టు 12) నాడు జరుగుతుంది. ఆంధ్ర ప్రదేశ్ సంగీత నాటక అకాడమీ సహాయంతో కూచిపూడి సిద్ధేంద్రకళాక్షేత్రయవారు మొవ్వగ్రామంలో (కృష్ణాజిల్లా దివి తాలూకా) క్షేత్రయ్య త్రిశతాబ్దివర్ధంతి జరుగనున్నదని కళాక్షేత్రం కార్యదర్శి శ్రీ బందాకనకలింగేశ్వరరావుగారు ఒక ప్రకటనచేశారు. ఆ రోజున మొవ్వలో ప్రభాతసేవ, గోపాలస్వామి సహస్రనామపూజ, ఎనుగు అంబారీపై క్షేత్రయ్యపటం ఊరేగింపు, ఫాయంకాలం మహాసభ, మొవ్వగోపాల పదముల పాటకచేరీ, కూచిపూడి వారి భామాకలాపం వగైరా కార్యక్రమాలు జరుగుతాయని కూడా ఆయన తన ప్రకటనలో వివరించారు.

శ్రీ చోడవరపు సుబ్బారావు మృతి

గుడివాడ, జూలై 8: స్థానిక ప్రముఖ కాంగ్రెసువాది శ్రీ చోడవరపు సుబ్బారావు మొన్నరాత్రి స్వర్గస్థులైనారు. వీరివయస్సు 70 భార్య, కుమారుడు, నలుగురు కుమార్తెలు వున్నారు. స్థానిక గృహనిర్మాణ సంఘకార్యదర్శిగ గుడివాడ రేటు నేయర్ సంఘ కార్యదర్శిగ, స్థానిక సహకార అర్బన్ బ్యాంకు అధ్యక్షులుగ, మునిసిపల్ కమిషనర్‌గ, ప్రేమీ మండలి సభ్యులుగా పనిచేశారు.

గుండివాడనుంచి బస్సు ప్రయాణాలు

శ్రీ కిటారీ సూచనలు

(స్వకీయ విలేఖరి)

గుడివాడ, జూలై 10: ఆంధ్రప్రదేశ్ రోడ్ ట్రాన్సుపోర్టు సంస్థ చైర్మన్‌నై 5 అడ్మిరల్ కిటారి మొన్న ఇక్కడకు విచ్చేశారు. వీరికి స్థానిక యస్. ఇ. సి. సి. వి. జె. చెంగల్‌రావు అధికారిబృంది సాదరం ఇచ్చారు. ప్రయాణీకులు లగినంతమంది వుంటేవారికి ఏర్పాటుకనుగుణ ఏర్పాటు చేయవలసినదిగా సంబంధించారు. ప్రయాణీకులు క్యూలోనిలబడి రద్దీలేకపోతే బస్సులలో ఎక్కుచూ, స్త్రీలకుమరు ప్రవేశ అర్హత కలిగించవలసిందిగా కోరారు.

వీరాకి స్థానికంగా ఎవరు తెలియనందున వల్ల, ప్రయాణీకులు వారికున్న ఇబ్బందులు చెప్పుకునే సావకాశంలేకపోయింది. ఇక్కడ బుక్కింగు ఆఫీసులు లేనందున స్థానికులు నానా అగచాట్లుకు లోనగుటయే కాక, ఈ రద్దీలో జేబు దొంగలకు మంచి సావకాశం కలుగుతోంది.

నెల్లూరుజిల్లా స్వతంత్రపార్టీ కొత్త కార్యవర్గం

నెల్లూరు, జూలై 6. రాజ్యాంగానికి 17వ సవరణగా లోకసభలో తలపెట్టిన బిల్లు వల్ల రైతాంగం ప్రాథమిక హక్కులకు భంగకలగుతుందని విరసన తెలియజేస్తూ ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఆందోళన జరపాలని కోరుతూ నెల్లూరు జిల్లా స్వతంత్రపార్టీ తీర్మానించింది. అధికారులు, బంగారం కంట్రోలు విధానం; నిర్బంధ పొదుపు పథకం వగైరాలను ఖండిస్తూ మరికొన్ని తీర్మానాలు చేసింది.

సహకార కేంద్ర బ్యాంకి భవనంలో జరిగిన ఈ సమావేశానికి జిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీ పిళ్లేటి వెంకటకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి సమావేశాన్ని ప్రారంభించారు. శ్రీ ఎస్. జి. రంగా ఉపన్యసించారు. కార్యదర్శి శ్రీ ధనెంకుల నరసింహం నివేదిక సమర్పించిన తర్వాత కొత్త కార్యవర్గాన్నిక్రింద వారిని ఎన్నుకున్నారు. శ్రీయుతులు పిళ్లేటి వెంకటకృష్ణారెడ్డి (అధ్యక్షులు) వాదారి కల్యాణసుందరం (ఉపాధ్యక్షులు) దివికొండయ చౌదరి, ధనెంకుల నరసింహం (కార్యదర్శులు) వేమారెడ్డి రామచంద్రారెడ్డి (కోశాధికారి) పి. రామచంద్రారెడ్డి, ఆరుమూరు సుబ్బారెడ్డి, వల్బూరు చంద్రారెడ్డి, ఎం. సుబ్బారెడ్డి, వి. వెంకటరమణారెడ్డి, మారంరెడ్డి రమణారెడ్డి, నారిశెట్టి కృష్ణయ్య, కాటంరెడ్డి రాజారంరెడ్డి, చింకా రాఘవరెడ్డి బొల్లినేని నరసయ్య పెట్లూరి రాఘవరెడ్డి, వి. కృష్ణారెడ్డి, గురజాల వెంకటరామయ్య, చింతిరెడ్డి వీరారెడ్డి, వేమవ అక్కపవాయుడు బి. సి. పుల్లయ్య చవలం లక్ష్మయ్య, రావిపాటి మహానంద చెన్నారెడ్డి నరసింహారావు వీరవనేని కోటయ్య, జొన్నలగడ్డ చిన్నసుబ్బులు నాయుడు తల్లవనేని రామకృష్ణయ్య (సభ్యులు.)

పాలకొల్లులో పారిశ్రామిక వాడ ఏర్పాటు సన్నాహాలు

పాలకొల్లు, జూలై 6: రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక వాడల శాఖ జాయింటు డైరెక్టరు శ్రీ జె. రామమూర్తిగారి లాక సందర్భంలో స్థానిక పారిశ్రామిక వాడ ప్రోత్సాహక సంఘంవారు సన్మాన సమావేశాన్ని పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ అల్లూరి తిరుపతిరాజు అధ్యక్షతను ఏర్పాటు చేశారు. శ్రీయుతులు బి. చిన్నసంపోరావు (సంఘాధ్యక్షులు), బోళ్ల వెంకటసుబ్బారావు, బి. వి. రాజగుప్త, బి. రామచంద్రరావు, సి. హెచ్. సూర్యారావు, కె. వి. యస్. యస్. శంభూప్రసాద్, ఇ. సూర్యనారాయణ, జి. సూర్యనారాయణ, ఎ. తిరుపతిరాజు ప్రభృతులు ప్రసంగిస్తూ పాలకొల్లులోని ధనికులు స్వప్రయోజనం కోసమే కాక, దేశ శ్రేయస్సు కోసం పారిశ్రామికవాడలో తగిన పరిశ్రమలను నెలకొల్పాలని విజ్ఞప్తి చేశారు. పాలకొల్లు పారిశ్రామి వాడ పథకం త్వరలోనే ఫలింపగలదని ఆశిస్తూ జాయింటు డైరెక్టరు మాట్లాడుతున్న శ్రద్ధకు అభివందనాలు తెలియజేశారు. శ్రీజె. రామమూర్తి ప్రసంగిస్తూ పారిశ్రామిక వాడ ప్రయోజనాలు, పరిశ్రమల ఆవశ్యకత, ప్రభుత్వం యిచ్చే సహాయం వగయిరాలను వివరించారు. కార్యదర్శి శ్రీ మల్లిఖార్జునరావు అభివందనాలతో సభ ముగిసింది. (స్వ. వి.)

గ్రామ సహాయకుల శిక్షణ శిబిరము

తనకల్, జూలై 13; తనకల్ పంచాయతీ సమితికివెందిన మేకల చెరువు గ్రామములో ఈ నెల 8 నుండి 10 వ తేదీవరకు గ్రామ సహాయకుల శిక్షణ శిబిరము నిర్వహించబడనది శిక్షణ శిబిరానికి పెనుకొండ సబ్—కలెక్టర్ శ్రీ ఎస్. వి. సుబ్రహ్మణ్యం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు శ్రీ కె. వి రామకృష్ణారెడ్డి (ఎం. పి.) అధ్యక్షత వహించారు. సమితి అధ్యక్షుడు శ్రీ డి. రాజారెడ్డి గ్రామ సహాయకుల శిక్షణ శిబిరము లక్ష్యాలను, ఉద్దేశ్యాలను వివరించారు. గ్రామీణ స్వచ్ఛందసేవా దళ సభ్యులు శ్రమదానంచేసి అడ్డరోడు మరమ్మతుచేశారు; ఎరువుల గుంతలు త్రవ్వారు.

ధర్మ కర్తృత్వమండలి అధ్యక్షుని ఎన్నిక

గుడివాడ, జూన్ 30: వెంట్రప్రగడ గ్రామంలో శ్రీ పుసుకొల్లు బుల్లెయ్య చౌదరి అధ్యక్షతన జరిగిన సమావేశములో శ్రీ నామే శ్వరస్వామి దేవస్థానం ట్రస్టీ బోర్డు అధ్యక్షుడుగా శ్రీ కాట్రగడ గోపాలకృష్ణయ్య ఎన్నికైనారు. శ్రీ గోపాలకృష్ణయ్య గత 24 సంవత్సరాలనుంచి ఈపదవిని నిర్వహిస్తున్నారు. (స్వ. వి.)

కాస్పియన్ సముద్రతీరంలో విశ్రాంతికోసం పోయినప్పుడు ఇరాన్ మహారాణి తమ కుమార్తెతో ఆడుకుంటున్నారు. —యు. పి. ఐ.]

విశాఖలో పరిశ్రమల స్థాపనకు స్థలాలు

పారిశ్రామికవేత్తల అపోహ: కలెక్టరుచే పరిస్థితి వివరణ

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, జూలై 15: విశాఖపట్నంలో పరిశ్రమల స్థాపనకుగాను స్థలాలను స్వాధీనము చేసుకోవడములో కలెక్టరు కార్యాలయమువారు, అందుకు సంబంధించిన సిబ్బంది తమకు సహాయపడటములేదని ప్రైవేటురంగంలోని కొందరు పారిశ్రామికవేత్తలు అపోహపడుతున్నారు.

విదేశీ సహకారముతో పారిశ్రామిక సంస్థల స్థాపనకు వీరికి కేంద్ర ప్రభుత్వము లైసెన్సులు ఇచ్చింది. "ఈస్ట్ యాంగ్లియా ప్లాస్టిక్స్ లిమిటెడ్"కు ములుగడ గ్రామంలో స్థలాన్ని స్వాధీనము చేసుకునే విషయంలో అధికార్లు అసమాధానమైన వైఖరిని అవలంభించినట్లు కొన్ని పత్రికలలో (ఆంధ్ర పత్రికలో కాదు) ప్రచురించబడినది.

ఈ విషయమై కలెక్టరు శ్రీ కె. వి. విద్యాసాగర్‌ను కలుసుకొని అడుగగా, ఆయన వివరించిన దానినిబట్టి పరిస్థితి ఇది:

ములుగడ గ్రామము జమీందారీ గ్రామాలలో ఒకటి. ఇటీవలనే ఆ గ్రామం సర్వే చేయబడినది. అందుకు సంబంధించిన సెటిల్‌మెంట్ కార్యకలాపాలన్నీ పూర్తి కాలేదు. ప్రభుత్వము స్థలాలను స్వాధీనముచేసుకోవడానికి, ఏపరిస్థితులలో ప్రైవేటు స్థలాలను ప్రభుత్వము తీసుకోవచ్చున్న విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చి ఉన్న తీర్పు— ఈ పరిశ్రమలకు స్థలాలను స్వాధీనము చేసుకునే విషయమై కలెక్టరుకార్యాలయమువారు చర్యతీసుకోడానికి ప్రతిబంధకంగా ఉంది. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని ఆదేశాలను ఇవ్వవలసి ఉంది. వాస్తవానికి అలాంటి ఆదేశాలు ఇస్తారు? కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు హామీ ఇచ్చి ఉన్నాయి కూడా. కాని ఆ ఆదేశాలు ఇంకా జారీ చేయబడలేదు.

రసాయనిక ఎరువుల ఫాక్టరీ ప్రారంభోత్సవం

విజయవాడ, జూలై 13: కృష్ణాజిల్లా కో—ఆపరేటివ్ మార్కెటింగ్ సంఘంయొక్క "కృష్ణా కో—ఆపరేటివ్ మిక్చర్లు" అనే రసాయనికపు ఎరువుల ఫాక్టరీకి మొన్న కో—ఆపరేటివ్ డిప్యూటీ రిజిస్ట్రార్ (విజయవాడ ఈస్టు) శ్రీ పి. సూర్యనారాయణ ప్రారంభోత్సవం చేశారు.

డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ భగవన్నారాయణ మాట్లాడుతూ, అధికోత్పత్తికి, మొక్కకు, పత్రజని, పొటాష్, భాస్వరము తగు పాళ్లలో అవసరమని అన్నారు. నిజాయితీగా, నమ్మకమైన మిక్చర్లను రైతులకు అందజేసినచో అధికోత్పత్తి జరుగునియు, ఆర్థికముగు పెరుగునని యు శ్రీ పి. సూర్యనారాయణ అన్నారు. శ్రీ వి. సత్యనారాయణ సాగత వచనాలు పలికారు. బిజినెస్ మేనేజర్ శ్రీ మరుపిళ్ల ఆనందరావయ్య వందనసమర్పణ చేశారు.

సరసాపురంలో చక్కెర కటవు

ప్రత్యేక ఏర్పాటుకు ఉద్యోగుల విజ్ఞప్తి

(స్వకీయ విలేఖరి)

నర్సాపూర్, జూలై 10: గతవారం రోజులుగా ఇక్కడ మార్కెట్‌లో చక్కెర దొరకడం లేదు. పరిణామగా ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. వీళ్లకు బెల్లము రు 1-88 నప్పెధరకు విక్రయించబడుతున్నది. కోటానిల్లు నేడు విడుదల చేయబడుతవని తెలుస్తున్నది.

అంగళ్లముందు ½ కిలో చక్కెరకోసం గంటలతరబడి క్యూలలో నిల్చోవడం తమకు చాలా కష్టంగా వుంటున్నదనీ, గనుక తమ కొరకు చక్కెర పంపిణీ విషయంలో ప్రత్యేక ఏర్పాటు చేయవలసిందనీ చక్కెర పంపిణీ అధికారులకు ఉద్యోగులు విజ్ఞప్తి చేసుకున్నారు.

నర్సాపురం తాలూకాకు వెనకటి 747 బస్తాల చక్కెర కేటాయించబడినది. అందులో 177 బస్తాల చక్కెర నర్సాపురంకు కేటాయించబడినది.

మార్కెటింగ్ సొసైటీల ద్వారా చక్కెర సప్లయ్

శ్రీకాకుళంజిల్లా తహసీల్దార్ల నిర్ణయము

శ్రీకాకుళం, జూలై 10: జిల్లాలోని 11 తాలూకాల తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, శ్రీకాకుళం, పార్వతీపురం, తెక్కలి రెవెన్యూ డివిజనల్ అధికార్లూ మొన్న కలెక్టరు శ్రీ ఎన్. కె. మురళీధరరావు అధ్యక్షతన సమావేశమై, జిల్లాలో అన్ని గ్రామాల ప్రజలకు చక్కెర సక్రమంగా సప్లయిచేసే విధానాలనుగూర్చి చర్చించారు. శ్రీకాకుళం సాలూరు బొబ్బిలి, పార్వతీపురం పట్టణాల్లో ప్రతి ఇంటికి ప్రతివారం ఒక్కొక్క కిలోగ్రాం చొప్పున మార్కెటింగ్ సొసైటీల ఆధ్వర్యాన పంచదార ఇవ్వడానికి నిర్ణయించారు. గ్రామాల జనాభానుబట్టి టోకు, చిల్లర వ్యాపారస్తులకు దామాషాగా, తహసీల్దార్ల అజమాయిషీ మీద జిల్లాలోని అన్నిగ్రామాలకు పంచదార సరఫరాచేయుటకు నిర్ణయించబడినట్లు తెలుస్తోంది. ఈనెలనుండి పంచదార సప్లయి, కార్డులమీద తాలూకా మార్కెటింగ్ సొసైటీకి అప్పజెప్పబడింది. (స. వి.)

శ్రీ పింగళి వెంకయ్య మృతికి సంతాపం

బందరు, జూలై 8: ఆంధ్ర జాతీయ కళాశాల విద్యార్థులు, ఉద్యోగులు సినిమాపాల్ శ్రీ ఎం. శివరామయ్య అధ్యక్షతను సమావేశమై, దేశభక్తులు జాతీయ కళాశాల అరుదైనశిల్ప ఉపాధ్యాయులు, జాతీయపతాక నిర్మాత అయిన శ్రీ పింగళి వెంకయ్యగారి పరమపదానికి సంతాపం తెలియజేస్తూ తీర్మానించారు. వారికుటుంబానికి తమ సానుభూతిని తెలియజేశారు.

కాన్పూర్‌లో 29 ఆవ్‌రో విమానాల నిర్మాణం

భారత ప్రభుత్వం ఆర్డరు: నాణ్యంపై విమర్శలకు హర్‌జీందర్ సింగ్ సమాధానం

మదరాసు, జులై 15: ఆవ్‌రో 748 తరహాకు చెందిన 29 విమానాల తయారీకి కాన్పూర్ వద్ద భారత విమానబలం కేంద్రానికి కొద్ది రోజుల క్రితం ఉత్తరువు చేసినట్లు కాన్పూర్ కేంద్రం ప్రధానోద్యోగి ఎయిర్ వైస్ మార్షల్ హర్‌జీందర్ సింగ్ సన్నమధ్యాహ్నం యిక్కడ విమానాశ్రయంవద్ద పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ వెల్లడించారు.

ఈ 29 విమానాలలో వాటిలగు 'మార్క్-1' రకానికి మిగిలినవి 'మార్క్-2' రకానికి చెందినవని ఆయన చెప్పారు.

కాన్పూర్ వైమానిక కేంద్రంలో రమారమి చేయబడిన ఆవ్‌రో 748 తరహా విమానంలో ఎయిర్ వైస్‌మార్షల్ ఇక్కడికి వచ్చినప్పుడు స్థానిక విమానబలానికి చెందిన ఉద్యోగులు ఆయనకు స్వాగతం చెప్పారు.

ఆవ్‌రో ప్రాజెక్టుకు గురించి కొన్ని పత్రికలు చేసిన తెలిసీతెలియని విమర్శ తనను చిరాకు కలిగించిందంటూ కాన్పూర్ కేంద్రం నుంచి ఆవ్‌రో-748 తరహా విమానాలను తెప్పించదలచిన ఇతర దేశాలు భారత్‌లోనే తెలిసేన యీ విమర్శమూలంగా వెనుకాడుతున్నాయని ఆయన తెలిపారు. 1962 మధ్యలో తొలి ఆవ్‌రో-748 విమానం అగ్నేయాసియా దేశాల పర్యటనలో ప్రదర్శనలిచ్చినప్పుడు అక్కడివారు దాని పనితనానికి సంతుష్టి చెందివున్నారని కూడా ఎయిర్ వైస్‌మార్షల్ చెప్పారు. ఆ విమానం 1200 మంది ప్రయాణీకులను చేరవేసిందన్నారు. ఈ తరహా విమానాన్ని మొదట్లో తయారుచేసిన బ్రిటిష్‌వారు గూడా ఆవ్‌రో విమానాన్ని శ్లాఘించి వున్నదన్నారు.

ఈ రవాణా విమానం, పథకరచన (బ్లూప్రింట్) దగ్గరనుంచి నిర్మాణఘట్టం వరకు 17 మాసాల్లో పూర్తి అయిందనీ యిది అసాధారణ విషయమనీ అన్నారు.

ఆవ్‌రో 748 తరహా విమానం ఎంతో నమ్మకమైన విమానమనీ 'మార్క్-2 రకం ఎలిజబెత్ రాణికి తయారవుతున్నదనీ గూడా హర్‌జిందర్ సింగ్ వెల్లడించారు. అది ఏడాదికి 3 వేల గంటలవరకు పనిచేయగలదన్నారు 'ప్రపంచ విమానాల్లో అది కొత్త రికార్డు సృష్టించింది. ఆర్జెంటైన్ సర్వీస్‌లో అది 18 వేల గంటలపైగా ప్రయాణంచేసి ఉంది.' అన్నారు 'ఏ విమానబలంగానీ ఎక్కడైనా—రవాణావిమానాలమాట అట్లావుంచి—అంతర కార్గో విమానాలనైనా తయారుచేయటానికి యత్నించి ఉండటం చూశారా? అని ఆయన ప్రశ్నించారు. ప్రపంచ అంతటిలోనూ భారత విమానబలమే దీనికి ప్రథమంగా ప్రయత్నించి చూచింది. దేశంలో విమానాల ఉత్పత్తికై వేగిరించవలసిన అంతోనేసే యీవని చేస్తున్నాము.' అన్నాను.

జపాన్ ప్రమాదం

జపాన్‌లో రెండవ ప్రపంచయుద్ధానంతరువాత ప్రథమంగా తయారుచేయబడిన మధ్యరకపు ప్రయాణీకుల విమానానికి 'వైకౌంట్-11' భారతదేశంలో తయారుచేయబడిన 'ఆవ్‌రో 748' రవాణా విమానం ఒక్కటే పోటీగా నిలిచిందని జపాన్ వార్తాపత్రికల పోక్కెయిడ్ షంబన్ 1962 ఆగస్టు 22న సంపాదకీయం వ్రాసినట్లు ఎయిర్ వైస్ మార్షల్ హర్‌జిందర్‌సింగ్ తెలియజేశారు

భారతప్రభుత్వము, ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్ తగు ప్రత్యాహం యివ్వకపోవటం వల్ల యీ విమానాలు తయారుకి ఆగ్రహం యివటంలో జాప్యం చేస్తున్నందు వల్ల కాన్పూర్ విమానబల కేంద్రంలోని ఇంజనీర్లు తరితర సిబ్బందులు ఆశాభంగం చెందుతున్నారన్నారు.

మలేషియా వ్యతిరేక ఉద్యమం

ఇండోనేషియా సైన్యానికి విస్తృతాధికారాలు

జకార్తా, జులై 13: మలేషియాకు వ్యతిరేకంగా ప్రారంభించిన ప్రచారాన్ని పురస్కరించుకొని అధ్యక్షుడు సుకర్నో, ఇండోనేషియా సాయుధబలాల కార్యకలాపాలను విస్తరించినట్లు విదేశాంగమంత్రి డా. సుబంద్రియో నేడిక్కడ ప్రకటించెను.

ఇంతకు ముందు పశ్చిమ ఇరియన్‌లో సైనిక "పౌరచర్య"ను మాత్రమే నిర్వహిస్తూ వచ్చిన యీ సాయుధబలం దళం యిప్పుడు తమ నూతన విధానానికి అనుగుణంగా వ్యవహరిస్తుందని ఆయన చెప్పారు.

చేతిపనులు

ఈ క్రిందివన్నీ అతి చౌకగా, సులువుగా, మీరే స్వంతంగా చేసుకొనే పద్ధతులు చేతిపనులు అనే తెలుగు పుస్తకంలో ఉన్నాయి. మీకు ఉపయోగించే ఎన్నో ఉన్నాయి.

పరిమళాలు:	దంత రక్షణ:	రోగ విముక్తికి:
గులాబి అత్తరు	చిగుళ్ల రక్షణం కట్టేవి	శరీర నొప్పులు
మల్లెల అత్తరు	దుర్వాసనలేనివి	బలహీనతకు
అన్ని అత్తర్లు	వంటి పోటుకి	గుండె జబ్బులకు
అన్ని సెంట్లు	దంతాల గట్టికి	రక్త పోటుకు
అగరు నూనె	పాడక్కు, చీమ్మలు	జ్వరం, రొంప
తల నూనెలు	విలాసానికి:	అతిమూత్రం
చలవ నిమ్మనూనె	శరీర తేజస్సుకి	అజీర్ణం
గులాబి పన్నీరు	శిరోజాలు పెంచేవి	తల, నడుం నొప్పులు
షేవింగ్	పెదిమల రంగు	మూల శంకుకు
అగరవర్తులు	పౌడర్లు, స్నోలు	కడుపు నొప్పికి
ఆరోగ్య పాకాలు:	వివిధ సబ్బులు	పులబద్దం
ఆకలి పుట్టించేవి	మొటిమలకు	శరీర పుష్టికి
వాతపైత్యహరాలు	తామర, శోభికి	విషాల విరుగుళ్లు
రక్త వృద్ధికి	తాంబూల మాత్రలు	తేలు కాటుకు
మంచి బలానికి	ఆయిస్ క్రీంలు	పాము కాటుకు
రత్నప్రసూన	వార్నీషులు	నల్లి, చీమ నసింపుకు
పర్యత్తులు	దీపావళి పటుకులు	ఇంకా ఎన్నో

ఈ పైవన్నీ, యింకా ఎన్నో రకాలు, చేతిపనులు పుస్తకంలో సులువుగా చేసుకొనే పద్ధతులున్నాయి. రచన: ఎ. యస్. మూర్తి, ఎం.ఏ., ధర రూ